VISION BHARATH REPORTER
విభారే
VIBHARE TELUGU DAILY
విలేఖరులు కావలెను
గత నాలుగు సంవత్సరాల నుండి వెలువడుతున్న "విభారే" తెలుగు దిన పత్రికకు కర్నూలు జిల్లాలోని అన్ని మండలాల వారీగా అనుభవజ్ఞులైన రిపోర్టర్లు కావలెను.
ఆసక్తిగలవారు వెంటనే సంప్రదించగలరు.
ఆవుల విజయభాస్కర్ రెడ్డి
ఎడిటర్ అండ్ పబ్లిషర్.
MOBILE:
9494498787,9440232308.

# విభారే
తెలుగు దినపత్రిక
VIBHARE TELUGU DAILY

ఆవుల పుల్లారెడ్డి సేవా సమితి
రి.నెం. 119/2015
ఆళ్ళగడ్డ, కర్నూలు జిల్లా
ఉచిత కళ్యాణ మండపం
స్వయం ఉపాధి శిక్షణ
ఉచిత రక్తదానము
ఉచిత న్యాయ సలహాలు
ఉచిత కంప్యూటర్ శిక్షణ
సంప్రదించవలసిన చిరునామా
ఆవుల విజయభాస్కర రెడ్డి
B.A.LL.B
ఆళ్లగడ్డ
9440232308,9494498787

PUBLISHED FROM KURNOOL | ఎడిటర్ : ఆవుల విజయ భాస్కర రెడ్డి | శుక్రవారం 23-06-2023 | సంపుటి : 04 | సంచిక : 258 | పేజీలు : 8 | వెల : రూ 3-00

## ఎలాంటి సహకారం కావాలన్నా అండగా ఉంటాం: సీఎం జగన్



### ఏపీలో మరో రూ.1425 కోట్ల పెట్టుబడులు సాకారం
### పలు ప్రాజెక్టులకు సీఎం జగన్ వర్చువల్‌గా శంకుస్థాపన



అమరావతి: ఏపీలో మరో రూ.1425 కోట్ల పెట్టుబడులు సాకారం అవుతున్నాయి. పలు ప్రాజెక్టులకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వర్చువల్‌గా శంకుస్థాపన చేశారు. క్రిబ్‌కో గ్రీన్ ఎనర్జీ ప్రైవేట్ లిమిటెడ్, విశ్వసముద్ర బయో ఎనర్జీ, సీసీఎల్ ఫుడ్ అండ్ బెవరేజెస్ పరిశ్రమలకు సీఎం శంకుస్థాపన చేశారు. అనంతరం గోద్రెజ్ ఆగ్రోవెట్ లిమిటెడ్ సంస్థను ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఎం జగన్ మాట్లాడుతూ, దాదాపుగా రూ.1425 కోట్ల పెట్టుబడితో 3 జిల్లాల్లో మంచి కార్యక్రమం జరుగుతుందని, దీని వల్ల దాదాపుగా 2500 మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఈ జిల్లాల్లో ఉద్యోగ అవకాశాలు లభిస్తాయన్నారు. మూడు ప్లాంట్లకు శంకుస్థాపన చేయడంతో పాటు ఒక ప్లాంట్‌ను ప్రారంభిస్తున్నాను. శంకుస్థాపన చేసిన ప్లాంట్లన్నీ కూడా త్వరలో నిర్మాణం అవుతాయని ఆయన అన్నారు."నెల్లూరులో క్రిబ్‌కో ఆధ్వర్యంలో దాదాపుగా రూ.610 కోట్ల పెట్టుబడితో ఇథనాల్ తయారీ ప్లాంట్ వస్తుంది. 12 నెలల్లోపే ఈ కర్మాగార నిర్మాణం పూర్తవుతుంది. 500 కిలోలీటర్ల ప్రొడక్షన్ కెపాసిటీతో బయో ఇథనాల్ ప్లాంట్ రెండు దశల్లో ప్లాంట్ పూర్తయితే 1000 మందికి ఉద్యోగ అవకాశాలు వస్తాయి. ఎలాంటి సహకారం కావాలన్నా ప్రభుత్వం మీకు అండగా ఉంటుంది'' అని సీఎం అన్నారు."ఒక్క ఫోన్ కాల్ దూరంలో మీకు అందుబాటులో ఉంటామన్న విషయాన్ని దృష్టిలో పెట్టుకొండి. ఇదే నెల్లూరు జిల్లాలో విశ్వసముద్ర బయో ఎనర్జీ ప్లాంట్ వస్తోంది. రోజుకు 200 కిలోలీటర్ల కెపాసిటీతో నెలకొల్పుతున్న బయో ఇథనాల్ ప్లాంట్ ఇది. దీనివల్ల 500 మందికి ప్రత్యక్షంగా ఉపాధి అవకాశాలు వస్తాయి. రూ.315 కోట్లతో వచ్చే ఈ ప్రాజెక్టు కూడా మరో 18 నెలల్లో అందుబాటులోకి వస్తుంది. చదువుకున్న మన పిల్లలకు ఈ ప్లాంట్ వల్ల ఉద్యోగ అవకాశాలు వస్తాయి. ఇది చాలా సంతోషకరమైన విషయం. ప్లాంట్ డైరెక్టర్ జితేంద్రతో పాటు యాజమాన్యానికి మనస్ఫూర్తిగా అభినందనలు" అని సీఎం పేర్కొన్నారు." అదే విధంగా తిరుపతి జిల్లాలో కాంటినెంటల్ కాఫీ కూడా ఫ్యాక్టరీ పెడుతోంది. రూ.400 కోట్ల పెట్టుబడితో..ఏటా 16వేల టన్నుల కెపాసిటీతో ఈ ఫ్యాక్టరీని ఏర్పాటు చేస్తున్నారు. ప్రత్యక్షంగా, పరోక్షంగా 400 మందికి ఉద్యోగ అవకాశాలు వస్తాయి. ఏలూరు జిల్లాలో గోద్రెజ్ ఆగ్రోవెట్ లిమిటెడ్ సంస్థ ఏర్పాటు చేస్తుంది. రూ.100 కోట్ల పెట్టుబడితో 400 టన్నుల సామర్థ్యంతో ఎడిబుల్ ఆయిల్ రిఫైనరీ ప్రాజెక్టు విస్తరణకు వెళుతున్నారు. ప్లాంట్ ఏర్పాటుకు మన దగ్గరకు వచ్చిన తర్వాత అనుమతి ఇచ్చిన కేవలం 9 నెలల్లోనే యూనిట్‌ను ప్రారంభోత్సవం చేసుకోవడం అభినందనీయం" అని సీఎం పేర్కొన్నారు."ఇందుకు కృషి చేసిన రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధించిన ప్రతి అధికారికి అభినందనలు. ఈ యూనిట్ వల్ల కూడా మరో 500 మందికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు. దాదాపుగా 2500 మందికి ఉద్యోగ అవకాశాలు.. రూ.1425 కోట్ల పెట్టుబడితో ఈ యూనిట్ల ఏర్పాటు ద్వారా.. గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్‌లో మనం చేసుకున్న ఎంఓయూలు కార్యరూపం దాల్చుతున్న మంచి ఘడియలు ఇవి" అని సీఎం జగన్ అన్నారు. బయో ఇథనాల్ ఎనర్జీ ప్లాంట్స్ శంకుస్థాపన అనంతరం మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ.. మనం ఎన్నో ఏళ్లుగా ఈ పరిశ్రమల కోసం ఎదురుచూస్తూ ఉన్నాము. ఈరోజు సీఎం వైఎస్ జగన్ గారి చొరవతో ఇక్కడ ఈ పరిశ్రమలకు శంకుస్థాపన చేసుకోగలిగాము. ఈ పరిశ్రమకు కావాల్సిన భూమిని సమకూర్చిన వారికి పరిహారం కూడా ఇచ్చాము. ఆ కుటుంబాలు ఆర్థికంగా ఎదగడానికి పరిశ్రమ యాజమాన్యాలు సహకరించాలని ఈ సందర్భంగా వారిని కోరుతున్నాను. రూ. 925 కోట్లతో నిర్మించనున్న ఈ రెండు బయో ఇథనాల్ ఎనర్జీ ప్లాంట్స్ పూర్తయితే స్థానికంగా ఉండే సుమారు 75 శాతం మంది యువతకు ఉపాధి కలుగుతుంది. క్రిబ్కో విశ్వ సముద్ర ప్రవేట్ లిమిటెడ్ అధ్వర్యంలో ఈ రెండు ప్లాంట్స్ ను కాలుష్యం లేకుండా ఉండేందుకు అన్ని జాగ్రత్తలు తీసుకుని నిర్మాణం చేయనున్నట్లు తెలిపారు.

## "ఆడుదాం ఆంధ్ర".. క్రీడా సంబరాలపై సీఎం జగన్ సమీక్ష..



అమరావతి: "ఆడుదాం ఆంధ్ర" పేరుతో నిర్వహించనున్న క్రీడా సంబరాలపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తన క్యాంపు కార్యాలయంలో గురువారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు.. గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకూ పోటీల నిర్వహణపై వివరాలను సీఎం జగన్‌కు అందించారు. ఈ క్రమంలో ఈ ఆటలను అత్యంత ప్రతిష్మాత్మకంగా నిర్వహించాలని ఆయన అధికారులను ఆదేశించారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రతిభ ఉన్న క్రీడాకారులను వెలికి తీయడానికి ఈ క్రీడా సంబరాలు ఉపయోగపడాలని పేర్కొన్నారు."చక్కటి స్ఫూర్తిని నింపేలా ఆటల పోటీలు సాగాలి. పోటీలకు వచ్చే క్రీడాకారులకు మంచి భోజనం సహా ఇతర సదుపాయాలు అందేలా చూడాలి. పోటీలను సమర్థవంతంగా నిర్వహించేందుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసుకోవాలి. రాష్ట్రానికి చెందిన ప్రముఖ క్రీడాకారులు అంతా ఈ పోటీల్లో భాగస్వామ్యం అయ్యేలా చూడాలి. రాష్ట్రంలో క్రికెట్ సహా ఇతర క్రీడల అభివృద్ధికి చర్యలు తీసుకోవాలి. విశాఖపట్నంలో మరో అత్యాధునిక క్రికెట్ స్టేడియం దిశగా అడగులు వేయాలి. ఇది సాకారం అయ్యాక ప్రస్తుతం విశాఖపట్నంలో ఉన్న వైయస్సార్ స్టేడియంను.. క్రీడలకు సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌గా తీర్చిదిద్దేదిశగా ముందడుగులు వేయాలి. ఈ ఆలోచనను ముందుకు తీసుకెళ్లాలి" అని సీఎం జగన్ అధికారులను ఆదేశించారు.

సీఎస్‌కే ముందుకు వచ్చింది

ఇక రాష్ట్రంలో క్రికెట్ అభివృద్ధికి చెన్నై సూపర్ కింగ్స్ ముందుకు వచ్చిందన్న ముఖ్యమంత్రి జగన్.. కడప, తిరుపతి, మంగళగిరి, విశాఖపట్నంలలో క్రికెట్ అకాడమీల ఏర్పాటు దిశగా ముందుకు సాగాలంటూ అధికారులకు దిశానిర్దేశం చేశారు. కాగా ఈ సమీక్షా సమావేశంలో సీఎస్ డాక్టర్ కె ఎస్ జవహర్‌రెడ్డి, క్రీడలు, యువజన సర్వీసులశాఖ ముఖ్య కార్యదర్శి డాక్టర్ జి వాణీమోహన్, ఆర్థిక శాఖ కార్యదర్శి ఎన్ గుల్జార్, స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ (శాప్) ఛైర్మన్ బైరెడ్డి సిద్దార్థరెడ్డి, శాప్ వీసీ అండ్ ఎండీ కె.హర్షవర్ధన్, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## అమెరికా అధ్యక్షుడు బైడెన్‌తో ప్రధాని మోదీ భేటీ



వాషింగ్టన్: అమెరికా అధ్యక్షుడు జో బైడెన్‌తో ప్రధాని నరేంద్రమోదీ భేటీ అయ్యారు. ప్రధానికి బైడెన్ దంపతులు నేడు విందు ఇవ్వనున్నారు. రేపు అమెరికా ఉపాధ్యక్షురాలు కమలాహారిస్ దంపతులు ఏర్పాటు చేసే విందుకు మోదీ హాజరుకానున్నారు. నేడు అమెరికా కాంగ్రెస్‌లో మోదీ ప్రసంగించనున్నారు. శ్వేత సౌధానికి వెళ్లేందుకు మోదీ వాషింగ్టన్ డీసీకి చేరుకొనే సమయానికి వర్షం పడుతోంది. అయినా, ఇండో-అమెరికన్లు ఆయన కోసం వేచి ఉండి స్వాగతం పలికారు. దీనిపై మోదీ ట్విటర్‌లో స్పందించారు. "వాషింగ్టన్ డీసీ చేరుకొన్నాను. భారతీయుల ఆత్మీయ స్వాగతం.. ఇంద్రదేవత ఆశీర్వాదం (వర్షాన్ని ఉద్దేశించి) దీనిని మరింత స్పెషల్‌గా చేశాయి" అని పేర్కొన్నారు. అనంతరం ప్రధాని మోదీ శ్వేతసౌధానికి చేరుకున్నారు. అక్కడ జో బైడెన్, ఆయన సతీమణి జిల్ బైడెన్ స్వాగతం పలికారు. జో బైడెన్, ఆయన కుటుంబీకులను మోదీ ఆత్మీయంగా కలుసుకున్నారు. ఈ విషయాన్ని భారత విదేశాంగశాఖ ప్రతినిధి అరిందమ్ బాగ్చి వెల్లడించారు.

ఈ భేటీలో ఇరు దేశాధినేతలు ఆత్మీయ బంధాన్ని, స్నేహాన్ని మరింత బలోపేతం చేసుకున్నారన్నారు. ఈ సందర్భంగా భారత్‌లోని వివిధ ప్రాంతాలకు చెందిన సంగీత కార్యక్రమాన్ని స్టూడియో ధూమ్ అనే సంస్థ నిర్వహించింది.

## స్క్రిప్ట్ చంద్రబాబుది.. స్పీచ్ పవన్ కల్యాణ్‌ది: మంత్రి అమర్‌నాథ్



అమరావతి: ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు పలు సంస్థలు ఆసక్తి చూపుతున్నాయని రాష్ట్ర ఐటి, పరిశ్రమలశాఖ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ అన్నారు. గురువారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. గతంలో ఎప్పుడూ ఏపీ వైపు చూడని సంస్థలు ప్రస్తుతం రాష్ట్రానికి వస్తున్నాయన్నారు."రాష్ట్ర బ్రాండ్ ఇమేజ్ దెబ్బతీసేందుకు చంద్రబాబు కుట్రలు చేస్తున్నారు. వాస్తవాలు కనిపిస్తున్నా కూడా తప్పుడు ప్రచారం చేస్తున్నారు. కం?పెనీలు వెళ్లిపోతున్నాయంటూ అవాస్తవాలు చెబుతున్నారు. సీఎం జగన్ బ్రాండ్ చూసి ఏపీకి పెట్టుబడులు వస్తున్నాయి. పెట్టుబడుల ఆకర్షణలో ఏపీ ఫస్ట్‌ప్లేస్‌లో ఉంది" అని మంత్రి అన్నారు."స్క్రిప్ట్ చంద్రబాబుది.. స్పీచ్ పవన్ కల్యాణ్‌ది. ఉపవాసాలు చేస్తే సీఎం కాలేరు. ప్రజల మన్ననలు పొందాలి. తాను ఓడిపోతానని పవన్‌కు ఇప్పటికే క్లారిటీ వచ్చింది. చంద్రబాబు, పవన్ డ్రామాలను ప్రజలు గమనిస్తున్నారు'' అని అమర్‌నాథ్ పేర్కొన్నారు.''పవన్ కళ్యాణ్ దత్తపుత్రుడు పేరు సార్ధకం చేసుకున్నాడు. ఒకే రోజు రెండు పత్రికలకు ఇంటర్వ్యూ ఇచ్చాడు. అందుకే సీఎం జగన్ ఆయనకి దత్తపుత్రుడు అని పేరు పెట్టారు. హైదరాబాద్ పారిపోయింది చంద్రబాబు, పవన్ కల్యాణ్‌లే. సింపతి కోసం పవన్ కల్యాణ్ ప్రాణహాని ఉందని ఆరోపణ చేస్తున్నాడు. చంద్రబాబు వల్లే పవన్‌కి ప్రాణ హాని ఉండొచ్చు" అని మంత్రి పేర్కొన్నారు."ముద్రగడ పద్మనాభంను చంపేద్దాం అనుకున్న వ్యక్తి చంద్రబాబు. బాబు బిస్కెట్ల కోసం కాపులను తాకట్టు పెట్టాలని చూస్తున్నాడు. భూముల ధరలు కోసం కేసీఆర్ ఎందుకు మాట్లాడారో తెలియదు. మా విశాఖలో కూడా ఎకరం కొంటె.. తెలంగాణలో 150 ఎకరాలు కొనొచ్చు. హైదరాబాద్ కాకుండా బయటకు వెళితే ధర ఎక్కడుంది.

## 'చంద్రబాబు ఈ శతాబ్దపు డర్టీ పొలిటీషియన్'

తాడేపల్లిగూడెం: చంద్రబాబు ఈ శతాబ్దపు డర్టీ పొలిటీషియన్ అంటూ మంత్రి కొట్టు సత్యనారాయణ మండిపడ్డారు. తాడేపల్లిగూడెంలో తన క్యాంప్ కార్యాలయంలో ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ, చంద్రబాబు నాలుగు దశాబ్దాల నుంచి రాష్ట్రాన్ని పట్టి పీడిస్తున్నాడని దుయ్యబట్టారు. చంద్రబాబు వర్గ ప్రయోజనాల కోసమే పని చేస్తాడు. వెన్నుపోటు, మోసానికి చంద్రబాబు బ్రాండ్ అంబాసిడర్. గూగుల్‌లో వీటి పేర్లు కొడితే చంద్రబాబు ఫోటో వస్తుందని మంత్రి ఎద్దేవా చేశారు. "తెర వెనుక ఉండి రాష్ట్రంలో అశాంతి సృష్టిస్తూ, మళ్ళీ దానిని ప్రచారం చేస్తాడు. పచ్చ మీడియా సపోర్ట్‌తో ఈ నాలుగేళ్లుగా దుష్ప్రచారం చేస్తూ రచ్చ చేస్తున్నాడు" అని చంద్రబాబుపై మంత్రి నిప్పులు చెరిగారు."చంద్రబాబు స్నేహం కారణంగా పవన్ మతిపోయింది. పవన్ చూస్తే జాలేస్తుంది. కాపు రిజర్వేషన్ల కోసం పోరాడిన ముద్రగడను పవన్ అగౌరపరిచారు. జోగయ్య వయసు? మీద పడి మాట్లాడుతున్నారు" అని మంత్రి కొట్టు సత్యనారాయణ ఆగ్రహం వ్యక్తం చేశారు.

## పరీక్షల నిర్వహణలో కీలకమైన అంశాలను ఎందుకు విస్మరించారు?: హైకోర్టు

హైదరాబాద్: గ్రూప్-1 ప్రిలిమ్స్ రద్దు చేయాలన్న పిటిషన్‌పై గురువారం హైకోర్టులో విచారణ జరిగింది. అభ్యర్థుల బయోమెట్రిక్ సేకరించకపోవడం, ఓఎంఆర్ షీటుపై హాల్‌టికెట్, ఫొటో లేకపోవడం అనుమానాస్పదంగా ఉందని పిటిషనర్లు కోర్టు దృష్టికి తెచ్చారు. ఓఎంఆర్ షీటుపై హాల్‌టికెట్ నంబర్, ఫొటో ఎందుకు లేవని, అభ్యర్థుల బయోమెట్రిక్ ఎందుకు సేకరించలేదని టీఎస్‌పీఎస్సీని హైకోర్టు ప్రశ్నించింది. అక్టోబరులో చేసినవన్నీ రెండోసారి ఎందుకు చేయలేదు, పరీక్షల్లో అక్రమాల నిరోధించడంలో కీలకమైన అంశాలను ఎందుకు విస్మరించారని ధర్మాసనం అడిగింది. పరీక్షల ఏర్పాట్లు ఎలా చేయాలన్నది టీఎస్‌పీఎస్సీ విచక్షణ అధికారమన్న కమిషన్ తరఫు న్యాయవాది.. గ్రూప్-1 ప్రిలిమ్స్ ఏర్పాట్లపై అభ్యర్థులెవరూ అభ్యంతరం చెప్పలేదన్నారు. బయోమెట్రిక్, ఓఎంఆర్‌పై ఫొటోకు సుమారు రూ. 1.50 కోట్లు ఖర్చవుతోందని తెలిపారు.

## కాంగ్రెస్, బీఆర్ఎస్ లు ఒకటే

### కేంద్రమంత్రి కిషన్ రెడ్డి



హైదరాబాద్ కాంగ్రెస్కు బీఆర్ఎస్కు తేడా లేదని, రెండు ఒకటేనని కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి అన్నారు. గతంలో ప్రజలు కాంగ్రెస్ ఎమ్మెల్యేలను గెలిపిస్తే.. 12 మంది బీఆర్ఎస్ పార్టీలో చేరారని, ఎమ్మెల్సీలు మొత్తం కట్టకట్టుకొని బీఆర్ఎస్లోకి పోయారని ఆయన గుర్తు చేశారు. బీఆర్ఎస్కు ప్రత్యామ్నాయంగా భారతీయ జనతా పార్టీనే నిలబడుతుందని స్పష్టం చేశారు. మహాజన్ సంపర్క్ అభియాన్.. ఇంటింటికీ బీజేపీ కార్యక్రమంలో భాగంగా ఆయన అంబర్పేట్ నియోజకవర్గంలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఎన్నో త్యాగాలు, ఆత్మబలిదానాలు చేసి తెచ్చుకున్న తెలంగాణ.. ఈ రోజు ఓ కుటుంబం పాలైంది. ఆ కుటుంబం వేల కోట్ల ప్రజల డబ్బును దోచుకొని మళ్లీ ఏలాలనుకుంటున్నది.. భూములు, బిల్డింగ్లు కొనాలనుకుంటున్నరు. ఈ రోజు తెలంగాణ అవినీతిమయం అయింది. కల్వకుంట్ల కుటుంబంపాలైంది. మాటల గారడితో ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నరు. రాష్ట్రంలో ప్రజాస్వామ్యం రావాలంటే.. రాష్ట్రం కోసం అమరులైన 1200 వీరుల ఆకాంక్షలు నెరవేరాలంటే.. బీర్ఎస్ కుటుంబ పార్టీని ప్రజలు ఓడించాలి. అవినీతి, నియంతృత్వ, అక్రమాలు చేసే పార్టీని, అధికారం దుర్వినియోగం చేసే పార్టీని ఓడించాలి. కాంగ్రెస్కు ఓటేస్తమంటే.. కాంగ్రెస్కు, బీఆర్ఎస్కు తేడా లేదు. గతంలో మనం చూశాం.. ప్రజలు కాంగ్రెస్ ఎమ్మెల్యేలను గెలిపిస్తే.. 12 మంది బీఆర్ఎస్ పార్టీలో చేరారు.. ఎమ్మెల్సీలు మొత్తం కట్టకట్టుకొని బీఆర్ఎస్లోకి పోయారు. అందుకే బీఆర్ఎస్కు ప్రత్యామ్నాయంగా భారతీయ జనతా పార్టీనే నిలబడుతుంది. బీఆర్ఎస్తో బీజేపీ ఇప్పటి వరకు పెట్టుకోలేదు.. భవిష్యత్లో పెట్టుకోదు. కానీ కాంగ్రెస్ పార్టీ అనేక ఎన్నికల్లో పొత్తు పెట్టుకున్నది.. ఢిల్లీలో టీఆర్ఎస్ వాళ్లకు మంత్రి పదవులు ఇచ్చిన సందర్భాలు ఉన్నాయి. రాష్ట్ర అసెంబ్లీలో కూడా టీఆర్ఎస్ వాళ్లు కాంగ్రెస్ హయాంలో మంత్రులుగా చేశారు.

# సంపాదకీయం

శుక్రవారం 23-06-2023

## ఆశలు రేపుతున్న మోడీ టూర్

నరేంద్ర మోడీ అమెరికాలో పర్యటిస్తున్నారు. సతీసమేతంగా అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ ఇచ్చిన ఆహ్వానం యూఎస్ లో పర్యటన కొనసాగుతోంది. ప్రధానిమోదీకి వైట్ హౌస్ వద్ద అద్భుతమైన స్వాగతం లభించింది. న్యూయార్క్ పర్యటన ముగించుకుని వాష్టింగ్టన్ డీసీకి చేరుకున్న మోదీకి అమెరికా అధికారులు, భారత రాయబారులు ఎయిర్ పోర్ట్ లో ఘన స్వాగతం పలికారు. మోదీ వాష్టింగ్టన్ చేరుకునే సరికి వర్షం పడుతుండగా..ఆ వర్షంలో తడుస్తూనే తనకు స్వాగతం పలికేందుకు వచ్చిన చిన్నారులను, ప్రవాస భారతీయులను మోదీ పలకరించారు.అక్కడి నుంచి వైట్ హౌస్ కు చేరుకున్న ప్రధాని మోదీకి అమెరికా అధ్యక్షుడు జో బైడెన్, ప్రథమ మహిళ జిల్ బైడెన్ ఘనంగా స్వాగతం పలికారు. మోదీని ఆత్మీయంగా పలకరిస్తూ వైట్ హౌస్ లోకి తీసుకువెళ్లారు. వైట్ హౌస్ అధికారికంగా మోదీ కోసం అఫీషియల్ డిన్నర్ ను ఏర్పాటు చేసిందిఅమెరికాతో సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్యం, ద్వైపాక్షిక సంబంధాలను మరింత బలోపేతం చేయటంలో భాగంగా ఇరు దేశాల ప్రజల మధ్య సంబంధాలను మరింతగా మెరుగుపర్చడం, ప్రజాస్వామ్య విలువలు, అచంచలమైన నిబద్ధతతో ప్రపంచ శాంతి, శ్రేయస్సుకు తోడ్పడటం వంటివి ప్రధాని అమెరికా పర్యటనలో ప్రధాన అంశాలు కానున్నాయి. రక్షణ, కృత్రిమ మేధస్సు, అంతరిక్ష రంగం, క్వాంటమ్ కంప్యూటింగ్, టెలికమ్యూనికేషన్ వంటి రంగాల్లో భారత్‌కు అడ్వాన్స్‌డ్ టెక్నాలజీని అందించడానికి అడ్డుగా ఉన్న ఆంక్షలను సడలించడం, ఆర్థిక మాంద్యం, ఉక్రెయిన్- రష్యా యుద్ధం వంటి కీలకమైన అంశాలు ఇద్దరు నేతల మధ్య చర్చకొచ్చే అవకాశం ఉంది. భారతదేశ విదేశాంగ విధానం ఒకప్పటితో పోలిస్తే ఇప్పుడు ఎంతో వ్యూహాత్మకంగా, బలంగా మారింది. దాదాపు అన్ని అభివృద్ధి చెందిన దేశాలతో ఇండియా సత్సంబంధాలు కొనసాగించాలని కోరుకుంటోంది. భారత ప్రధాని అమెరికా పర్యటన సందర్భంగా ఇరు దేశాల మధ్య రక్షణ శాస్త్ర సాంకేతిక, వాణిజ్య రంగాలు కొత్త పుంతలు తొక్కనున్నాయని భావిస్తున్నారు.అమెరికా జాతీయ భద్రతా సలహాదారు జేక్ సుల్లివన్ భారత జాతీయ భద్రత సలహాదారు అజిత్ దోవల్‌తో మోదీ- బైడెన్ భేటీకి సంబంధించిన ఏర్పాట్లపై విస్తృత స్థాయిలో చర్చలు జరిపారు. ఏడు రంగాల్లో భాగస్వామ్యం కోసం భారత్, అమెరికాలు ఒక రోడ్ మ్యాప్‌ను ఆవిష్కరించాయి. కృత్రిమ మేధస్సు, క్వాంటమ్ కంప్యూటింగ్, సెమీకండక్టర్స్, టెలికమ్యూనికేషన్స్, డిఫెన్స్ అండ్ స్పేస్ వంటి రంగాల్లో సహకారం అందించడం, హిందుస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ తయారు చేసే యుద్ధ విమానాలకు శక్తినిచ్చే ఇంజిన్‌లను భారతదేశంలో ఉత్పత్తి చేయడానికి జనరల్ ఎలక్ట్రిక్‌తో మల్టీ మిలియనీర్ డాలర్ ఒప్పందంపై ఆమోదం, సెమీకండక్టర్ల తయారీకి ఎంఓయూ, సెమీకండక్టర్ల తయారీపై ఉమ్మడి ప్రాజెక్టులు, సాంకేతిక భాగస్వామ్యాలకు మార్గం సుగమం చేసే అవగాహన ఒప్పందం యూఎస్ నుంచి భారత్‌కు హై-పర్ఫార్మెన్స్ కంప్యూటింగ్ టెక్నాలజీ, సోర్స్ కోడ్‌ను ఎగుమతి చేయడంలో ఉండే అడ్డంకులను తగ్గించడం, రెండు దేశాల మధ్య రక్షణ వాణిజ్యం, పెట్టుబడుల్లో ఉన్న అడ్డంకులను తొలగించడం, ఆయుధాలను తీసుకుని వెళ్లగలిగే సామర్థ్యంతో ఉండే దాదాపుగా 30 వరకూ సాయుధ ఎంక్యూ 9 బి సీగార్డియన్ డ్రోన్ల తయారీ... ఆయుధ, రక్షణ పాటవ అంశాలపై సహకారం, గ్రౌండ్ వెహికిల్స్ సహ నిర్మాణానికి సంబంధించిన ఒప్పందంపై సంతకాలు చేసే అవకాశం ఉంది.ఆమెరికాలో స్టేట్ విజిటింగ్‌కు వెళ్లనున్న మూడో ఇండియన్ లీడర్‌గా ప్రధాని మోడీ నిలవనున్నారు. గతంలో 1963 జూన్‌లో నాటి భారత రాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణన్, 2009 నవంబర్‌లో నాటి ప్రధాని మన్మోహన్ సింగ్ ఇలాంటి పర్యటనలకు వెళ్ళారు. అమెరికా కాంగ్రెస్ సంయుక్త సమావేశంలో రెండుసార్లు ప్రసంగించిన మొదటి భారత ప్రధానిగా మోదీ నిలవనున్నారు. అధ్యక్షుడు బైడెన్, ప్రథమ మహిళ 21-గన్ సెల్యూట్‌తో స్వాగతం పలుకుతారు. ఈ పర్యటనలో వాషింగ్టన్‌లోని జాన్ ఎఫ్.కెన్నెడీ సెంటర్‌లో అమెరికా అగ్రశ్రేణి కంపెనీల చైర్‌పర్సన్స్, సీఈవోలతో ప్రధాని మోదీ సమావేశం అవుతారు. యునైటెడ్ స్టేట్స్ కాంగ్రెస్ జాయింట్ సెషన్‌లో ప్రసంగిస్తారు. ఇది ద్వైపాక్షిక సంబంధాల బలాన్ని సూచిస్తుంది. రక్షణ రంగ ఉత్పత్తుల అభివృద్ధి, తయారీలోని అన్ని అంశాలపైనా మోదీ, బైడెన్‌ల భేటీ దృష్టి సారించనుంది. ప్రస్తుతం ఉన్న దాని కంటే మరింత మెరుగైన పారిశ్రామిక వ్యవస్థలను ఏర్పాటు చేయడంలో సహకారంపై చర్చించనుంది. రక్షణ రంగంలో సరఫరా వ్యవస్థల మెరుగుదలపైనా భేటీ దృష్టి సారించనుంది. అమెరికాతో సంబంధాల్లో రక్షణ సహకారం అనేది కీలక స్తంభం లాంటిది. భారత్, అమెరికా రక్షణ బంధం సుదృఢమైనది. అందులో అన్ని అంశాలూ ఇమిడి ఉన్నాయి. ఇప్పటికే రెండు దేశాలు పలుమార్లు సైనిక విన్యాసాలను నిర్వహించాయి. సైనిక దళాల మధ్య సంబంధాలు పెరిగాయి.ప్రధాని అగ్రరాజ్య పర్యటన భారత్ - అమెరికాల మధ్య రక్షణ ,శాస్త్ర సాంకేతిక రంగాలే కాకుండా వర్తక వాణిజ్యాలు విదేశీ పెట్టుబడులను ఆకర్షించే లక్ష్యంతో సాగుతుందనే చెప్పాలి. ఈ నేపథ్యంలో అమెరికా కాంగ్రెస్ లో భారత ప్రధాని చేసే ప్రసంగం గూర్చి యావత్ ప్రపంచం ఎదురుచూస్తోంది. ప్రపంచ శాంతి పర్యావరణ పరిరక్షణ, రక్షణ శాస్త్ర సాంకేతిక రంగాలలో పరస్పర సహకారం, సమాచార రంగంలో రానున్న కాలంలో వినియోగించే సాంకేతిక పరిజ్ఞాన మార్పిడి, విద్య వైద్య రంగాలలో పరిశోధనలు అలోచనలు, ఆవిష్కరణలు విజ్ఞాన మార్పిడి కృతిమ మేధస్సు వినియోగం వాటి సవాళ్ళ అంతరిక్ష రంగంలో పరస్పర సహకారం , ఉగ్రవాద నిర్మూలన, సేంద్రియ వ్యవసాయం, సాంస్కృతిక అంశాలే కాకుండా ఐక్యరాజ్య సమితి భద్రతామండలిలో భారత్‌కు శాశ్వత సభ్యత్వం కోసం రాజీలేని బేషరతు మద్దతు కోరే అవకాశం లాంటి అనేక అంశాలు ప్రస్తావించాలి. ఈ వేదిక సాక్షిగా భారతదేశం రానున్న కాలంలో అన్ని రంగాలలో బలమైన ప్రబలమైన ప్రభావశాలిగా అభివృద్ధి పథంలో దూసుకుపోగలదన్న సందేశాన్ని వినిపించాలి. ఐక్యరాజ్యసమితిలో భారత దేశానికి శాశ్వత సభ్యత్వం ఇచ్చే విషయంలో సుముఖంగా వున్నట్లు ప్రకటనలకు మాత్రమే పరిమితమైన అమెరికా ఈ విషయంలో చిత్తశుద్ధి తో మెలిగి సహకరించాలి. ఆరమరికలు లేని , ద్వైపాక్షిక సంబంధాలను బలోపేతం కావడానికి మోదీ పర్యటన కారకం కావాలి.

## బక్రీద్ పండుగను ప్రశాంతంగా నిర్వహించుకోవాలి.

**- పీస్ కమిటీ సమావేశంలో ఎమ్మిగనూరు డిఎస్పీ సీతారామయ్య.**



ఎమ్మిగనూరు టౌన్ జూన్ 22 విభారె న్యూస్.బక్రీద్ పండుగను ప్రశాంతంగా జరుపుకోవాలని ఎమ్మిగనూరు సబ్ డివిజన్ డిఎస్పీ బీ సీతారామయ్య కోరారు. గురువారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో ఎమ్మిగనూరు డిఎస్పీ బి సీతారామయ్య అధ్యక్షతన హిందూ,ముస్లీం, క్రైస్తవులు లతో పీస్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీతారామయ్య మాట్లాడుతూ జూన్ 29 న నిర్వహించుకునే బక్రీద్ పండుగను ఉద్దేశించి ప్రజల్లో అవగాహన కలిపిస్తూ అన్ని కుల మతాలకు చెందిన మత పెద్దలు పండుగ సమయాల్లో అందరు సోదరభావంతో కలిసి మెలిసి వుండాలన్నారు.ఏ మతం పండుగ ఉన్నా అందరు కలిసి చేసుకోవాలని, పండుగ సమయాల్లో గొడవలు జరగకూడదని ప్రజలందరూ అన్ని పండుగలు ప్రశాంతంగా జరుపుకోవాలని సూచించారు.ఇండియన్ యాక్ట్ ప్రకారం గోవధ నిషేధం ఉందని గోవధ చేయకూడదని ఎమ్మిగనూరు డిఎస్పీ బి.సీతారామయ్య ముస్లిం మతపెద్దలకు సూచించారు. ముఖ్యంగా సోషల్ మీడియాలో వచ్చే వదంతులను నమ్మవద్దని, ఏ చిన్న సమస్య తలెత్తిన ముందుగా పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. అంతే గాని ఎవ్వరూ కూడా చట్టాన్ని అతిక్రమించి చేతిలోకి తీసుకోరాదని హెచ్చరించారు. అందరూ సమన్వయంతో వ్యవహరించాలని ,రెచ్చగొట్టే యువకుల పట్ల జాగ్రత్తగా ఉండి, అదుపులో ఉంచుకోవాలని సూచించారు.ఈ కార్య క్రమంలో తహసీల్దార్ రామాంజనేయులు ,కమీషనర్ గంగిరెడ్డి,సిఐ లు మధుసూదన్ రావు, మోహన్ రెడ్డి,మత పెద్దలుట్రైబ్యుడ్ రాజు,విజిపి దయాసాగర్,మధుబాబు,సునీల్ కుమార్,ఖాసీం బేగ్,అతాఉల్లా,షకీల్ మౌలానాలు వాహిద్,రసూల్, నరసింహులు, గిరిబాబు, రామకృష్ణ కౌన్సిలర్ నగేశప్ప , శివ పట్టణ ఎస్సై మస్తాన్ వలి,పోలీస్ సిబ్బంది సుబాన్,లక్ష్మన్న, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యా వ్యవస్థ ను భ్రష్టు పట్టించిన రాష్ట్ర ప్రభుత్వం

**- రాష్ట్రాన్ని దుయ్యబట్టిన పాలకుర్తి తిక్కారెడ్డి.**



కౌతాళం జూన్ 22 విభారె న్యూస్.గురువారం తిక్కారెడ్డి కార్యాలయంలో టి.ఎన్.ఎస్.ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి చూడి శివ మూర్తి ఆధ్వర్యంలో ఫీజు ఎక్కడ కంస మామ పోస్టల్ విడుదల కార్యక్రమం నిర్వహించారు.వసతి దీవెన పేరుతో వంచనకు పాల్పడుతున్నారని,అమ్మఒడి వంటి పథకాలు అందరికీ వర్తించడం లేదన్నారు. తెలుగుదేశం హయాంలో హాస్టల్ విద్యార్థులకు రూ.18,500 ఇస్తే జగ రెడ్డి రూ.15 వేలు ఇస్తున్నారన్నారు. నాలుగేళ్లలో ఒక్క డీఎస్సీ ఏర్పాటు చేయలేదన్నారు. జగన్ మోహన్ రెడ్డి ప్రాథమిక విద్య అధమ స్థాయికి తొక్కేశారన్నారు. ప్రాథమిక విద్య దేశంలో ఏపీ 19వ స్థానంలో ఉందన్నారు.ఈ వైసీపీ ప్రభుత్వం ఉపాధ్యాయులను నీచంగా చూసే పరిస్థితి ఉందన్నారు. 8000 గవర్నమెంట్ స్కూల్స్ ని జగన్ మోహన్ రెడ్డి మూసివేసిందన్నారు.నాడు - నేడు పేరుతో కోట్ల రూపాయలు కొట్టేస్తున్నారని ఆరోపించారు. విద్యా వ్యవస్థను భ్రష్టు పట్టించారని కేంద్ర ప్రభుత్వ బేసిక్ ఫౌండేషన్ సర్వేల్లో 29వ స్థానంలో ఉందన్నారు.3.90 లక్షల మంది గవర్నమెంట్ స్కూల్స్ చేరకుండా అడ్మిషన్ తగ్గిపోయాయన్నారు. ఉన్నత విద్యలలో తక్కువ అడ్మిషన్స్ రోజురోజుకు తగ్గిపోతున్నాయన్నారు. వైసిపి పాలనలో మాతృభాష తెలుగు కనుమరుగయ్యాలా ఉందన్నారు.ముఖ్యమంత్రి అవగాహన లేకపోవడం వల్ల ఇలాంటి దుస్థితి వచ్చిందన్నారు.ఎయిడెడ్ స్కూల్స్ ఆస్తులు కొట్టడానికి ఆ స్కూల్స్ ని చాలా వరకు మూసివేశరని అన్నారు.విదేశీ విద్య ద్వారా 230 మందికి మాత్రమే సహాయం అందించారని పేర్కొన్నారు.వైసీపీ ప్రభుత్వం వచ్చాక, విద్యను పూర్తిగా నాశనం చేసిందన్నారు.ఈ సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి, తెలుగు యువత జిల్లా ప్రధాన కార్యదర్శి దివాకర్ రెడ్డి పాల్గొన్నారు.

## టిడిపి ని వీడిన ముస్లిం మైనార్టీ సీనియర్ నాయకుడు జీ ఎం గౌస్.

**ఎమ్మెల్యే శిల్పా సమక్షంలో వైఎస్సార్ పార్టీలో చేరిక**



నంద్యాల మా ప్రతినిధి జూన్ 22 విభారె న్యూస్ :-సీనియర్ ముస్లిం మైనార్టీ నాయకుడు జీఎం గౌస్ టీడీపీ పార్టీని వీడి 200 మంది పార్టీ కార్యకర్తలతో కలిసి నంద్యాల శాసన సభ్యులు శిల్పార రవిచంద్రకిషోర్ రెడ్డి సమక్షంలో వైఎస్సార్ పార్టీలో చేరడం జరిగింది. టీడీపీ పార్టీ ఆవిర్భవించిన నాటి నుండి ముస్లిం మైనార్టీలకు ఆ పార్టీలో తగిన ప్రాధాన్యత కల్పించలేదని, పార్టీని నమ్ముకున్న నాయకులను మోసం చేశారని జీఎం గౌస్ పేర్కొన్నారు. ముస్లిం మైనార్టీలకు మేలు చేసే పార్టీలో చేరాలని గత 2సంవత్సరాల నుండి వేచి చూశానని, వైఎస్ జగన్మోహన్రెడ్డి ప్రభుత్వంలో, మాజీ మంత్రి శిల్పా మోహనరెడ్డి , ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి నాయకత్వంలో ముస్లిం మైనార్టీలకు తగిన న్యాయం, సముచిత స్థానం, ప్రాధాన్యత, పదవులు, సంక్షేమ పథకాలు, అభివృద్ధి జరుగుతున్నదని గౌస్ తెలిపారు. నంద్యాలలో శిల్పా కుటుంబం ముస్లిం మైనార్టీలకు అండగా ఉంటూ అత్యధిక ప్రాధాన్యత నిస్తున్నదని, రాష్ట్రంలో సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి అందిస్తున్న సుపరిపాలన, సంక్షేమ, అభివృద్ధి తనను వైఎస్సార్పార్టీవైపు ఆకర్షితున్ని చేసిందని గౌస్ అన్నారు. గురువారం నంద్యాల పట్టణంలోని శోభా కాన్ఫిరెన్స్ హాల్ నందు ఎమ్మెల్యే శిల్పారవిచంద్రకిషోర్రెడ్డి సమక్షంలో జీఎం గౌస్ తన అనుచరులతో భారీస్థాయిలో ర్యాలీగా వచ్చి అట్టహాసంగా వైఎస్సార్ పార్టీలో చేరడం జరిగింది. ఎమ్మెల్యే శిల్పారవిచంద్రకిషోర్ రెడ్డి జీఎం గౌస్ కు స్వాగతం పలికి వారికి వైఎస్సార్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానం పలికారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిధులుగా ఎమ్మెల్సీ ఇసాక్ బాష, మున్సిపల్ చైర్పర్సన్ మాబున్నీసా, ఆల్ ఇండియా మిల్లీ కౌన్సిల్ స్టేట్ ప్రసిడెంట్ మౌలానా అబ్దుల్ ఖదీర్, జమియాతుల్ ఉలేమా స్టేట్ ప్రసిడెంట్ మౌలానా ఇలియాస్, ముస్లిం మైనార్టీ నాయకులు గన్నీకరీం, పార్థుడు హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... టీడీపీ పార్టీని వీడి స్వచ్చందంగా వైఎస్సార్ పార్టీలోకి జీఎం గౌస్ రావడం సంతోషంగా ఉందన్నారు. టీడీపీ విధివిధానాలు నచ్చక, వైఎస్సార్ పార్టీ అధినాయకుడు వైఎస్ జగన్మోహనరెడ్డి అందిస్తున్న సంక్షేమ పాలనకు ఆకర్షితులై జీఎం గౌస్ పార్టీలోకి రావడాన్ని ఆహ్వానిస్తున్నామన్నారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి , నంద్యాలో శిల్పా కుటుంబానికి ముస్లిం మైనార్టీలు వెన్నెముకగా ఉన్నారన్నారు.

## సబ్ జైల్ లో హెచ్ఐవి పై అవగాహన కార్యక్రమం




ఆళ్ళగడ్డ ప్రతినిధి జూన్22 విభారె న్యూస్:-ఆళ్ళగడ్డ పట్టణంలో చైతన్ ఎడ్యుకేషనల్ లందరూ రూరల్ డెవలప్మెంట్ వారి ఆధ్వర్యంలో సబ్ జైల్ నుందు హెచ్ఐవి పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిధిగా సబ్ జైలు ఎసై సెల్వంత్ మాట్లాడుతూ హెచ్ఐవి పై ప్రజల్లో అవగాహన పెరగడంతో పాటు నియంత్రణ మార్గాలు అనుసరిస్తూ ప్రతిఒక్కరూ భాగస్వామ్యం ఉంటేనే ఏదైనా సాధ్యమని అన్నారు. నిర్మూలనకు శాశ్వత పరిష్కారాలు ఏర్పడే వరకు నియంత్రణ మార్గాలను అనుసరిస్తూ, ఉండాలని పిలుపునిచ్చారు,హెచ్ఐవి వ్యాప్తి చికిత్స ,తదితర అంశాలను వివరించారు. .ఈ కార్యక్రమంలో చైతన్య ఎడ్యుకేషనల్ అండ్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ ప్రాజెక్ట్ మేనేజర్ వర్ధనాచారి, సాతి ప్రిసన్ పిర్ ముబలైజర్ సుధాకర్, కౌన్సిలర్ దేవకుమారి , శివకుమార్ పాల్గొన్నారు

## హర్ దిల్ మే వైఎస్సార్, హమ్ సబ్ జగన్ కే సాథ్

**కరపత్రాలను ఆవిష్కరించిన వైకాపా ముస్లిం మైనార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఖాదర్ బాషు, ఎమ్మెల్సీ ఇషాక్**

నంద్యాల మా ప్రతినిధి జూన్ 22 విభారె న్యూస్ :-హర్ దిల్ మే వైఎస్సార్, హమ్ సబ్ జగన్ కే సాథ్ అనే కార్యక్రమంలో భాగంగా బుధవారం నంద్యాల ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి కార్యాలయంలో వైఎస్సార్సీపీ రాష్ట్ర ముస్లిం మైనార్టీ అధ్యక్షుడు ఖాదర్ బాష కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ ఇషాక్ బాషా, జిల్లా మైనార్టీ అధ్యక్షుడు యూనుస్ బాష, మున్సిపల్ చైర్ పర్సన్ మాబున్నీసా తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వైఎస్సార్సీపీ రాష్ట్ర ముస్లిం మైనార్టీ అధ్యక్షుడు ఖాదర్ బాష మాట్లాడుతూ హర్ దిల్ మే వైయస్సార్ కార్యక్రమంలో భాగంగా అక్కడి మసీదులకు వెళ్లి ఇమామ్, మౌజాన్ లకు జీతాలు వస్తున్నాయా లేదా, మసీదుల్లో ఏమైనా చిన్న, చిన్న సమస్యలుంటే వాటిని పరిష్కరించే దిశలో చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. చంద్రబాబు ఎన్నికల వేళ 600 వాగ్దానాలు చేసి వాటిలో సగం కూడా నెరవేర్చలేదని ఆరోపించారు. జగన్ కేవలం రెండు పేజీల నవరత్నాల హామీలను 95% పూర్తి చేసిన ఘనత దక్కిందన్నారు. మైనార్టీలకు చంద్రబాబునాయుడు 2000 కోట్లు ఖర్చు చేయగా, జగన్ నాలుగేళ్లలోనే 22 వేల కోట్ల రూపాయల వరకు ఖర్చు చేశాడన్నారు. రాష్ట్రవ్యాప్తంగా పర్యటించి అక్కడి మైనారిటీల సమస్యలను తెలుసుకొని రాబోయే ఎన్నికల్లో వాటిని మ్యానిఫెస్టోలో పొందుపరుస్తామన్నారు. సీఎం జగన్ ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తున్నారని, అమ్మఒడి, వైయస్సార్ రైతు భరోసా, జగనన్న విద్యా దీవెన తదితర అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నట్లు తెలిపారు. నారా హమారాలో నంద్యాల ముస్లిం మైనార్టీలను పోలీస్ స్టేషన్లో చితకబాదారని ఆరోపించారు. సీఎం జగన్ మైనార్టీలకు పెద్దపీట వేశారని 5 మంది ఎమ్మెల్యేలు, నలుగురు ఎమ్మెల్సీలు, ఒక డిప్యూటీ సీఎం 11 మంది కార్పొరేషన్ చైర్మన్లు, డిప్యూటీ మేయర్లు, మున్సిపల్ చైర్మన్ ఇలా ఎన్నో రకాల పదవులను జగన్ మైనారిటీలకు కట్టబెట్టారని పేర్కొన్నారు. రానున్న ఎన్నికల్లో ముస్లిం మైనార్టీలంతా వైకాపాకు అండగా నిలవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో కౌన్సిలర్లు కలాంభాష, తౌహీద్, అబ్దుల్ మజీద్, సమద్, మాజీ కౌన్సిలర్ జాకీర్, మైనార్టీ నాయకులు భాష, రసూల్ అజాద్ తదితరులు పాల్గొన్నారు.



## సిఐ రమేష్ బాబు ను కలిసిన సుబ్బరాయుడు బ్రదర్స్సిఐ రమేష్ బాబుకు చిత్రపటం అందజేస్తున్న దృశ్యం



ఆళ్లగడ్డ ప్రతినిధి జూన్22 విభారె న్యూస్:- ఆళ్లగడ్డ పట్టణ పోలీస్ స్టేషన్ కు నూతన సీఐ గా వచ్చిన రమేష్ బాబును పట్టణానికి చెందిన ఫోటోగ్రాఫర్ సంఘం తరపున ఫోటోగ్రాఫర్ సుబ్బరాయుడు సోదరులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సిఐ రమేష్ బాబుకు పూలమాల వేసి ఆయనకు చిత్రపటాన్ని అందజేసి సత్కరించారు.

## సంక్షోభంలో వ్యవసాయ రంగం

**కౌలు రైతులను పట్టించుకోని ప్రభుత్వాలు**

ఏలూరు,జూన్22: దేశంలో వ్యవసాయ రంగం సంక్షోభంలో పడిందని కౌలు రైతు సంఘ నేతలు అన్నారు. బడా కంపెనీలకు లాభం చేకూర్చేందుకు వ్యవసాయ భూములు లాక్కుని రైతులను నట్టేట ముంచుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. 2011 కౌలు చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని రైతుసంఘం నాయకులు డిమాండ్ చేశారు. స్వామినాథన్ కమిటీ సిఫారసులు అమలు చేయాలని, అసంఘటిత రంగ కార్మికులకు కనీస వేతనాలు, సామాజిక భద్రత పథకాలు అమలు చేయాలని కోరారు. పెద్దనోట్ల రద్దుతో రైతులు, వ్యవసాయకూలీలు తీవ్రంగా నష్టపోయారని అన్నారు. చంద్రబాబు నిర్ణయాలతో వ్యవసాయ రంగం పరిస్థితి మరింత దిగజారిందన్నారు. వ్యవసాయరంగాన్ని రక్షించుకునేందుకు రైతులు, వ్యవసాయ కార్మికులు, కౌలు రైతులు ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఉపాధి హామీ అమలు చేయాలని డిమాండ్ చేశారు.

# నేడు ప్రపంచ ఒలింపిక్ క్రీడల దినోత్సవం




ప్రతి ఏడాది జూన్ 23న ప్రపంచ ఒలింపిక్ క్రీడల దినోత్సవాన్ని ఘనంగా జరుపుకుంటారు. ఒలింపిక్‌క్రీడలు ప్రతి నాలుగేళ్ళకోకసారి జరుగుతాయి. క్రీ.పూ.776 లో ప్రారంభమైన ఒలింపిక్‌క్రీడలు క్రీ.శ.393లో నిలిపివేశారు. మళ్ళీ క్రీ.శ.1896లో ఏథెన్స్‌లో ప్రారంభ మయ్యాయి. అప్పటి నుంచి మధ్యలో కొంతకాలం ప్రపంచ యుద్ధాల వల్ల అంతరాయం ఏర్పడినా దాదాపు నాలుగేళ్లకోసారి ఈ క్రీడలు జరుగుతూనే వున్నాయి. ఇప్పుడు జరుగుతున్న ఈ ఆధునిక క్రీడలకు ముఖ్యకారకుడు ఫ్రాన్స్‌దేశానికి చెందిన పియరె డి కోబర్టీన్. 1896లో ప్రారంభమైన ఒలింపిక్ క్రీరిస్‌లోని ఒక జమిందారు పీయరీ డి క్యూబర్టిన్ తన ప్రాంతంలోని యువతీయువకులందరూ విద్యావంతులు కావాలని ఆశించాడు. ధృఢమైన శరీరంలోనే ఆరోగ్యవంతమైన వయస్సు ఉంటుందని నమ్మాడు. కాబట్టి యువతీయువకులకు క్రీడల పట్ల ఆనక్తి పెంపొందించి తద్వారా విద్యాప్రక్రియను విస్తృతపర్చాలని భావించాడు. ఒలింపియా శిథిలాలను సందర్శించిన తర్వాత అతడి మనస్సులో రూపుదిద్దుకున్న పథకమే ఆధునిక ఒలింపిక్ క్రీడల ఆవిర్భానికి నాంది పలికింది. అలా ఆయన అంతర్జాతీయ ఒలింపిక్ కమిటీ (ఐఓసీ) ఏర్పడటానికి కారకుడయ్యాడు (1894). పారిస్ నగరంలోనే మొట్టవేదటి ఒలింపిక్స్ జరపాలని ఆయన భావించాడు. కాని, ఈ ప్రపంచ క్రీడల పోటీలను గ్రీసులోని ఏథెన్స్ పట్టణం నుండే ఆరంభించాలని ఇతరదేశాలు సూచించాయి. ఆ విధంగా మొదటి ఆధునిక ఒలింపిక్ క్రీడలు 1896లో ఏథెన్స్‌లో ప్రారంభించారు. నాలుగేళ్ళకొక్కసారి జరిగే ఈ క్రీడలు మొదటి ప్రపంచ యుద్ధసమయంలో (1916), తిరిగి రెండవ ప్రపంచయుద్ధ సమయంలో (1940, 1944) నిర్వహించడం సాధ్యం కాలేదు. 1908 లో మంచు మీద స్కేటింగ్, హాకీ ఆటల్ని కూడా ఒలింపిక్ క్రీడల్లో ప్రవేశపెట్టారు. 1924 నుండి ఒలింపిక్స్‌ని వేసవి ఒలింపిక్స్, శీతాకాల ఒలింపిక్స్ అని వేర్వేరుగా జరపాలని నిశ్చయించారు. గడ్డకట్టిన మంచు మైదానాలు కావాలంటే శీతాకాలంలోనే సాధ్యం. రెండేళ్ళ ఎడంగా నాలుగేళ్ళకొక్కసారి వేసవి, శీతాకాల ఒలింపిక్స్ నిర్వహించాలని ఐఓసీ నిర్ణయం తీసుకుంది. అలాగే ప్రత్యేక అవసరాలు కలిగిన యువతీయువకులకు పారా ఒలింపిక్స్ పోటీలు నిర్వహిస్తారు. ఒలింపిక్స్‌లోగో: రంగురంగుల వలయాలు పెనవేసుకున్నట్లు కనిపించే చిహ్నమే ఒలింపిక్‌చిహ్నం. పైన 3 వలయాలు, క్రింద 2 వలయాలు ఈ చిహ్నం ఒక్కో వలయం ఒక్కో ఖండానికి ప్రాతినిధ్యం వహిస్తుంది. వలయాల మాదిరిగా ఖండాలు కూడా కలిసి మెలిసి ఉండాలనే ఉద్దేశ్యంతో ఈ చిహ్నాల్ని ఎంపిక చేశారు. 1913లో రూపొందించిన ఈ చిహ్నం తొలిసారిగా 1914లో ఆమోదించారు. 1920 నుంచి ఒలింపిక్‌క్రీడలలో ఈ లోగోను వాడుతున్నారు. మొదటి క్రీడలు: 1896లో ఏథెన్స్‌లో జరిగిన తొలి ఒలింపిక్‌క్రీడలలో అథ్లెటిక్స్, సైక్లింగ్, కత్తియుద్ధం, జిమ్నాస్టిక్స్, వెయిట్‌లిఫ్టింగ్, షూటింగ్, స్విమ్మింగ్, టెన్నిస్, మల్లయుద్ధం వంటి 9 రకాల పోటీలు జరిగేవి. తర్వాత పోటీ అంశాలు పెరిగి ప్రస్తుతం 36 క్రీడాంశాలకు చేరింది. ఇక క్రీడాకారుల దృష్టిలో ఒలింపిక్‌స్వర్ణ పతకం సాధించడమే అన్నిటి కంటే పెద్ద గౌరవం. ఒలింపిక్‌చరిత్రలో అనేక స్వర్ణ పతకాలు సాధించిన క్రీడాకారులు కూడా ఉన్నారు.

# కాంగ్రెస్ లో చేరడమంటే బీఆర్ఎస్ కు సహకరించినట్లే

**బీఆర్ఎస్ కంటే కాంగ్రెస్ పైనే కేసీఆర్ నమ్మకం ఎక్కువ**
**ప్రచారం కోసం వెయ్యి కోట్ల ప్రజా ధనాన్ని ఖర్చు చేస్తారా?**
**బండి సంజయ్**



కరీంనగర్ కాంగ్రెస్ లో చేరడమంటే బీఆర్ఎస్ కు సహకరించినట్లేనని బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు, ఎంపీ బండి సంజయ్ కుమార్ అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ కు బీఆర్ఎస్ నాయకల కంటే కాంగ్రెస్ పైనే ఎక్కువ నమ్మకం ఉందన్నారు. ఎందుకంటే కాంగ్రెస్ పార్టీని నడిపిస్తోందే కేసీఆర్ అని, 30 స్థానాల్లో ఆ పార్టీకి డబ్బులు పంపిణీ చేశారని అన్నారు. కాంగ్రెస్ నుండి ఎవరు గెలిచినా మళ్లీ వెళ్లేది బీఆర్ఎస్ లోకేనని చెప్పారు. కేసీఆర్ ను ఓడించాలి... ప్రజలను ఆదుకోవాలనే లక్ష్యంతో పనిచేస్తున్న నాయకులంతా ఈ విషయంపై ఆలోచించి నిర్ణయం తీసుకోవాలని కోరారు. లిక్కర్ నిందితులు తప్పించుకునే వీల్లేకుండా పకడ్బందీగా ఆధారాలు సేకరించే పనిలో సీబీఐ, ఈడీ నిమగ్నమై ఉందన్నారు. 9 ఏళ్లుగా ప్రజలను పట్టించుకోని కేసీఆర్ ప్రచారం కోసం వెయ్యి కోట్ల ప్రజా ధనాన్ని ఖర్చు చేస్తూ ప్రజలను మభ్యపెట్టేందుకు యత్నిస్తున్నారని మండిపడ్డారు. ఏనాడూ అమరవీరుల కుటుంబాల ముఖం చూడని కేసీఆర్.. ఇయాళ పిలిచి సన్మానం చేయడం.. శంకరమ్మకు ఎమ్మెల్సీ పదవి ఇవ్వడం వెనుక పెద్ద జిమ్మిక్కు అని అన్నారు. ''మహా జనసంపర్క్ అభియాన్''లో భాగంగా బండి సంజయ్ గురువారం కరీంనగర్ లోని చైతన్యపురి, జ్యోతినగర్ కాలనీల్లో ఇంటింటికీ బీజేపీ కార్యక్రమం నిర్వహించారు. ప్రతి ఇంటికీ వెళ్లి పేరుపేరునా పలకరిస్తూ నరేంద్రమోదీ గారి ప్రభుత్వం గత 9 ఏళ్లలో సాధించిన విజయాలు, చేపట్టిన అభివృద్ధి, పేదలకు అందిస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. స్టిక్కర్లను స్వయంగా అంటించారు.

## పోగొట్టుకున్న ఫోన్ ని బాధితునికి అప్పగించిన ఎస్ఐ షేక్ మస్తాన్

కమాన్ పూర్ పోగొట్టుకున్న సెల్ ఫోన్ ను బాధితునికి కమాన్ పూర్ ఎస్ ఐ షేక్ మస్తాన్ అప్పగించారు. కమాన్ పూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో కమాన్ పూర్ గ్రామానికి చెందిన చెందిన రకీబ్ మహమ్మద్ అనుసతని యొక్క ఫోన్ ఎక్కడో పడిపోవడంతో కమాన్ పూర్ పోలీసు వారికి కంప్లైంట్ చేయగా పోలీసు వారు సిఈఐఆర్ పోర్టల్ లో వివరాలు నమోదు చేసి ఫోన్ ని గుర్తించి బుధవారం కమాన్ పూర్ ఎస్సై షేక్ మస్తాన్ బాధితునికి ఫోన్ ని అందజేయనైనది. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ.... ఎవరైనా వారి యొక్క సెల్ ఫోన్ ను పోగొట్టుకున్నా,దొంగతనానికి గురైనా అట్టి ఫోన్ వివరాలు సిఐ ఈ ఆర్ పోర్టల్ లో నమోదు చేసుకోగలరని, ఈ పోర్టల్ ద్వారా మొబైల్ తిరిగి పొందే అవకాశం ఉందని ఇట్టి అవకాశం ని ప్రజలు అందరు సద్వినియోగం చేసుకోగలరని సూచించనైనది. అదేవిధంగా ఎవరికైనా మొబైల్ ఫోన్స్,అనుమానిత వస్తువులు, లేదా ఇతర విలువైన వస్తువులు గాని దొరికినట్లైతే వాటిని సమీప పోలీస్ స్టేషన్లో అప్పగించాలి, అంతేగాని అటువంటి వస్తువులను తమ దగ్గర ఉంచుకోవడం నేరం అని సందర్భంగా తెలిపినారు.

### మజీద్ లో ప్రత్యేక ప్రార్థనలు చేసిన ముస్లిం సోదరులు...

కమాన్ పూర్ కమాన్ పూర్ మండల కేంద్రంలోని జామా మజీదులో ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్థనలను చేశారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఆలయాల్లో చర్చిల్లో మసీదుల్లో ప్రత్యేక ప్రార్థనలు భాగంగా కమాన్ పూర్ మండల కేంద్రంలో ని మజీద్ లో న్యాయభ్ ఖాజీ సాబ్ మొహమ్మద్ వహాబ్ ఆధ్వర్యంలో ప్రార్థనలు నిర్వహించారు అలాగే మజీద్ను పూర్తిస్థాయిలో అలంకరించారు. కెసిఆర్ ప్రభుత్వం మైనార్టీలకు పెద్దపీట వేస్తుందని దీనిలో భాగంగా రంజాన్ కు రంజాన్ తోఫా ఇవ్వడం జరుగుతుందని షాదీ ముబారక్ ద్వారా పెళ్లయిన పేద కుటుంబానికి షాదీ ముబారక్ ఇవ్వడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇంతియాజ్ రఫీ అహ్మద్ ఖాన్ షౌకత్ ఖాన్ అబ్దుల్ జబ్బర్ నూరి మౌలానా మొహమ్మద్ డాక్టర్ సాజిద్ నజీబ్ నిజాం వాహిబ్ షాబాజ్ గౌస్ అమన్ తో పాటు ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

## బాలల హక్కుల పరిరక్షణ యోధుడు వై లక్ష్మణరావు కి డాక్టరేట్ అవార్డు

నాగర్ కర్నూల్ బాలల హక్కుల పరిరక్షణ యోధుడు వై లక్ష్మణరావు కి డాక్టరేట్ అవార్డు అందుకున్నారు ఇంటర్నేషనల్ ఆనరోరి డాక్టరేట్ అవార్డు మనం ఫౌండేషన్ ఆధ్వర్యంలో డాక్టర్ ఏ బి ఎం.కె వరప్రసాద్ వైస్యాన్సులర్ ఆఫ్ డబ్ల్యూహెచ్ యు అమెరికా డాక్టర్ రామకృష్ణ షా అమెరికా డాక్టర్ రఘు డాక్టర్ చక్రవర్తి ల చేతులమీదుగా బహుకరించినారు. యన్మన్ బెట్ల గ్రామము కొల్లాపూర్ మండలం మహబూబ్ నగర్ జిల్లా లో జన్మించారు విద్యార్థి ఉద్యమాలలో క్రియాశీలక భూమిక పోషించి పాలమూరు జిల్లా అనగానే వలస కార్మికుల జిల్లాగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పేరుగాంచినది. కొల్లాపూర్ ప్రాంతము సామాజికంగా భౌగోళికంగా ఎంతో వెనుకబడిన ప్రాంతం ఆదివాసులైన చెంచు తెగలు అనేక పెంటలు ఉన్నాయి వారినిచూసి చెల్లించి పోయిన లక్ష్మణ్ రావు ఈ ప్రాంత అభివృద్ధి పైన మరియు బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన పైన ప్రజా చైతన్య కార్యక్రమాలు వ్యవసాయ కార్మిక చైతన్య కార్యక్రమాలు చేయాలని తలంపుతో వచ్చిన అవకాశాన్ని అందిపుచ్చుకొని మామిడిపూడి వెంకట రంగయ్య ఫౌండేషన్ స్వచ్ఛంద సంస్థలో చేరి బాల కార్మికుల పైన బాలల హక్కుల పైన పనిచేస్తూ ఎంతోమంది బాలలకు వెట్టిచాకిరి నుండి విముక్తి కల్పించారు మరిన్ని సేవా కార్యక్రమాలు చేయుటకు ఏప్రిల్ 1992 సంవత్సరములో సామాజిక అవగాహన కలిగిన కొంతమంది మిత్రుల ద్వారా శ్రామిక వికాస కేంద్రం స్వచ్ఛంద సంస్థను ఏర్పాటు చేశారు. ఈ సంస్థ ద్వారా కొన్ని వేల మంది బాల కార్మికులను బడి ఈడు పిల్లలను బడిలో చేర్పించి వారు ఉన్నత చదువులు చదువుకునే విధంగా ప్రోత్సహిస్తూ ఎన్నోవేల మందికి దిక్సూచి అయినారు. బాలల హక్కులు అనగానే వై లక్ష్మణరావు గుర్తుకొస్తారు అదేవిధంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో బాలల హక్కుల పరిరక్షణ కొరకు చైల్డ్ రైట్ అండ్ యు క్రై బెంగళూరు స్వచ్ఛంద సంస్థ ద్వారా ఏర్పాటు అయిన బాలల హక్కుల ప్రజా ధ్వని అనే రాష్ట్రస్థాయి నెట్ వర్క్ కి వ్యవస్థాపక అధ్యక్షులుగా కొనసాగుతూ సుమారు 800 స్వచ్ఛంద సంస్థల ద్వారా బాలల కుల పరిరక్షణ కొరకై పెద్ద ఎత్తున ఉద్యమాలు చేసి ఎందరి ద్వారానో పేరు మన్ననలు పొందినారు. ఈ కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తూ వెనుకబడిన ప్రాంతంలో నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పిస్తూ యువతను అన్ని రంగాలలో ముందు ఉండేటట్లు చైతన్యం చేశారు అదే క్రమంలో తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత బాలల హక్కుల ప్రజా ధ్వని సంస్థకు గౌరవ అధ్యక్షులుగా కొనసాగుతూ బాలల సంక్షేమ కమిటీ నాగర్ కర్నూలు జిల్లా చైర్ పర్సన్ గా కొనసాగుతున్నారు.

## మణిపూర్ మండుతుంటే విదేశీ టూర్‌లో మోదీ బిజీ : దిగ్విజయ్ సింగ్



న్యూఢిల్లీ : అల్లర్లతో అట్టుడుకుతూ మణిపూర్ మండుతుంటే ప్రధాని నరేంద్ర మోదీ అమెరికా పర్యటనలో యోగాసనాలు వేస్తున్నారని కాంగ్రెస్ సీనియర్ నేత దిగ్విజయ్ సింగ్ మండిపడ్డారు. పాక్‌కు చెందిన లష్కరే ఉగ్రవాది, 2008 ముంబై దాడుల నిందితుడు సాజిద్ మిర్‌ను గ్లోబల్ టెర్రరిస్ట్‌గా ప్రకటించే ప్రతిపాదనను చైనా మోకాలడ్డుతుంటే ప్రధాని మోదీ విదేశీ పర్యటనలో బిజీగా గడుపుతున్నారని ఎద్దేవా చేశారు. రోమ్ తగలబడుతుంటే నీరో ఫిడేల్ వాయించిన ఘటనను ఇది గుర్తుకు తెప్పిస్తోందని ట్విట్టర్ వేదికగా దిగ్విజయ్ సింగ్ మోదీపై విమర్శలు గుప్పించారు. మణిపూర్ అల్లర్లలో ఇప్పటివరకూ 100 మందికి పైగా మరణించారని, ఇప్పటికీ రాష్ట్రంలో ఉద్రిక్తతలు కొనసాగుతుండగా ప్రధాని మోదీ దాల్చారని, మణిపూర్ భగ్గుమంటుంటే అమెరికా పర్యటనకు వెళ్లారని కాంగ్రెస్ ఆక్షేపించింది. గత తొమ్మిదేండ్లుగా ప్రధాని పనితీరు పేలవంగా ఉందని, అందుకే మోదీ తనను మార్కెటింగ్ చేసుకుంటున్నారని ఎద్దేవా చేశారు. అద్వానీ చెప్పినట్టు మోదీ గొప్ప ఈవెంట్ మేనేజర్ అని దిగ్విజయ్ వ్యాఖ్యానించారు. గత తొమ్మిదేండ్లలో తనను తాను గొప్పగా ప్రమోట్ చేసుకోవడం మినహా అన్ని రంగాల్లో ఆయన విఫలమయ్యారని అన్నారు. మణిపూర్ మండుతుంటే ప్రపంచ దర్శనానికి బయలుదేరిన ప్రధాని గురించి ఏం చెబుతామని మరో ట్వీట్‌లో దిగ్విజయ్ సింగ్ ప్రశ్నించారు. కాగా అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ప్రధాని మోదీ బుధవారం న్యూయార్క్‌లోని ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యాలయంలో యోగా వేడుకల్లో పాల్గొన్నారు.

### కాంగ్రెస్ నాయకుల అరెస్టులు అప్రజాస్వామికం..

**టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి**

హైదరాబాద్ కాంగ్రెస్ నాయకుల అరెస్టులు అప్రజాస్వామికమని టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి అన్నారు. దశాబ్ది ఉత్సవాల పేరితో కేసీఆర్ పార్టీ ప్రచారం చేసుకుంటూ ప్రజాధనాన్ని దుర్వినియాగం చేస్తూన్న విషయం వాస్తవం కాదా. ఇది ఖచ్చితంగా దశాబ్ది దగా నే నని అన్నారు. కేసీఆర్ అధికారంలోకి వచ్చాక.ఒక హామీ అయిన పూర్తిగా అమలు చేసారా. కేసీఆర్ ఇచ్చి అమలు చేయకుండా మోసం చేసిన హామీలనే మేము ప్రశ్నిస్తున్నాం. ప్రతిపక్ష పార్టీగా ప్రజా సమస్యలపై పోరాడే హక్కు ఉంది. ముందస్తు అరెస్టులు చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులను వెంటనే విడుదల చేయాలి. కాంగ్రెస్ నాయకులను అరెస్ట్ చేసి ఉద్యమాన్ని ఆపలేరు.

## ప్రతిపక్షంలో ప్రధానికంటే సీనియర్ నాయకులు ఉన్నారు: ఆర్జేడీ నేత తేజస్వీ యాదవ్

పాట్నా: ప్రతిపక్షంలో ప్రధాని మోదీ కంటే చాలా అనుభవజ్ఞులైన నాయకులు ఉన్నారని బీహార్ ఉప ముఖ్యమంత్రి, ఆర్జేడీ నాయకుడు తేజస్వీ యాదవ్ అన్నారు. ఈ నెల 23న పాట్నా వేదికగా జరిగే బీజేపీ యేతర పార్టీల నాయకుల సమావేశంలో ప్రతి ఒక్కరు తమ అభిప్రాయాలను వ్యక్తం చేస్తారన్నారు. వచ్చే ఎన్నికల్లో బీజేపీని ఎలా ఎదుర్కోవాలనే విషయంపై చర్చించనున్నారని తెలిపారు. రానున్న సాధారణ ఎన్నికలు ప్రధాని మోదీ పేరుతో కాకుండా ప్రజా సమస్యలే ప్రధాన అంశంగా జరుగనున్నాయని వెల్లడించారు. కేంద్రంలో అధికార బీజేపీకి వ్యతిరేకంగా విపక్షాల ఐక్యత కోసం జేడీయూ అధినేత, బీహార్ ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ ముమ్మర ప్రయత్నాలు చేస్తున్న సంగతి తెలిసిందే. ఈ ప్రయత్నంలో భాగంగా ఆయన ఇప్పటికే పలువురు విపక్ష నేతలతో సమావేశమయ్యారు. విపక్షాల ఐక్యతను చాటేలా జూన్ 23న పాట్నాలో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో కాంగ్రెస్‌తో పాటు టీఎంసీ, ఎన్‌సీపీ, ఆప్ సహా పలు విపక్ష పార్టీలు పాల్గొననున్నాయి.



## పురుషుడిలా మారనున్న బెంగాల్ మాజీ సీఎం కుమార్తె



పశ్చిమబెంగాల్ మాజీ ముఖ్యమంత్రి బుద్ధదేవ్ భట్టాచార్య కుమార్తె సుచేతన భట్టాచార్య సంచలన నిర్ణయం తీసుకున్నారు. పురుషుడిలా మారాలనుకుంటున్నట్లు తెలిపారు. ఈమేరకు లింగమార్పిడి చేయించుకోనున్నట్లు ప్రకటించారు. తాను పుట్టుకతో మహిళ అయినప్పటికీ చిన్నప్పటి నుంచీ పురుషుడిలాగానే జీవించినట్లు తెలిపారు. ఇప్పుడు శారీరకంగా పురుషుడిలా మారాలని నిర్ణయించుకున్నట్లు వెల్లడించారు. ఇటీవలే నిర్వహించిన ఓ ఎల్జీబీటీక్యూ (ఒఉబఖీ) వర్క్ షాప్ కు హాజరైన తర్వాత ఈ విషయంపై తనకు పూర్తి అవగాహన వచ్చిందన్నారు. అందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. ఇదే విషయంపై న్యాయ నిపుణులు, వైద్యుల సలహాలు తీసుకున్నట్లు చెప్పారు. తాను పురుషుడిగా మారిన తర్వాత తన పేరును సుచేతన భట్టాచార్య నుంచి సుచేతన్ గా మార్చుకోనున్నట్లు పేర్కొన్నారు. 'నా వయసు ఇప్పుడు 41. నా జీవితానికి సంబంధించిన అన్ని నిర్ణయాలు నేను తీసుకోగలను. అదే విధంగా ఈ నిర్ణయం తీసుకుంటున్నాను. నా ఈ నిర్ణయం వల్ల నా తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులకు ఎలాంటి సమస్య లేదు. దయచేసిన నా తల్లిదండ్రులను ఇందులోకి లాగొద్దు. మానసికంగా నన్ను నేను పురుషుడిగా భావిస్తున్నా. ఇప్పుడు భౌతికంగానూ పురుషుడిగా మార్పును కోరుకుంటున్నాను'అని వెల్లడించారు.

## లోయలో పడ్డ బొలెరో వాహనం.. తొమ్మిది మంది మృతి

ఉత్తరాఖండ్‌లోని పితోర్‌గఢ్‌లో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ప్రయాణికులతో వెళ్తున్న బొలెరో వాహనం ప్రమాదవశాత్తు అదుపు తప్పి 500 మీటర్ల లోతైన లోయలో పడిపోయింది. ఈ ఘటనలో తొమ్మిది మంది మృతి చెందగా, ఇద్దరు గాయపడ్డారు. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు. బాగేశ్వర్ జిల్లాలోని సామా నుంచి హోక్రాకు వెళ్తున్న బొలెరో ప్రమాదానికి గురైంది. ఈ ప్రమాదంలో 9 మంది అక్కడికక్కడే మృతి చెందగా, మృతదేహాలను వెలికి తీశారు. మరో ఇద్దరు వ్యక్తులు గాయపడగా వారిని రక్షించి తేజం ఆసుపత్రికి అంబులెన్స్‌లో తరలించారు. మృతులు, క్షతగాత్రులు ఆలయానికి బొలెరో వాహనంలో ఆలయంలో పూజల కోసం బయలుదేరారు. సంఘటనా స్థలం వద్ద రోడ్డు అధ్వాన్నంగా ఉందని, దాంతో వాహనం అదుపు తప్పి లోయలో పడి ఉంటుందని భావిస్తున్నారు.



## దగ్గరపడ్డ ఆక్సిజన్.. ఆచూకీ లేని టైటాన్ సబ్

న్యూఫౌండ్‌ల్యాండ్: కెనడాలోని న్యూఫౌండ్‌లాండ్‌కు సమీపంలో ఉన్న టైటానిక్ శిథిలాలను చూసేందుకు వెళ్లిన మినీ జలాంతర్గామి టైటాన్ సబ్ అదృశ్యమైన విషయం తెలిసిందే. ఆ సబ్‌మెర్సిబుల్ టైటాన్ కోసం తీవ్రంగా గాలిస్తున్నారు. ఆ సబ్‌లో 5 మంది ఉన్నారు. సముద్రంలో దాదాపు 4 కిలోమీటర్ల లోతు వరకు రెస్క్యూ బృందాలు వెతుకుతున్నాయి. టైటానిక్ నౌక శిథిలాల ఉన్న ప్రాంతాన్ని మిడ్‌నైట్ జోన్‌గా పిలుస్తారు. అక్కడ ఉష్ణోగ్రతలు శీతలంగా ఉంటాయి. ఇక అంతా చీకటే ఉంటుంది. దాదాపు రెండున్నర గంటల పాటు కటిక చీకల్లో ప్రయాణం చేయాల్సి ఉంటుందని గతంలో జర్నీ చేసిన కొందరు చెబుతున్నారు. సబ్‌మెర్సిబుల్‌లో ఉన్న లైట్లతో కేవలం కొంత దూరం వరకే కనిపిస్తుందన్నారు. ఆదివారం టైటాన్ సబ్ మిస్సైన సంగతి తెలిసిందే. ఆ సమయంలో సబ్‌లో సుమారు 40 గంటలకు సరిపడా ఆక్సిజన్ ఉన్నట్లు పేర్కొన్నారు. ప్రస్తుతం మాత్రం కేవలం 10 గంటల లోపు సరిపోయే ఆక్సిజన్ మాత్రమే ఉందని చెబుతున్నారు. ఆ మినీ సబ్‌లో పాకిస్థాన్‌కు చెందిన ఇద్దరు సంపన్నులతో పాటు మరో ముగ్గురు ఉన్నారు. సముద్ర గర్భంలోకి వెళ్లి పోయిన టైటాన్ నుంచి శబ్దాలు వస్తున్నట్లు కెనడా సోనార్లు గుర్తించినా ప్రస్తుతం పరిస్థితి అనిశ్చితిలోనే ఉంది. ఒకవేళ ఆక్సిజన్ అయిపోతే పరిస్థితి ఏందన్న ఆందోళన మొదలవుతోంది. ఆక్సిజన్ లేని సమయంలో మనిషి ఎక్కువ సేపు బ్రతకడం కష్టమే. ఆయా వ్యక్తుల జీవక్రియను బట్టి కొంత సమయం బ్రతికే ఛాన్సు ఉంటుందని నిపుణులు చెబుతున్నారు.

## 30 కోట్ల లాస్ నేనే భరించా

రాజమండ్రి, జూన్ 22, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అధికార వైసీపీ ప్రభుత్వానికి, తెలుగు చిత్రసీమలో అగ్ర కథానాయకుడు జనసేనాని పవన్ కళ్యాణ్కి మధ్య పరిస్థితి ఉప్పు నిప్పు అన్నట్లు ఉంది. రెండు రాష్ట్రాల ప్రజలకు ఆ సంగతి తెలుసు. రాజకీయంగా మాత్రమే కాదు... సినిమాల పరంగానూ పవన్ కళ్యాణ్ మీద వైసీపీ వ్యూహాత్మకంగా వ్యవహరిస్తోంది. రాజకీయాల్లోకి వెళ్ళిన కొత్తల్లో పవన్ కళ్యాణ్ సినిమాలు అసలు చేయలేదు. 'వకీల్ సాబ్'తో ఆయన మళ్ళీ సినిమాలు స్టార్ట్ చేశారు. ఆ సినిమా విడుదల సమయంలో ఏపీ ప్రభుతం నుంచి కఠిన పరిస్థితులు ఎదురు అయ్యాయి. వంద రూపాయలకు పైగా ఉన్న టికెట్ రేటును తగ్గించారు. నేల టికెట్ రేటు అయితే ఐదు, పది మంది రూపాయలకు తీసుకు వచ్చారు. టికెట్ రేట్లు తగ్గించడమే కాదు... ప్రతి థియేటర్ దగ్గర ప్రభుత్వ నిబంధలనకు లోబడి టికెట్స్ రేట్స్ అమ్ముతున్నారో? లేదో? అని చెక్ చేయడానికి ప్రభుత్వ అధికారులను సైతం నియమించారు. టికెట్ రేట్స్ తగ్గించడం వల్ల తనకు 30 కోట్ల రూపాయలు లాస్ వచ్చినట్లు పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు. ''ఏపీలో అధికార పార్టీకి వ్యతిరేకమైన వారు ఎవరూ వ్యాపారం చేయకూడదనే పరిస్థితి ఉంది. పారిశ్రామిక వేత్తలకు వెయ్యి కోట్లు పోతే... నాకు రూ. 30 కోట్లు లేదంటే రూ. 40 కోట్లు పోతున్నాయి. 'వకీల్ సాబ్', 'భీమ్లా నాయక్' సినిమాల సమయంలో టికెట్స్ రేట్స్ తగ్గించారు. ఆ రెండు సినిమాలు పెద్ద హిట్. పది రూపాయలు టికెట్ పెడితే ఎప్పటికి పెట్టుబడి వస్తుంది? ఆ రెండు సినిమాలకు ఏపీ వరకు నష్టం వచ్చింది. ఆ భారం రూ. 30 కోట్లు నేనే భరించాను" అని ఓ ప్రముఖ దినపత్రికకు ఇచ్చిన ఇంటర్వ్యూలో పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు. ఇప్పుడు పవన్ కళ్యాణ్ చేతిలో నాలుగైదు సినిమాలు ఉన్నాయి. అయితే... వాటిలో మేనల్లుడు సాయి ధరమ్ తేజ్, ఆయన కలిసి నటించిన 'బ్రో' సినిమా ముందుగా ప్రేక్షకుల ముందుకు రానుంది. ఆ సినిమా విషయంలో ఇబ్బందులు ఏమైనా తలెత్తుతాయా? అనే సందేహం నెలకొంది. జూలై 28న ఈ సినిమా విడుదల కానుంది.పవన్ కళ్యాణ్ ఏపీ ప్రభుత్వ టికెట్ విధానంపై కామెంట్స్ చేయడంతో 'బ్రో' విషయంలో కఠినంగా వ్యవహరించే అవకాశం ఉంది. ఈ చిత్రానికి నటుడు సముద్రఖని దర్శకత్వం వహిస్తున్నారు. పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీ, జీ స్టూడియోస్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. దీనికి టీజీ విశ్వప్రసాద్ నిర్మాత. ఇందులో కేతికా శర్మ, ప్రియా ప్రకాశ్ వారియర్ హీరోయిన్లు. బాలీవుడ్ బ్యూటీ ఊర్వశీ రౌతేలా ప్రత్యేక గీతం చేశారు. 'బ్రో' కాకుండా హరీష్ శంకర్ దర్శకత్వంలో 'ఉస్తాద్ భగత్ సింగ్', సుజీత్ దర్శకత్వంలో 'ఓజీ', క్రిష్ జాగర్లమూడి దర్శకత్వంలో 'హరిహర వీరమల్లు' సినిమాలు చేస్తున్నారు పవన్ కళ్యాణ్. ఆ సినిమా షూటింగులు శరవేగంగా జరుగుతున్నాయి.

## టీడీపీ వైఖరిపై కమలనాథుల్లో సందేహాలు



విజయవాడ, జూన్ 22,బీజేపీకి చేరువ కావాలని భావిస్తున్న తెలుగుదేశం పార్టీ వైఖరిపై కమలనాథుల్లో ఇంకా సందేహాలు వీడలేదు. రెండు రాష్ట్రాల్లో టీడీపీతో అనుసరించాల్సిన వైఖరిపై స్పష్టత కొరవడింది. ప్రభుత్వ వ్యతిరేక ఓటును అందిపుచ్చుకోవాలనే ఆలోచన బీజేపీలో కూడా ఉండటంతో పొత్తులపై త్వరలోనే స్పష్టత వచ్చే అవకాశాలున్నాయి. తెలుగు రాష్ట్రాల్లో బిజెపితో తెలుగుదేశం పార్టీ పొత్తుల వ్యవహారంపై సస్పెన్స్ కొనసాగుతోంది. విశ్వసనీయవర్గాల సమాచారం ప్రకారం బీజేపీతో–టీడీపీ పొత్తు అనివార్యమైతే అది ఏపీకి మాత్రమే పరిమితమవుతుందని చెబుతున్నారు.తెలంగాణలో టీడీపీ ఓటు బ్యాంకును తమకు అనుకూలంగా మార్చుకోవాలని తెలంగాణ బీజేపీ నేతలు భావిస్తున్నా దానిపై బీజేపీ అధినాయకత్వం సానుకూలత వ్యక్తం చేయలేదని చెబుతున్నారు. తెలంగాణలో టిడిపితో బంధం కేవలం "సానుకూల వైఖరి, సందేశాల" వరకే బిజెపి పరిమితం అవుతుందని చెబుతున్నారు.ఏపిలోని జగన్ ప్రభుత్వానికి కేంద్రం ఇతోదికంగా ఆర్ధిక సహాయం అందిస్తోంది. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు కేంద్రం ఆర్ధిక సహకారం కొనసాగుతుందని బిజెపి వర్గాలు చెబుతున్నాయి. దీర్ఘకాలిక ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని వైసీపీతో తెగదెంపులు చేసుకోకుండా జాగ్రత్త పడుతున్నట్లు చెబుతున్నారు.ఏపీ తెలంగాణలో ఎన్నికల పొత్తులు, రాజకీయ అవగాహనలు పూర్తిగా మోదీ కనుసన్నల్లోనే జరుగుతున్నాయని బీజేపీ నేతలు చెబుతున్నారు. ప్రధాని మోడి ఎవరితోనూ నేరుగా సంప్రదింపులు జరిపే అవకాశం లేకపోయినా, ఆయన ఆలోచనలకు అనుగుణంగానే ఏ నిర్ణయమైన ఉంటుందని చెబుతున్నారు.తెలుగు రాష్ట్రాల్లో తెలుగుదేశం పార్టీతో కలిసి ఎన్నికల బరిలో దిగాలనే ప్రతిపాదనలపై బీజేపీలోని ఓ వర్గం వ్యతిరేకిస్తోంది. చంద్రబాబు తమను గతంలో "వెన్నుపోటు" పొడిచారని, మిత్రధర్మానికి విరుద్ధంగా వ్యవహరించారని ఆ వర్గం ఆరోపిస్తోంది. ఇప్పుడు మళ్లీ ఎన్నికల్లో వైసీపీ వ్యతిరేక ఓటు బ్యాంకును అందుకోడానికి బీజేపీని కలుపుకుపోవాలనే చంద్రబాబు వ్యూహాలకు "చెక్" పెట్టేలా నిర్ణయాలు ఉండాలని చెబుతున్నారు.ఈ పరిణామాల నేపథ్యంలో టీడీపీ అవగాహన కుదిరినా,గతంలో మాదిరి అభ్యర్థుల ఎంపిక నుంచి ఎన్నికల ప్రచారం వరకు అన్నిట్లో జోక్యం చేసుకునే విధానాలకు స్వస్తి పలకాలని బీజేపీ భావిస్తోంది. బీజేపీకి కేటాయించే స్థానాల్లో టీడీపీ నాయకుల జోక్యం, డమ్మీలను పోటీలో ఉంచడం వంటి చర్యలపై అప్రమత్తంగా ఉండాలనే సూచనలు కూడా ఆ పార్టీ నేతలు అంతర్గత సంభాషణల్లో చెబుతున్నారు.ఏపీలో టిడిపిని వ్యూహాత్మకంగా వినియోగించుకోవడం వరకే పరిమితం కావాలని ఆ పార్టీ ఆలోచనగా కనిపిస్తోంది. "అన్ని జాగ్రత్తలతో" బాబుతో పొత్తులు కుదుర్చుకునే అవకాశాలు లేకపోలేదని బీజేపీ నేతలు చెబుతున్నారు. మాజీ సిఎం కిరణ్‌కుమార్ రెడ్డి తరహాలో బీజేపీలోకి త్వరలో మరికొంత మంది నాయకుల్ని చేర్చుకోవడం ద్వారా బలమైన అభ్యర్థుల్ని పోటీలోకి దింపాలని బీజేపీ భావిస్తోంది.ఆంధ్రప్రదేశ్‌లో బీజేపీ 10 లోకసభ స్థానాలు, 20 అసెంబ్లీ స్థానాల్లో పోటీ చేయడానికి బిజెపి సమాయత్తం అవుతోంది. అదే సమయంలో బీజేపీలో ఉంటూ టీడీపీకి అనుకూలంగా వ్యవహరించే నేతలకు చెక్ పెడతారని ప్రత్యర్థులు చెబుతున్నారు.పైకి బిజెపి నేతలుగా కనిపిస్తూ, టిడిపి క్షేమాన్ని కోరుకునే వారికి ఈసారి ఎన్నికల్లో బిజెపి అభ్యర్థులుగా పోటీ చేసేందుకు అవకాశం ఇవ్వకూడదని పార్టీ అగ్ర నాయకత్వం భావిస్తున్నట్లు చెబుతున్నారు. బిజెపిలోకి వచ్చిన మాజీ టిడిపి నేతలకు తిరిగి చంద్రబాబే అవకాశం ఇవ్వాలని వైరివర్గం నేతలు చెబుతున్నారు. బిజెపి అభ్యర్థులను కూడా నిర్ణయించే పెత్తనాలను ఇప్పుడు ఒప్పుకునే పరిస్థితులు లేవంటున్నారు.

## పవన్ కామెంట్స్‌తో ప్రకంపనలు

విజయవాడ, జూన్ 22,వారాహి యాత్ర మొదలైనప్పటి నుంచి జనసేనాని పవన్ కళ్యాణ్ తన పవర్ ఫుల్ వ్యాఖ్యలతో ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో ప్రకంపనలు సృష్టిస్తున్నారు. ముఖ్యంగా కాకినాడ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డిపై ఆయన విరుచుకుపడిన తీరు, వైఎస్సార్సీపీ ఎమ్మెల్యే బదులివ్వడం, దానికి కాపు ఉద్యమనేత ముద్రగడ పద్మనాభం స్పందించడం అన్నీ ఆసక్తికరంగా మారాయి. పదునైన వ్యాఖ్యలతో ఊపు మీదున్న జనసేనాని పవన్ ఈసారి కాకినాడ నుంచి పోటీ చేసే ఆలోచనలో ఉన్నారనే ఊహాగానాలు వినిపిస్తున్నాయి. ఇక ద్వారంపూడి కూడా తనపై కాకినాడ నుంచి పోటీ చేయాలని సవాల్ విసిరారు. పవన్ కళ్యాణ్ గతంలో తన ఎన్నికల అరంగేట్రంలో రెండు నియోజకవర్గాల నుండి వైజాగ్‌లోని గాజువాక, భీమవరం నుండి కూడా పోటీ చేసి విఫలమయ్యారు. ఒక్రీబనీ తన ఓటమి కోసం రాజకీయ ప్రత్యర్థులు దాదాపు రూ. 200 కోట్లు ఖర్చు చేశారని ఆయన ఇప్పుడు ఆరోపించారు. ఇక ఇప్పుడు వైజాగ్ పైనే ఎక్కువ ఫోకస్ పెట్టడంతో గత రెండు నియోజక వర్గాలను పవన్ టచ్ చేయకపోవచ్చు అని పలువురు అనుకుంటున్నారు. ఇదే విషయం గురించి ప్రశ్నించినప్పుడు.. పవన్ ఒక ప్రముఖ దినపత్రికతో ఇలా అన్నారు. "నేను ఈ ప్రశ్నకు సమాధానం ఇవ్వడానికి మరికొంత సమయం తీసుకుంటాను, నేను ఇంకా ఏ నిర్ణయం తీసుకుంటాను" అని అన్నారు. ఎన్నికలకు ఏడాది కంటే తక్కువ సమయం ఉన్నందున, ఖచ్చితంగా నటుడు, రాజకీయ నాయకుడైన పవన్ వీలైనంత త్వరగా తాను పోటీ చేసే నియోజకవర్గాన్ని ప్రకటించాల్సి ఉంటుంది.వచ్చేదే లే అంటున్న పార్టీలు చివరి వరకు పోటీ చేసే నియోజకవర్గం పేరు చెప్పకపోతే మళ్లీ మరో ఓటమి ఖాయమనే అంటున్నారు రాజకీయ విశ్లేషకులు. నారా చంద్రబాబు నాయుడికి కుప్పం ఎలా ఉందో, వైఎస్ జగన్ పులివెందుల నుంచి ఎలా పోటీ చేస్తారో అలాగే ఆంధ్రప్రదేశ్‌లో పవన్ కళ్యాణ్‌కు సొంత నియోజకవర్గం ఉండాలని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. కాబట్టి అతను ఒక దానికి కట్టుబడి ఉండాల్సి ఉంటుంది. గాజువాక, భీమవరం, కాకినాడ టౌన్‌లలో కాపు ఓటర్లు మెజారిటీ ఉన్నారు. అయితే కాపు సెంటిమెంట్ గతసారి పవన్ కళ్యాణ్‌కు ఉపయోగపడలేదు. కాబట్టి ఈ కులాల లెక్కల కంటే తటస్థ ఓటర్లు ఉన్న నియోజకవర్గాన్ని ఎంచుకోవడం పవన్‌కు మంచిదని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు.

# కొత్త డీజీపీ ఎవరు...


విజయవాడ, జూన్ 22, ఆంధ్రప్రదేశ్ డీజీపీ వ్యవహారం మళ్లీ తెరపైకి వచ్చింది. ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో రాష్ట్రానికి పూర్తి స్థాయి డీజీపీని నియమించేందుకు వైసీపీ సర్కారు కసరత్తు ప్రారంభించింది. ప్రస్తుత డీజీపీతో పాటు మరో ఐదారు పేర్లను యూపీఎస్సీకి సిఫార్సు చేసినట్లు అధికార వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. ఆంధ్రప్రదేశ్ డీజీపీ నియామకం వ్యవహారం మళ్లీ తెరపైకి వచ్చింది. గత ఏడాది ఫిబ్రవరి 19న ఆంధ్రప్రదేశ్ డీజీపీగా కసిరెడ్డి రాజేంద్రనాథ్ రెడ్డిని రాష్ట్ర ప్రభుత్వం నియమించింది. అప్పటికే ఏడాది సర్వీస్ ఉన్న దామోదర్ గౌతమ్ సవాంగ్ స్థానంలో అనూహ్యంగా 2022 ఫిబ్రవరి 15న రాజేంద్రనాథ్ రెడ్డిని డిజిపిగా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.ఈ క్రమంలో 36ఏళ్ల సర్వీస్ పూర్తి చేసుకున్న సవాంగ్ ఏడాదికి పైగా సర్వీసు మిగిలి ఉండగానే స్వచ్ఛంధ పదవీ విరమణ చేశారు.పదవీ విరమణకు ముందే సవాంగ్‌కు పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఛైర్మన్‌గా నియమించాలని నిర్ణయించారు. 2022 ఫిబ్రవరి 19న రాజేంద్రనాథ్ పూర్తి అదనపు హోదాలో డీజీపీగా బాధ్యతలు చేపట్టారు.మరోవైపు రాజేంద్రనాథ్ రెడ్డి నియామకాన్ని యూపీఎస్సీ అమోదించాల్సి ఉంది. ఈ క్రమంలో మరో ఐదు పేర్లతో కలిపి రాష్ట్ర ప్రభుత్వం డీజీపీ నియామకం కోసం సిఫార్సు చేసినట్లు తెలుస్తోంది. . రాష్ట్ర ప్రభుత్వం సిఫార్సు చేసిన వారిలో 1987 బ్యాచ్‌కు చెందిన ఏఆర్. అనురాధ, 1989 బ్యాచ్‌కు చెందిన ద్వారకా తిరుమల రావు, 1991కు చెందిన మహమ్మద్ హసన్ రజా, 1992 బ్యాచ్‌కు చెందిన హరీష్ కుమార్ గుప్తా, పి.సీతారామాంజనేయులు, కసిరెడ్డి రాజేంద్రనాథ్ రెడ్డి పేర్లు ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది.1990 బ్యాచ్‌కు చెందిన అంజనీ కుమార్‌తో పాటు అంజనా సిన్హాలను రాష్ట్ర విభజనలో ఆంధ్రప్రదేశ్ క్యాడర్‌కు కేటాయించినా కోర్టు ఉత్తర్వులతో తెలంగాణలో కొనసాగుతున్నారు. దీంతో వారి పేర్లను సీనియారిటీ ఆధారంగా పరిగణలోకి తీసుకోలేదు. 1989 బ్యాచ్‌కు చెందిన ఏబి. వెంకటేశ్వరరావుపై పలు ఆరోపణలతో ప్రభుత్వం శాఖాపరమైన చర్యలు తీసుకుంది. రాష్ట్ర ప్రభుత్వ వైఖరిపై ఆయన న్యాయపోరాటం చేస్తున్నారు.1987 క్యాడర్‌కు చెందిన అనురాధకు ఈ ఏడాది అక్టోబర్ వరకు పదవీ కాలం ఉంది. అక్టోబర్ నాటికి సార్వత్రిక ఎన్నికల హడావుడి కూడా మొదలైపోతుంది. డీజీపీగా అనురాధ వైపు ప్రభుత్వం మొగ్గు చూపితే మార్చి, ఏప్రిల్ నెలల్లో ఎన్నికలు నిర్వహించాల్సి ఉన్నందున పదవీ కాలం పొడిగింపుకు కేంద్ర ప్రభుత్వం అనుమతి కోరాల్సి ఉంటుందని చెబుతున్నారు. యూపీఎస్సీ షార్ట్ లిస్ట్‌లో స్థానం దక్కించుకుని, రాష్ట్ర ప్రభుత్వం అమోదిస్తే ఏపీకి మొదటి మహిళా డీజీపీ అయ్యే అవకాశం అనురాధకు ఉంటుంది. రాష్ట్ర ప్రభుత్వం ఆమె వైపు ఎంతవరకు మొగ్గు చూపుతుందో తెలీదు.1989బ్యాచ్‌కు చెందిన ఆర్టీసి ఎండి ద్వారకా తిరుమలకు 2025 వరకు పదవీ కాలం ఉంది. ఆయన కూడా డీజీపీ పదవి కోసం తీవ్రంగానే ప్రయత్నిస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది.1991 బ్యాచ్‌కు చెందిన అధికారుల్లో డీజీపీ పదవికి అర్హులైన వారిలో మాదిరెడ్డి ప్రతాప్,మహమ్మద్ హసన్ రాజాలు ఉన్నారు.వీరిలో రజా పదవీ కాలంలో జులైతో ముగియనుంది. మాదిరెడ్డి ప్రతాప్‌కు 2026వరకు వ్యవధి ఉంది.

92 బ్యాచ్‌కు చెందిన మరో సీనియర్ అధికారి హరీష్ కుమార్ గుప్తాకు 2025వరకు పదవీ కాలం ఉంది.1992 బ్యాచ్‌కు చెందిన పిఎస్సార్ ఆంజనేయులు, ప్రస్తుత డీజీపీ రాజేంద్రనాథ్ రెడ్డిల పేర్లు ప్రధానంగా పొలిటికల్, బ్యూరోక్రాట్ సర్కిల్స్‌లో చర్చ జరుగుతోంది. డీజీపీగా ఉన్న రాజేంద్రనాథ్ రెడ్డి ఏడాదికి పైగా ఆ పదవిలో ఉన్నారు. మరో అధికారి పిఎస్సార్ ఆంజనేయులుకు 2026 ఆగష్టు వరకు పదవీ కాలం ఉంది. ప్రస్తుతం నిఘా విభాగాధిపతిగా ఉన్న సీతారామాంజనేయులు పేరును కూడా డీజీపీ రేసులో కొట్టిపారేయలేమని చెబుతున్నారు. యూపీఎస్సీ సిఫార్సు చేసే పేర్ల జాబితాలో ఉండే ముగ్గురిలో ఒకరిని రాష్ట్ర ప్రభుత్వం ఎంచుకోవాల్సి ఉంటుంది. రాష్ట్ర ప్రభుత్వం ఎవరి వైపు మొగ్గు చూపుతుందనేది ఆసక్తికరంగా మారింది.రానున్నది ఎన్నికల ఏడాది కావడంతో ప్రభుత్వానికి డీజీపీ నియామకం అత్యంత కీలకం కానుంది. ఓ వైపు శాంతిభద్రతలను అదుపు చేయడంతో పాటు ఎన్నికలను సమర్థంగా నిర్వహించాల్సిన అవసరం కూడా ఉంటుంది. ముఖ్యమంత్రి అంతరంగంలో ఎవరి వైపు మొగ్గు చూపుతారనే దానిపై అధికార వర్గాల్లో ఆసక్తి నెలకొంది. ప్రస్తుత డీజీపీ రాజేంద్రనాథ్ రెడ్డిని పూర్తి స్థాయిలో డీజీపీగా నియామకం కోసం లాంఛనాలు పూర్తి చేస్తారా, ఆయన స్థానంలో మరొకరి వైపు సిఎం జగన్మోహన్ రెడ్డి మొగ్గు చూపుతారా అనేది మరికొద్ది రోజుల్లో తేలి పోనుంది.

## 18 మంది ఎమ్మెల్యేలు ఎవరు

విజయవాడ, జూన్ 22, ఎన్నికలకు కౌంట్‌డౌన్ మొదలైంది ఇక తొమ్మిదినెలలే సమయం ఉంది. మరోసారి టార్గెట్ గుర్తు చేసి మరీ ఎమ్మెల్యేలకు క్లాస్ పీకారు సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి. 175 సీట్లు గెలవాల్సిందే అంటున్న సీఎం 18 మంది ఎమ్మెల్యేల పనితీరుపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. అక్టోబర్ వరకూ గడువు ఇచ్చి మరీ పనితీరు మెరుగుపరుచుకోవాలన్నారు. బాగుంటే సరే? లేదంటే ఇంటికే అని వార్నింగ్ కూడా ఇచ్చారు. గ్రాఫ్ లేకపోతే మీకే కాదు పార్టీక్కూడా నష్టమే అంటూ సీరియస్ అయ్యారు అట.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేపట్టిన గడపగడపకు కార్యక్రమం అంత్యంత కీలకం అన్నారు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్. మీ పనితీరు బాగోలేని పక్షంలో టిక్కెట్లు ఇవ్వను.... చివరిలో మీరు నన్ను బాధ్యుడిని చేయవద్దని ఎమ్మెల్యేలకు జగన్ స్పష్టం చేశారు. కొన్ని మీడియా సంస్థలు మనకు వ్యతిరేకంగా ప్రచారం చేస్తున్నాయని ఇందుకు దీటుగా సోషల్ మీడియాను ఉపయోగించుకోవాలని సూచించారు. సోషల్ మీడియా ద్వారా మనం చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు చేరువ చేయాలన్నారు. ప్రతి ఒక్కరూ సోషల్ మీడియాను ఉపయోగించుకొని అబద్దాలు, విషప్రచారాన్ని తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. అలాగే రెండు రోజుల్లో ప్రారంభం కానున్న జగనన్న సురక్ష కార్యక్రమాన్ని అందరూ ఛాలెంజ్‌గా తీసుకోవాలని సూచించారు. ప్రతీ సచివాలయానికి ఎమ్మెల్యే, అధికారులు వెళ్లి కూర్చొని ప్రజల సమస్యలు తెలుసుకోవాలన్నారు. వారు అడిగిన ప్రతీ సమస్యను పరిష్కరించాలని ఎమ్మెల్యేలకు స్పష్టం చేశారు. జనం అడిగిన సమస్యల పట్ల సానుకూలంగా స్పందించాలని ఎమ్మెల్యేలకు సూచించారు. అధికారులు కూడా వాటిని పరిష్కరించాలని సీఎం జగన్ మోహన్ రెడ్డి ఆదేశాలు జారీ చేశారు.జలఖ వర్క్‌షాపులో సీఎం జగన్ కీలక వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో డపగడపకూ కార్యక్రమం అత్యంత కీలకం అన్నారు. ఇది అందరికీ చాలా ఉపయోగపడే కార్యక్రమం అన్నారు. దీని ద్వారా పనితీరు బాగుంటే ఎమ్మెల్యేలను కొనసాగిస్తామని, గ్రాఫ్ బాగోలేకపోతే అలాంటి వారిని కొనసాగించడం కుదరదని సీఎం జగన్ తేల్చి చెప్పారు. అలాంటి వారిని కొనసాగించడం వల్ల వాళ్లకీ నష్టం, పార్టీకీ కూడా నష్టం వాటిల్లితుందని సీఎం జగన్ చెప్పారు. గడపగడపకూ కార్యక్రమం వల్ల గ్రాఫ్ పెరుగుతుందన్నారు. అలా జరగకపోతే.. మార్చక తప్పని పరిస్థితి వస్తుందని చెప్పారు. సర్వేలో ఆయా ఎమ్మెల్యేల గ్రాఫ్ అనుకూలంగా లేకపోతే వచ్చే ఎన్నికల్లో టిక్కెట్లు ఇవ్వలేమని స్పష్టం చేశారు.కొన్నికోట్ల మంది మనపై ఆధారపడి ఉన్నారని సీఎం జగన్ స్పష్టం చేశారు. గడగడపకు సర్వే ఆధారంగా కోట్ల మంది పేదవాళ్లకు మంచి జరుగుతుందన్నారు. కొంతమంది ఎమ్మెల్యేలు పనితీరు బాగోలేకపోతే? కొనసాగించడం వల్ల వాళ్లకీ నష్టం, పార్టీకీ కూడా నష్టమే అన్నారు. అంతేకాదు..కోట్లమంది పేదలకు కూడా నష్టం జరుగుతుందన్నారు. సర్వే చేసినప్పుడు మీమీ గ్రాఫ్‌లు బలంగా ఉండాలి. దీనికోసం గడపగడపకూ కార్యక్రమం ఉపయోగపడుతుంది. ప్రజలకు చేరువుగా ఉండడానికి గడగడపకు బాగా ఉపయోగపడుతుందన్నారు. దీనివల్ల మీ గ్రాఫ్ పెరగుతుంది. ఇంతకుముందున్నా.. బ్రహ్మాండమైన మెజార్టీలు తిరిగి మనకే రావాలన్నారు సీఎం జగన్. అందుకే గడపగడపకూ కార్యక్రమాన్ని మనం సీరియస్‌గా తీసుకోవాలని సూచించారు.తీవ్రమైన ఎండల వల్ల కొన్ని ఇబ్బందులున్నాయన్న విషయం వాస్తవే అన్నారు సీఎం జగన్. ఇకమీదట గడపగడపకూ కార్యక్రమం ముమ్మరం కావాలన్నారు. సర్వేలు అనుకూలంగా లేకపోతే, టిక్కెట్లు ఇవ్వకపోతే.. నన్ను బాధ్యుడ్ని చేయొద్దని సూచించారు. రాజకీయాలను సీరియస్‌గా తీసుకోవాలని, గడపగడపకూ కార్యక్రమాన్ని కూడా అంతే సీరియస్‌గా తీసుకోవాలన్నారు. వచ్చే 9 నెలలు అత్యంత కీలకంకానున్నాయని చెప్పారు. మనం ఖచ్చితంగా గెలవాలి.. 175కి 175 సీట్లు రావాలంటూ పార్టీ శ్రేణులకు సీఎం జగన్ పిలుపునిచ్చారు.

# ముద్రగడ లేఖ... వంద అనుమానాలు



కాకినాడ, జూన్ 22, పవన్ కళ్యాణ్ తూర్పుగోదావరి జిల్లా పర్యటన కాపు ఓట్లను సంఘటితం చేస్తోందో, చీలుస్తోందో అర్థం కావడం లేదు. గత ఐదు రోజుల నుంచి జరుగుతున్న పవన్ వారాహి పర్యటనలో పవన్ లాంగ్వేజ్, బాడీ లాంగ్వేజ్ చర్చనీయాంశం అవుతున్నాయి. జనసేనాని భాష పై అభ్యంతరం వ్యక్తం చేస్తూ ముద్రగడ పద్మనాభం నిన్న ఒక బహిరంగ లేఖ రాసిన సంగతి తెలిసిందే. ఈ లేఖలో ముద్రగడ పవన్ భాష ను ఆక్షేపించారు. 'కింద కూర్చోబెడతా, గుండు కొట్టిస్తా'లాంటి మాటలు నాయకుడు వాడాల్సిన మాటలు కాదని ముద్రగడ హితవు పలికారు. దశాబ్దాల పాటు కాపుల హక్కుల కోసం పోరాడుతున్న నాయకుడిగా ముద్రగడకు గోదావరి జిల్లాల్లో మంచి పేరు ఉంది. ఆంధ్రాలో రాజకీయం వేడెక్కుతున్న వేళ ఆయన విడుదల చేసిన బహిరంగ లేఖ ఆంధ్రప్రదేశ్ లో కొత్త వివాదానికి తెర తీసింది. ఆంధ్ర రాజకీయమంతా ముద్రగడ బహిరంగ లేఖ చుట్టూనే తిరిగింది. సీనియర్ కాపు నాయకుడు, మాజీ మంత్రి చేగొండి హరి రామ జోగయ్య ముద్రగడ లేఖ పై మండిపడ్డారు. 'తనకు అధికారం ఇవ్వాలని ఒకవేళ తాను బాగా పనిచేయలేక పోతే రెండేళ్లలోనే పదవి నుంచి దిగిపోతాన'ని అన్న పవన్ మాటలపై ఆంధ్ర ప్రదేశ్ లోని కాపు సామాజిక వర్గం సంతృప్తి ప్రకటించిందని ఆయన చెప్పారు. ముద్రగడ గతంలో కాపుల కోసం ఉద్యమాలు చేశారని అనుకున్నానని, కానీ అవి రాజకీయ లబ్ధి కోసం చేశారని ఇప్పుడు అర్థమవుతోందని హరి రామజోగయ్య విమర్శించారు. ఇలా పవన్ వైఖరిని ఆయన సమర్ధించారు. అయితే పవన్ భాషపై ఎలాంటి ప్రస్తావన లేకపోవడం విశేషంముద్రగడ లేఖని సమర్థిస్తున్న కాపు నాయకులు కూడా ఉన్నారు. ఈ లేఖపై కొంతమంది నాయకులు ఉలిక్కిపడడం ఆశ్చర్యంగా ఉందని కాపు సమాఖ్య జాతీయ అధ్యక్షుడు నరహరిశెట్టి శ్రీహరి పేర్కొన్నారు. రాష్ట్రంలో వంగవీటి మోహన రంగా తర్వాత ఆ స్థాయిలో కాపుల సంక్షేమం కోసం పాటుపడిన వ్యక్తి ముద్రగడ అని శ్రీహరి కితాబిచ్చారు. పవన్ మంచి కోరుతూ ముద్రగడ లేఖ రాశారని, దానిని గ్రహించకుండా కొంతమంది సరిగ్గా లేదని ఆయన పరోక్షంగా హరి రామ జోగయ్యని విమర్శించారు. ఈ కాపు రాజకీయాన్ని తెలుగు దేశం పార్టీ మౌనంగా పరిశీలిస్తోంది. గతంలో ఇలాంటి పరిస్థితి ఎదురైతే ఆ పార్టీలోని కాపు నేతలు పవన్ కి మద్దతుగా మాట్లాడేవారు. ఇప్పుడు వారెవరూ స్పందించక పోవడం విశేషం.

## పార్టీకి తలనొప్పిగా మారిన ఎంపీ కామెంట్స్

విశాఖపట్టణం, జూన్ 22, వైసీపీ అధినేత జగన్ విశాఖపై ఎన్నో ఆశలుపెట్టుకున్నారు. వచ్చే సెప్టెంబరు నెల నుంచి తాను అక్కడి నుంచే కాపురం పెడతానని కూడా చెప్పేస్తున్నారు. పాలన కూడా అక్కడి నుంచేనని పదే పదే అంటున్నారు. విశాఖను పరిపాలన రాజధానిగా చేయాలన్నది జగన్ లక్ష్యం. అయితే ఆ ఉద్దేశ్యం నెరవేరుతుందా? లేదా? అన్నది పక్కన పెడితే విశాఖ నేతలు జగన్ కు తలనొప్పిగా మారారు. ఏదో చేద్దామనుకుంటే... మరేదో అయ్యేలా ఉంది అక్కడి పరిస్థితి. జగన్ విశాఖలో పాలన ప్రారంభించే ముందే అనేక వివాదాలు నేతలు తెచ్చిపెడుతుండటం ఇప్పుడు పార్టీకి మాత్రమే కాదు ప్రభుత్వానికి.. స్వయంగా ముఖ్యమంత్రికి కూడా ఇబ్బందిగా పరిణమించింది. వ్యాపారమే.... విశాఖపట్నం పార్లమెంటు సభ్యుడు ఎంవీవీ సత్యనారాయణ స్వతహాగా బిల్డర్. ఆయన అంతకు ముందు కూడా విశాఖ కేంద్రంగానే కార్యకలాపాలు చేసుకునే వారు. అయితే ఆయన వ్యవహారశైలి జగన్ కు కూడా మింగుడు పడటం లేదు. బిజినెస్ కావాలా? పాలిటిక్స్ కావాలా? అంటే సత్యనారాయణ మాత్రం తనకు బిజినెస్ మాత్రమే కావాలని అనేరకంగా అనిపిస్తున్నారు. రాజకీయం కన్నా ఆయనకు వ్యాపారమే కలసి వచ్చి ఉండవచ్చు.

# 40ఏళ్లు దాటిన మగవారు ఈ సమస్యలను నిర్లక్ష్యం చేయకూడదు..లేదంటే ప్రాణాలను పణంగా పెట్టాల్సివస్తుంది...



'ఆరోగ్య రహిత జీవితం అపరిమిత సంపద' అనే మాట ఒక్కటే మనిషికి ఆరోగ్యం ఎంత ముఖ్యమో తెలియజేస్తుంది. కాబట్టి వ్యాధి లేకుండా జీవించాలంటే మనల్ని మనం పూర్తిగా చూసుకోవాలి. కానీ వయసు పెరిగే కొద్దీ శరీరంలో ఇన్ఫెక్షన్లతో పోరాడి నొప్పిని తగ్గించే శక్తి తగ్గిపోతుంది. ఆరోగ్యాన్ని సకాలంలో నిర్వహించకపోతే, శారీరక ఆరోగ్యం క్షీణించిన లక్షణాలు బయటపడతాయి. కాబట్టి ఆరోగ్యకరమైన ఆహారం మరియు క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం వల్ల వృద్ధాప్య సంకేతాలను తగ్గించవచ్చు.వృద్ధాప్యం ఒక సహజ దృగ్విషయం. దీన్ని ఎవరూ ఆపలేరు. అయితే, కొన్ని చర్యలు తీసుకోవడం ద్వారా, మీరు మీ శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచుకోవచ్చు. 30 ఏళ్ల వయస్సులో శరీరం యవ్వనంగా కనిపిస్తుంది. కానీ 40 ఏళ్ల వయస్సులో మాత్రమే శరీరంలో మార్పులు మొదలవుతాయి. ముఖ్యంగా 40 ఏళ్ల వయసులో పురుషుల్లో కింది లక్షణాలు కనిపిస్తే నిర్లక్ష్యం చేయకూడదు. ఆ లక్షణాలు ఏమిటో ఇప్పుడు చూద్దాం.ఆకస్మిక ఊబకాయం మరియు బరువు తగ్గడం40 ఏళ్ల తర్వాత అకస్మాత్తుగా బరువు పెరగడం లేదా తగ్గడం జరిగితే, దానికి కారణమేమిటో మనకు ఖచ్చితంగా తెలియదు. ఈ సందర్భంలో, మీరు వెంటనే వైద్యుడిని సంప్రదించాలి. ఉదాహరణకు, మధుమేహం బరువు తగ్గడానికి దారితీస్తుంది. ఇది కాకుండా, కొలెస్ట్రాల్ మరియు అనారోగ్య కొవ్వులు కూడా అకస్మాత్తుగా బరువు పెరగడానికి దారితీస్తాయి. కాబట్టి 40 ఏళ్లు నిండితే మధుమేహం, కొలెస్ట్రాల్‌ని ఎప్పటికప్పుడు చెక్ చేసుకోవాలి. మీ శరీరం ఇలా కనిపిస్తే మీరు అస్సలు సరైన ఆకృతిలో లేరని అర్థం...!జనివలీజూవఇబివట ాతిణనిబ: మీ శరీరం ఇలా కనిపిస్తే మీరు అస్సలు సరైన ఆకృతిలో లేరని అర్థం...!గుండెల్లో మంట కొన్నిసార్లు గుండెల్లో మంట తప్పుడు ఆహారాలు లేదా జీర్ణ సమస్యల వల్ల సంభవించవచ్చు. అయితే, ఒక వ్యక్తికి తరచుగా గుండెల్లో మంట ఉన్నప్పుడు, అది తక్షణ శ్రద్ధ అవసరం అని అర్థం. ఎందుకంటే బలహీనమైన గుండె వల్ల కూడా గుండెల్లో మంట వస్తుంది.పిల్లల్లో ఇలాంటి ప్రవర్తన కనిపిస్తే తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండండి!చిజీతీనితినిణ బతిణనిబ : పిల్లల్లో ఇలాంటి ప్రవర్తన కనిపిస్తే తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండండి!తరచుగా తలనొప్పి మీకు తరచుగా తలనొప్పి ఉంటే, మీరు వెంటనే వైద్యుడిని చూడాలి. ఎందుకంటే వయసు పెరిగే కొద్దీ శరీరంలో అనేక మార్పులు వస్తాయి. కాబట్టి ఏదైనా తీవ్రమైన వ్యాధుల ప్రమాదాన్ని నివారించడానికి, నిపుణుల సలహా తీసుకోవడం అత్యవసరం.మీకు తరచుగా తలనొప్పి వస్తోందా? ఎందుకో తెలియదా? అయితే దీనికి ఒకే ఒక కారణం ఉండాలి...మీకు తరచుగా తలనొప్పి వస్తోందా? ఎందుకో తెలియదా? అయితే దీనికి ఒకే ఒక కారణం ఉండాలి...కీళ్ళ నొప్పి కీళ్ల నొప్పులు అంటే శరీరం రోజురోజుకూ బలహీనపడుతోంది. ఈ సమస్య తీవ్రం కాకుండా ఉండాలంటే సకాలంలో వైద్యులను సంప్రదించి చికిత్స తీసుకోవడం తప్పనిసరి.తరచుగా మూత్ర విసర్జన మూత్ర విసర్జన చేయడం మంచిది. కానీ మీ మూత్రాన్ని నియంత్రించడంలో మీకు సమస్య ఉంటే మరియు రోజుకు చాలాసార్లు బాత్రూమ్‌కు వెళుతుంటే, ఇది ముఖ్యమైన హెచ్చరిక సంకేతం. అటువంటి పరిస్థితిలో, ఆలస్యం చేయకుండా వైద్యుడిని సంప్రదించాలి.వెన్నునొప్పిమెడ నుంచి నడుము వరకు విపరీతమైన నొప్పిని అనుభవిస్తే వెన్ను ఎముకలు బలహీనంగా ఉన్నాయని అర్థం. వెన్నెముక మానవ శరీరంలో చాలా ముఖ్యమైన భాగం. కాబట్టి మీరు చాలా కాలం పాటు ఈ రకమైన నొప్పిని అనుభవిస్తే, ముఖ్యంగా 40 ఏళ్ల తర్వాత, నిర్లక్ష్యం చేయకండి మరియు వెంటనే వైద్యుడిని సంప్రదించండి.



# సాధారణ మరణం అంటే ఏంటి? వృద్ధాప్యంలో శరీరంలో జరిగే మార్పులు ఏంటో తెలుసుకోండి




: వృద్ధులు ప్రాణాలు కోల్పోయినప్పుడు.. వృద్ధాప్యంతో లేదా సహజ కారణాలతో చనిపోయినట్లు చాలా మంది చెబుతారు. వైద్య శాస్త్రం ప్రకారం వృద్ధాప్యంతో చనిపోవడం అనేది నిజం కాదు. మరణానికి వేరే ఇతర కారణాలు ఉంటాయి. వృద్ధాప్యంతో చనిపోవడం అంటే ఎవరైనా వృద్ధాప్యంతో సంబంధం ఉన్న అనారోగ్యంతో సహజంగా మరణించారని అర్థం. ఒక వ్యక్తి చనిపోయినప్పుడు అతడు ఎలా మరణించాడన్న విషయాల్లో మరణ ధ్రువీకరణ పత్రాల్లో పేర్కొనవలసి ఉంటుంది. ఏ కారణం వల్ల ఆ వ్యక్తి ప్రాణాలు కోల్పోయాడో కచ్చితంగా నమోదు చేయాలి. కాబట్టి, కొన్నిసార్లు ఒక వృద్ధ వ్యక్తి శాంతియుతంగా చనిపోయినప్పుడు.. వృద్ధాప్య కారణాల వల్ల చనిపోయారని అంటారు. కానీ ఆ సమయంలో ఆ వ్యక్తిలో వచ్చిన అనారోగ్య కారణాల వల్ల చనిపోయి ఉంటారు. శరీర వ్యవస్థలలో క్షీణత వయస్సు పెరిగే కొద్దీ, శరీరం దెబ్బతినడం, కణాలు తమను తాము మరమ్మత్తు చేయకపోవడం, రోగనిరోధక వ్యవస్థ బలహీనపడటం వంటి అనేక రకాల వైద్య సమస్యలతో బాధపడే అవకాశం పెరుగుతుంది. ఈ వైద్య సమస్యలలో గుండె సమస్యలు, రక్తపోటు లేదా పార్కిన్సన్స్ వ్యాధి లేదా అల్జీమర్స్ వంటి న్యూరోడెజెనరేటివ్ వ్యాధులు ఉండవచ్చు.ఈ పరిస్థితులు శరీరంలోని మెదడు పనితీరు మరియు చలనశీలత వంటి ముఖ్యమైన వ్యవస్థలపై ప్రభావం చూపుతాయి. అల్జీమర్స్ వ్యాధి ఉన్న వ్యక్తి నమలడం లేదా మ్రింగడంలో ఇబ్బంది పడతారు. చాలా మంది వృద్ధులు నిద్రలో నిశ్శబ్దంగా చనిపోవడానికి కారణం.. వారు మ్రింగడం వ్యవస్థలు పనిచేయకపోవడమే. వారు ఆహారం, ద్రవం, లాలాజలం వారి ఊపిరితిత్తులలోకి పీల్చడం, వారు న్యుమోనియా బారిన పడి చనిపోతారని వైద్యులు చెబుతున్నారు. వృద్ధాప్యంలో వచ్చే వ్యాధుల వల్ల వారికి వారి శరీరంపై అదుపు ఉండదు. సపోర్ట్ లేకపోతే పడిపోవడం, గాయలవ్వడం జరుగుతుంది. గాయాలైన వారు ఆస్పత్రిలో చేరే అవకాశం ఎక్కువగా ఉంటుంది. అక్కడ వారు ఇన్ఫెక్షన్ల ప్రమాదంలో ఉన్నట్లయితే వారు ఇకపై పోరాడలేరు. మరణ ధృవీకరణ పత్రంలో ఏంరాస్తారు? వృద్ధాప్యం ఎవరి మృతికి కారణం కాదు. ఇది వయస్సుతో కూడుకున్న పరిస్థితుల నుండి ఉత్పన్నమయ్యే సంక్లిష్టతలను పెంచే సంభావ్యత. వృద్ధులలో మరణానికి ఖచ్చితమైన కారణాన్ని తెలుసుకోవడం చాలా కష్టం. ఎందుకంటే వారు వివిధ మరియు సూక్ష్మ మార్గాల్లో పరస్పర చర్య చేసే అతివ్యాప్తి చెందుతున్న పరిస్థితులను కలిగి ఉండవచ్చు. యువకులు, ఆరోగ్యవంతమైన రోగులతో పోలిస్తే, వృద్ధులలో నిర్దిష్ట కారణాన్ని వెలికితీసే ఇన్వాసివ్ పరీక్షలను వైద్యులు నిర్వహించే అవకాశం తక్కువ. చాలా సందర్భాలలో, డెత్ సర్టిఫికేట్ మరణం యొక్క నిర్దిష్ట లేదా పోస్ట్-మార్టం నిరూపితమైన కారణం లేకుండానే మరణానికి ఎక్కువగా కారణం ఏమిటో చెబుతుంది. ప్రతి మరణ ధృవీకరణ పత్రంలో.. ఆ వ్యక్తి ఎలా చనిపోయాడో కచ్చితమైన కారణం తెలియకపోయినా.. వారు సాధారణంగా గుండెపోటు, కార్డియాక్ అరెస్ట్ అని చెబుతారు. వృద్ధాశ్రమంలో ఉన్న వృద్ధులైతే వారు సాధారణంగా న్యుమోనియా అని రాస్తారు. వయస్సు ఎందుకు వస్తుంది? ఆరోగ్యకరమైన ఆహారం, వ్యాయామం మనల్ని యవ్వనంగా ఉండటానికి సహాయపడతాయి. కానీ ఎంత మంచి ఆహారం తీసుకున్నా.. రోజూ క్రమం తప్పకుండా వ్యాయామం చేసినా.. వృద్ధాప్యం రావడాన్ని మాత్రం పూర్తిగా ఆపలేము. మన జన్యువులలో ఏదో ఒకటి - జీవ గడియారం - ఇది మనల్ని వృద్ధాప్యం వైపు నడిపించేలా చేస్తుంది. మరొకటి ఏమిటంటే, కాలక్రమేణా, మన శరీరం మరియు ఆజెం దెబ్బతింటుంది. దీనికి కీలకం సెల్యులార్ సెనెసెన్స్ ఆలోచన - ఇది జీవసంబంధమైన దృగ్విషయం, దీనిలో కణాలు విభజన ఆగిపోతాయి. వృద్ధాప్యంలో కణజాలం తమ సామర్థ్యాన్ని కోల్పోతుంది. ఏదైన గాయం తగిలినప్పుడు అక్కడ కణజాలం రెట్టింపు అయి తిరిగి సాధారణ స్థితికి తీసుకువస్తుంది. కానీ వృద్ధుల్లో అలా జరగదు. సెనెసెంట్ కణాలు శరీరంలో దీర్ఘకాలిక మంటను ప్రోత్సహించే పదార్థాలను విడుదల చేస్తాయి. ఒక వ్యక్తి యొక్క క్యాన్సర్ ప్రమాదాన్ని మరియు ఆర్థరైటిస్ వంటి ఇతర పరిస్థితులను పెంచుతాయి. వృద్ధాప్య ప్రక్రియను మనం ఆపగలమా? వృద్ధాప్య ప్రక్రియను నిరోధించే మార్గాలను అన్వేషించడంలో ప్రపంచవ్యాప్తంగా చాలా పరిశోధనలు జరుగుతున్నాయి. విభజనను ఆపే స్థాయికి చేరుకున్న కణాలను నాశనం చేసే మందులపై పరిశోధకులు ప్రత్యేక దృష్టి సారించారు. ఒక అధ్యయనంలో, శాస్త్రవేత్తలు వారి శరీరాల నుండి ఈ సెనెసెంట్ కణాలను క్రమంగా తొలగించడం ద్వారా ఎలుకల జీవితాలను పొడిగించారు. మెట్‌ఫార్మిన్ ఔషధం చుట్టూ ఆసక్తి ఉన్న మరొక ప్రాంతం, దశాబ్దాలుగా టైప్ 2 డయాబెటిస్‌కు చికిత్స చేయడానికి ఉపయోగించబడింది మరియు జంతువులను ఆరోగ్యంగా ఉంచడానికి మరియు వాటి జీవితాన్ని పొడిగించడానికి చూపబడింది. ౦౦ఇ (ట్రీటింగ్ ఏజింగ్ విత్ మెట్‌ఫార్మిన్) అనే క్లినికల్ ట్రయల్ ప్రస్తుతం మెట్‌ఫార్మిన్ మానవులలో ఇదే విధంగా పనిచేస్తుందో లేదో పరీక్షిస్తోంది. ఇలా ఉండకపోతే ఎలా? మనం వృద్ధాప్యాన్ని అనుభవించి, దాని నుండి బయటపడితే - లేదా అస్సలు వయస్సు రాకపోతే? అనే ప్రశ్న తలెత్తవచ్చు. అయితే కొన్ని జంతువులు అదే పని చేస్తాయి. 46 వేర్వేరు జాతుల మరణాల రేటును పోల్చి 2014లో జరిపిన ఒక అధ్యయనం కొన్ని జీవులకు వయసు పెరగదని కనుగొంది. వాటి మరణాల రేటు అవి పుట్టినప్పటి నుండి అవి చనిపోయే వరకు స్థిరంగా ఉంటాయి. మరికొన్ని జంతువులు వృద్ధాప్య కాలంలోకి ప్రవేశిస్తాయి. ఆపై తిరిగి సాధారణ వయస్సుకు వచ్చి తమ జీవితాలని కొనసాగిస్తాయి.

# ఇంట్లో తయారుచేసిన ఈ ఫేస్ మాస్క్ చర్మాన్ని క్లియర్ చేస్తుంది




అందం సంరక్షణ విషయంలో అపరిశుభ్రమైన ముఖం ఎప్పుడూ సవాలుగా ఉంటుంది. ధూళి మరియు దుమ్ముతో నిండిన పరిస్థితులకు పరిష్కారాలను కనుగొనడానికి ప్రయత్నిస్తున్నప్పుడు ఇది తరచుగా చర్మాన్ని బాధిస్తుంది. అయితే చర్మ ఆరోగ్యానికి, బలానికి కొన్ని హోం రెమెడీస్ ఉన్నాయి. ఈ ఫేస్ మాస్క్ చర్మానికి చాలా ప్రయోజనాలను అందిస్తుంది. అనేక చర్మ రుగ్మతలకు హోం రెమెడీస్ బెస్ట్. ఎందుకంటే ఇతరులు తరచుగా దుష్ప్రభావాలను కలిగి ఉంటారు. అటువంటి పరిస్థితులలో మనం దీన్ని వదిలించుకోవడానికి మరియు చర్మాన్ని క్లియర్‌గా ఉంచడానికి ఇంట్లోనే కొన్నింటిని ప్రయత్నించవచ్చు. ఇది అన్ని చర్మ సమస్యలను పరిష్కరించడంలో సహాయపడుతుంది. రైస్ ఫేస్‌ప్యాక్ అనేది ఎప్పుడైనా ఇంట్లో సులభంగా తయారుచేసుకోగల స్కిన్ కేర్ ఫేస్‌ప్యాక్. వారి డల్ స్కిన్ ఎక్స్‌ఫోలియేట్ మరియు పునరుజ్జీవనం కోసం కొత్త మార్గాలను అన్వేషించే వారికి రైస్ ఫేస్‌ప్యాక్ ఒక గొప్ప ఎంపిక. ఇది మీ చర్మానికి ఎలా ఉపయోగపడుతుందో చూద్దాం. సహజసిద్ధమైన పదార్థాలన్నింటినీ ఉపయోగించి ఇంట్లోనే ఎఫెక్టివ్ ఎక్స్‌ఫోలియేటింగ్ రైస్ ఫేస్ ప్యాక్‌ను ఎలా తయారు చేసుకోవాలో చూద్దాం. దాని కోసం మనం ఏమి శ్రద్ధ వహించాలి? కావాల్సిన వస్తువులు ఏంటో చూద్దాం. అవసరమైన పదార్థాలు డిమాండ్‌లో బియ్యం ముందు వరుసలో ఉన్నాయి. బియ్యం పిండి, నిమ్మకాయ, తేనె మరియు గ్రీన్ టీతో మంచి ఫేస్ ప్యాక్ తయారు చేసుకోవచ్చు. మరి అందుకు ఏమేమి కావాలి మరియు ఎలా ప్రిపేర్ చేయాలో ఇక్కడ చూద్దాం. మీరు మీ చర్మాన్ని జాగ్రత్తగా చూసుకోవడానికి సిద్ధంగా ఉన్నారా? మరి ఈ ఫేస్ ప్యాక్ ఎలా చేయాలో చూద్దాం. ప్రెగ్నెన్సీ స్ట్రెచ్ మార్క్స్ పోగొట్టే హోం రెమెడీస్ స్టెప్ 1: సుమారు 2 టేబుల్ స్పూన్ల పచ్చి బియ్యాన్ని తీసుకుని బ్లెండర్ లేదా మిక్సర్ జార్ లో వేసి రుబ్బుకోవాలి. మెత్తగా రుబ్బుకోవాల్సిన అవసరం లేదు, రఫ్ గా అయినా ఉండొచ్చు. బియ్యం పొడి మీ చర్మాన్ని శుభ్రపరచడానికి ఒక గొప్ప సహజ మార్గం. రైస్ ఫేస్ మాస్క్ మీ చర్మాన్ని సున్నితంగా ఎక్స్‌ఫోలియేట్ చేస్తుంది, తేమను అందిస్తుంది మరియు మీ చర్మం యొక్క సహజ టోన్‌ను పునరుద్ధరించడంలో సహాయపడుతుంది. మీరు గుడ్లు తినడం మానేస్తే మీ శరీరంలో ఏం జరుగుతుందో తెలుసా? స్టెప్ 2: ఆ తర్వాత బియ్యం పొడిలో ఒక టీస్పూన్ నిమ్మరసం కలపండి. నిమ్మకాయలో విటమిన్ సి పుష్కలంగా ఉంటుంది, ఇది స్కిన్ టోన్ మెరుగుపరచడానికి మరియు చర్మాన్ని కాంతివంతంగా మార్చడానికి సహాయపడుతుంది. విటమిన్ సి కూడా సమర్థవంతమైన యాంటీఆక్సిడెంట్‌గా పనిచేస్తుంది, ఫ్రీ రాడికల్స్ నుండి చర్మాన్ని రక్షిస్తుంది. ఇది కొల్లాజెన్ ఉత్పత్తిని పెంచుతుంది. ఓఎబిస్త్రబ జీనిట ఈజీఇబిబ : హస్తప్రయోగం గురించి మగవారికి ఉండే అపోహల్లో నిజమెంతో తెలుసా? స్టెప్ 3: ఆ తరువాత, ఈ మిశ్రమానికి ఒక టీస్పూన్ తేనె కలపండి. చర్మానికి తేనె వల్ల కలిగే ప్రయోజనాలు అందరికీ తెలిసిందే. ఇది బ్యాక్టీరియా పెరుగుదలను నిరోధించే ఆమ్ల లక్షణాలతో అధిక చక్కెర కంటెంట్‌ను కలిగి ఉంటుంది. అందువల్ల, ఇది ఎలాంటి చర్మ ఇన్ఫెక్షన్‌ను నివారించడానికి క్రిమినాశక మందుగా పనిచేస్తుంది. స్టెప్ 4: ఈ మిశ్రమానికి అర టేబుల్ స్పూన్ గ్రీన్ టీ వాటర్ కలపండి. అప్పుడు ఒక స్పూన్ తో కలపాలి. ఫేస్‌ప్యాక్ యొక్క స్థిరత్వం చాలా మందంగా లేదా ద్రవంగా ఉండకూడదు. సులభమైన అప్లికేషన్ కోసం దీనికి సెమీ మందపాటి అనుగుణ్యత అవసరం. ఇవి మొదట చేయవలసినవి. స్టెప్ : 5 ఫేస్ ప్యాక్‌ను పూర్తిగా మిక్స్ చేసిన తర్వాత, మీరు దానిని మీ ముఖానికి అప్లై చేయడం ప్రారంభించవచ్చు. దాని కోసం, మీ ముఖం కడుక్కొని పొడిగా ఉండేలా చూసుకోండి. పొడి మరియు శుభ్రమైన చర్మంపై ప్యాక్ వేయడం ఉత్తమం. మీ వేళ్లతో లేదా ఫ్లాట్ ఫేస్ ప్యాక్ బ్రష్‌తో ఫేస్ ప్యాక్‌ను అప్లై చేయండి. బియ్యం ఆకృతిలో కొన్ని గింజలు ఉన్నందున, అప్లై చేసే సమయంలో ఫేస్ ప్యాక్ కొంత చీకాకు కలిగించవచ్చు. ఇదే ఈ ప్యాక్ ప్రత్యేకత. గుర్తించడానికి రెగ్యులర్ వాడకంతో, మీ చర్మం మృదువుగా మారుతుంది. ఇది కూడా మృదువైన మరియు శుభ్రంగా అనిపిస్తుంది. ఇది మీ చర్మం నుండి చనిపోయిన చర్మం లేదా చనిపోయిన చర్మ కణాలను ఎక్స్‌ఫోలియేట్ చేస్తుంది. ఈ ఫేస్ ప్యాక్ మీ చర్మానికి 100% సురక్షితం. ఇతరత్రా ఎలాంటి సైడ్ ఎఫెక్ట్స్ ఉండవు అనేది నిజం. ఇది చర్మ సంరక్షణ విషయంలో చాలా గొప్ప ప్రయోజనాలను కలిగి ఉందనేది నిజం. ఏ కారణం చేతనైనా ఈ ఫేస్ ప్యాక్ ఉపయోగించిన వారికి నిరాశ తప్పదనేది నిజం.



# మీకు తరచుగా తలనొప్పి వస్తోందా? ఎందుకో తెలియదా? అయితే దీనికి ఒకే ఒక కారణం ఉండాలి...

వెర్టిగో అనేది అస్థిర స్థితి, మూర్ఛ మరియు బలహీనత భావనతో కూడి ఉంటుంది. కొంతమందికి తల తిరగడంతో పాటు వికారం కూడా రావచ్చు. తల తిరగడం ఒక వ్యాధి కాదు. నిజానికి, ఇది వివిధ శారీరక రుగ్మతల లక్షణం. మీకు మైకము అనిపిస్తే, దాని గురించి చింతించకండి. దీని వల్ల ప్రాణాలకు ఎలాంటి ప్రమాదం ఉండదు. మరియు అప్పుడప్పుడు తల తిరగడం గురించి ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. అయినప్పటికీ, తరచుగా మరియు పునరావృతమయ్యే తీవ్రమైన మరియు వివరించలేని మైకము అనిపిస్తే వెంటనే వైద్యుడిని చూడాలి.వెర్టిగో అనేది అనేక ఆరోగ్య సమస్యల లక్షణం కాబట్టి, ఒక వ్యక్తి వెర్టిగో మరియు ఇతర లక్షణాలను ఎదుర్కొన్నప్పుడు దాని కారణాన్ని తెలుసుకోవడం సులభం.మైకము కారణాలు ఒక వ్యక్తిలో వెర్టిగోకు అనేక కారణాలు ఉన్నాయి, వీటిలో లోపలి చెవిలో ఆటంకాలు, చలన అనారోగ్యం మరియు ఔషధాల ప్రభావాలు ఉన్నాయి. మరియు మైకము తరచుగా పేలవమైన ప్రసరణ, అంటువ్యాధులు లేదా గాయాలు వంటి ఆరోగ్య సమస్యలను సూచిస్తుంది. ఇప్పుడు తక్షణ వైద్య సహాయం అవసరమయ్యే నాలుగు మైకము కారణాలను చూద్దాం.మెనియర్స్ వ్యాధిఈ వ్యాధి లోపలి చెవిలో అదనపు ద్రవం పేరుకుపోతుంది. ఈ సమస్య ఉన్నప్పుడు, చాలా గంటలు మైకము అనుభవించే అవకాశం ఉంది. మరియు ఈ సమస్యతో, వినికిడి లోపం, చెవులలో రింగింగ్ మరియు చెవి అడ్డుపడటం వంటి ఇతర లక్షణాలు కూడా అనుభవించవచ్చు.రక్త ప్రసరణ సరిగా లేకపోవడంకార్డియోమయోపతి, మయోకార్డియల్ ఇన్ఫార్క్షన్, కార్డియాక్ అరిథ్మియా మరియు తాత్కాలిక ఇస్కీమిక్ అటాక్ వంటి పరిస్థితులు మైకము కలిగించవచ్చు. ఇది మెదడు లేదా లోపలి చెవికి తగినంత రక్త ప్రసరణ కారణంగా కావచ్చు.నాడీ సంబంధిత రుగ్మతలు పార్కిన్సన్స్ వ్యాధి మరియు మల్టిపుల్ స్క్లెరోసిస్ వంటి నరాల సంబంధిత వ్యాధులు ఉన్న వ్యక్తులు ఎల్లప్పుడూ అస్థిరంగా ఉండవచ్చు లేదా చాలా పొరపాట్లు చేయవచ్చు. కాబట్టి మీకు తరచుగా తలతిరగడం వస్తుంటే నిర్లక్ష్యం చేయకుండా వెంటనే వైద్యులను సంప్రదించాలి.రక్తహీనత లేదా తక్కువ ఇనుము స్థాయిలుఐరన్ లోపం అనీమియా యొక్క లక్షణాలలో మైకము లేదా తల తిరగడం ఒకటి. ఈ సమస్య ఉన్నవారు తలతిరగడం, అలసట, బలహీనత మరియు చర్మం పాలిపోవడం వంటివి ఎదుర్కొంటారు.



# ఆడపడుచు, మామ అడ్డుపడినా! జడేజా భార్య రివాబా బ్యాగ్రౌండ్ మామూలుగా లేదు! జడ్డూ దంపతుల సంపాదన తెలిస్తే షాక్!





ఆసియా కప్-2022 సందర్భంగా గాయపడ్డ జడ్డూ పునరాగమనంలో అదరగొట్టాడు. ముఖ్యంగా స్వదేశంలో ఆస్ట్రేలియా బోర్డర్- గావస్కర్ ట్రోఫీ-2023 టెస్టు సిరీస్‌లో దుమ్మురేపాడు. అద్భుత ప్రదర్శనతో.. మరో స్పిన్ ఆల్‌రౌండర్ రవిచంద్రన్ అశ్విన్‌తో కలిసి ప్లేయర్ ఆఫ్ ది సిరీస్ అవార్డు అందుకున్నాడు.ఇక ఐపీఎల్-2023లో చెన్నై సూపర్ కింగ్స్‌ను చాంపియన్‌గా నిలపడంలోనూ జడేజా కీలక పాత్ర పోషించాడు. అహ్మదాబాద్ వేదికగా గుజరాత్ టైటాన్స్‌తో ఫైనల్లో బౌండరీ బాది జట్టును విజయతీరాలకు చేర్చి.. సొంతగడ్డపై సత్తా చాటాడు.కాగా ఈ గెలుపుతో మహేంద్ర సింగ్ ధోని సారథ్యంలోని చెన్నై ఐదోసారి చాంపియన్‌గా నిలవగా ఆటగాళ్ల సంబరాలు అంబరాన్నంటాయి. ముఖ్యంగా జడ్డూను ధోని పైకెత్తి సెలబ్రేట్ చేసుకోవడం, ఆ తర్వాతజడ్డూ భార్య రివాబా భర్త కాళ్లకు నమస్కరించి అతడిని ఆత్మీయంగా హత్తుకోవడంహైలైట్‌గా నిలిచాయి.సంప్రదాయ చీరకట్టుతో.. చిరునవ్వు నిండిన మోముతో నిండైన రూపంతో కనిపించిన రివాబా భర్త ఆశీర్వాదం తీసుకోవడం అభిమానులకు కన్నులపండుగ చేసింది. ఇంతకీ జడ్డూ భార్య రివాబా గురించి మీకు తెలుసా? ఆమె బ్యాగ్రౌండ్, ప్రొఫెషన్, నికర ఆస్తి.. తదితర ఆసక్తికర విషయాలు తెలుసుకుందాం!రాజ్‌కోట్ అమ్మాయిరివాబా సింగ్ సోలంకి 1990, నవంబరు 2న గుజరాత్‌లోని రాజ్‌కోట్‌లో జన్మించింది. ఆమె తండ్రి హర్దేవ్ సింగ్ సోలంకి వ్యాపారవేత్త. తల్లి ప్రఫుల్లాబా సోలంకి భారత రైల్వేస్‌లో ఉద్యోగిని.రాజ్‌కోట్‌లోని ఆత్మీయ యూనివర్సిటీలో రివాబా మెకానికల్ ఇంజనీరింగ్‌లో గ్రాడ్యుయేషన్ పూర్తి చేసింది.అలా పరిచయమైజడేజా సోదరి నైనాబాకు రివాబా స్నేహితురాలు. ఓ పార్టీలో నైనా.. రివాబాను జడేజాకు పరిచయం చేసింది. ఈ క్రమంలో ప్రేమలో పడ్డ జడ్డూ- రివాబాల నిశ్చితార్థం 2016 ఫిబ్రవరి 5న జరిగింది.జడేజాకు చెందిన రెస్టారెంట్‌లో బంధువుల సమక్షంలో ఇద్దరూ ఉంగరాలు మార్చుకున్నారు. అదే ఏడాది ఏప్రిల్ 17న వివాహ బంధంలో అడుగుపెట్టారు. వీరికి 2017లో కూతురు జన్మించింది.ఆడపడుచు, మామ వ్యతిరేక ప్రచారం చేసినారాజకీయాల మీద ఉన్న ఆసక్తితో రివాబా బీజేపీలో చేరింది. భర్త ప్రోత్సాహంతో అంచెలంచెలుగా ఎదిగి ఎమ్మెల్యే టికెట్ సంపాదించారు. ఈ క్రమంలో గతేడాది డిసెంబరులో జామ్‌నగర్ నుంచి పోటీ చేసి ఘన విజయం సాధించింది.కాంగ్రెస్ పార్టీకి చెందిన ఆడపడుచు నైనాబా, మామ అనిరుద్ సింగ్ తనకు వ్యతిరేకంగా ప్రచారం చేసినా వారిని పన్నెత్తి మాట కూడా అనలేదు. భర్త జడేజా అండగా నిలవడంతో ఇంటి పోరును జయించి ఎమ్మెల్యేగా ఎన్నికైంది.ఆరెం నివేదిక ప్రకారం.. రివాబా సోలంకి జడేజా చరాస్తుల విలువ 64.3 కోట్ల రూపాయలు. సొంతంగా ఆమె 57.60 లక్షల విలువైన ఆస్తులు కలిగి ఉంది.ఇక గతేడాది బీసీసీఐ సెంట్రల్ కాంట్రాక్ట్‌లో ఏ గ్రేడ్‌లో ఉన్న జడ్డూకు ఈ ఏడాది ప్రమోషన్ లభించిన విషయం తెలిసిందే. ప్రస్తుతం ఏ ప్లస్ గ్రేడ్‌లో ఉన్న అతడికి బీసీసీఐ ఏడాదికి రూ. 7 కోట్లు చెల్లిస్తుంది.కాగా జడేజాకు గుజరాత్‌లో పలు రెస్టారెంట్లు కూడా ఉన్నాయి. ఇక ఐపీఎల్‌లో చెన్నై సూపర్ కింగ్స్ ప్రధాన ఆటగాడిగా ఉన్న జడ్డూ ఏటా 16 కోట్లు ఆర్జిస్తున్నాడు. ఈ నేపథ్యంలో భారత స్పిన్ ఆల్‌రౌండర్ రవీంద్ర జడేజా ఆస్తి రూ. 120 కోట్లుగా పలు నివేదికలు అంచనా వేశాయి.ఆరు ఇండ్లుజడేజా- రివాబా దంపతులకు రాజ్‌కోట్, అహ్మదాబాద్, జామ్‌నగర్‌లో కలిపి ఆరు ఇండ్లు ఉన్నాయి.

# 2023 ఆనంద్ ... ఆనంద్: మహీంద్ర ట్వీట్ వైరల్



హైదరాబాద్: టెక్ మహీంద్రా గ్లోబల్ చెస్ లీగ్ 2023 1వ ఎడిషన్ షురూ అయింది. ఈ సందర్భంగా పద్మభూషణ్ అవార్డు గ్రహీత, మహీంద్రా గ్రూప్ చైర్మన్, ఆనంద్ మహీంద్రా అరుదైన ఫోటోలను ట్వీపుల్‌తో షేర్ చేశారు.ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న గ్లోబల్ చెస్ లీగ్ 2023 జూన్ 22న దుబాయ్‌లోగురువారం ప్రారంభమైంది. ప్రపంచంలోని అత్యుత్తమ చెస్ క్రీడాకారులందరూ ఇక్కడికి చేరారు.లీగ్ తొలి మ్యాచ్‌లో త్రివేణి కాంటినెంటల్ కింగ్స్ , అప్‌గ్రేడ్ ముంబా మాస్టర్స్ తలపడతాయి.ఆనంద్ మూ ఆనంద్ గేమ్‌లో ఎవరు గెలుస్తారో గెస్ చేయండి.. కానీ గిఫ్ట్ ఏమీ ఉండదు. అయితే ఈ సందర్భం ఏంటో, తన క్లాసికల్ ఓపెనింగ్ ఏంటో చెప్పిన తొలి వ్యక్తిని మాత్రం కచ్చితంగా అభినందిస్తా అంటూ విజేత ఎవరో చెప్పకనే చెబుతూ చమత్కరించారు. 5 సార్లు ప్రపంచ ఛాంపియన్ విశ్వనాథన్ ఆనంద్‌తో చెస్ గేమ్ ఆడాటం విశేషంగా నిలిచింది. ఇదే విషయాన్ని ట్వీట్ చేస్తూ. చెస్ బేస్ ఇండియా ఈ లీగ్‌కు ఆరంభానికి సంబంధించిన ఫోటోలను ట్విటర్ హ్యాండిల్‌లో పోస్ట్ చేసింది. ఆనంద్ వెర్సస్ ఆనంద్ అంటూ ట్వీట్ చేసింది.కాగా ప్రపంచ చదరంగంలో భారతదేశానికి వన్నెతెచ్చిన క్రీడాకారుడు విశ్వనాథన్ ఆనంద్ అనడంలో ఎలాంటి సందేహంలేదు. రికార్డు విజయాలతో ఎంతోమందికి ప్రేరణగా నిలిచాడు. పిన్న ప్రాయంలోనే చెస్ క్రీడలో నైపుణ్యం సంపాదించి 14వ ఏటనే సబ్-జూనియర్ జాతీయ చెస్ చాంపియన్ షిప్ సాధించాడు. 2000లో తొలి సారిగా ఇండియాకు చెస్ ప్రపంచ చాంపియన్ షిప్ సాధించి పెట్టిన రికార్డును క్రీడా ప్రేమికులెవరూ మర్చిపోరు. చదరంగంలో చేసిన సేవలకు 5 సార్లు ప్రపంచ ఛాంపియన్ ఆనంద్‌ను భారత ప్రభుత్వం పద్మశ్రీ, పద్మభూషణ్ లాంటి అవార్డులతో ఘనంతా సత్కరించింది.

# నీ ప్రతాపం బౌలింగ్‌లో చూపించు.. ఇంగ్లాండ్ పేసర్‌కు రికీ పాంటింగ్ కౌంటర్

యాషెస్ తొలి టెస్టులో ఇంగ్లాండ్‌పై ఆస్ట్రేలియా విజయం సాధించింది. అయితే, చివరి రోజు ఆసీస్ బ్యాటర్ ఉస్మాన్ ఖవాజాను ఉద్దేశించి ఇంగ్లాండ్ పేసర్ స్లెడ్జింగ్ చేసిన వీడియో నెట్టింట వైరల్‌గా మారింది.మరో పేసర్ జేమ్స్ అండర్సన్ సహచరుడిని తీసుకుని పక్కకు వెళ్లాల్సి వచ్చింది. ఈ క్రమంలో మ్యాచ్ ముగిసిన తర్వాత రాబిన్‌సన్ మాట్లాడుతూ.. గతంలో తమ జట్టుపైనా రికీ పాంటింగ్ సహా ఇతర ఆసీస్ ఆటగాళ్లు ఇలానే స్లెడ్జింగ్‌కు పాల్పడ్డారని పేర్కొన్నాడు. ఆ వ్యాఖ్యలపై తాజాగా రికీ పాంటింగ్ స్పందించాడు. రాబిన్‌సన్ చేసిన వ్యాఖ్యలు సరైనవి కాదని, అనవసరంగా తన పేరును మధ్య లాగకుండా ఉండాల్సిందని అభిప్రాయపడ్డాడు."రాబిన్‌సన్ మాట్లాడిన తీరు సరికాదు. అలాంటి వ్యాఖ్యలు చేసిన తర్వాత నేను కూడా ఒకటి చెప్పాలనుకుంటున్నా. ఆసీస్‌తో ఇలాంటి ఇంగ్లాండ్ జట్టు ఆడలేదు. నాణ్యమైన ఆసీస్ జట్టుతో యాషెస్ క్రికెట్ అంటే ఏంటో వేగంగా అర్థం చేసుకోవాలి. గతవారమే ఓలీ రాబిన్‌సన్ నేర్చుకోలేకపోయాడు. అతడు కాస్త నెమ్మదిగా నేర్చుకుంటాడనుకుంటా. యాషెస్‌లో ఆసీస్ క్రికెటర్లతో మాట్లాడాలనుకుంటే.. ముందు నీ (రాబిన్‌సన్) బౌలింగ్ ప్రదర్శన మెరుగ్గా ఉండేలా చూసుకో.మ్యాచ్ అనంతరం ఏదో చెప్పానులనుకుని నా పేరును ప్రస్తావించాడు. అలా చేయకుండా ఉండాల్సింది. అయితే, అలాంటి వ్యాఖ్యలతో నాకు పోయిదేం లేదు. ఒకవేళ నా గురించి అతడు ఆలోచించాలనుకుంటే గత 15 ఏళ్ల కిందట వరకు నేనేం చేశానో తెలుసుకుంటే సరిపోతుంది. ఆసీస్ క్రికెటర్లతో మాట్లాడాలనుకుంటే మాత్రం కాస్త త్వరగా బౌలింగ్‌ను మెరుగుపర్చుకోవాలి. నీ నైపుణ్యాలకు పదును పెడితే బాగుంటుంది" అని రికీ పాంటింగ్ వ్యాఖ్యానించాడు. ఓలీ రాబిన్‌సన్ రెండు ఇన్నింగ్స్‌ల్లోనూ కలిపి 98 పరుగులు ఇచ్చి 5 వికెట్లు తీశాడు అయితే, ఇంగ్లాండ్ మాత్రం మ్యాచ్ గెలవలేకపోయింది. తొలి ఇన్నింగ్స్‌లో సెంచరీ సాధించిన ఖవాజాను రాబిన్‌సన్ బౌల్డ్ చేశాడు.






# వెస్టిండీస్‌తో టీ20 సిరీస్.. భారత జట్టులోకి ఎవరూ ఊహించని ఆటగాడు!



డబ్ల్యూటీసీ ఫైనల్ తర్వాత భారత జట్టు విశ్రాంతి తీసుకుంటుంది. అనంతరం వచ్చే నెలలో వెస్టిండీస్ పర్యటనకు వెళ్లనుంది. ఈ టూర్‌లో భాగంగా టీమిండియా రెండు టెస్టులు, మూడు వన్డేలు, ఐదు టీ20లు ఆడనుంది.విండీస్ టూర్‌కు భారత జట్టును బీసీసీఐ జూన్ 27న ప్రకటించనుంది. ఈ పర్యటనలో టీమిండియా తరపున చాలా మంది యువ ఆటగాళ్లు అంతర్జాతీయ అరంగేట్రం చేసే ఛాన్స్ ఉంది.ముఖ్యంగా ఐపీఎల్‌లో అదరగొట్టిన రాజస్తాన్ ఓపెనర్ యశస్వీ జైశ్వాల్, కేకేఆర్ ఆల్ రౌండర్ రింకూసింగ్‌లకు భారత టీ20 జట్టులో చోటు దక్కే ఛాన్స్ ఉంది. అదే విధంగా రుత్‌రాజ్ గైక్వాడ్, వెటరన్ పేసర్ మోహిత్ శర్మ కూడా రీ ఎంట్రీ ఇచ్చే ఛాన్స్ ఉంది. ఇక జైశ్వాల్, రింకూతో పాటు మరో యువ ఆటగాడు టీ20ల్లో టీమిండియా తరపున డెబ్యూ చేయనున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. అతడెవరో కాదు చెన్నైసూపర్ కింగ్స్ పేసర్ తుషార్ దేశ్ పాండే. దేశ్‌పాండే ఈ ఏడాది సీజన్‌లో అద్భుతమైన ప్రదర్శన కనబరిచాడు. ఈ ఏడాది టోర్నీలో అత్యధిక వికెట్లు పడగొట్టిన జాబితాలో తుషార్ ఆరో స్థానంలో నిలిచాడు.16 మ్యాచ్‌లు ఆడిన దేశ్‌పాండే 21 వికెట్లు పడగొట్టాడు. పవర్ ప్లేలో బౌలింగ్ చేసే సత్తా తుషార్‌కు ఉంది. కాగా ఈ సిరీస్‌కు స్టార్ పేసర్లు మహ్మద్ షమీ, సిరాజ్‌కు సెలక్టర్లు విశ్రాంతి ఇచ్చే ఛాన్స్ ఉంది. ఈ క్రమంలో అర్ష్‌దీప్ సింగ్, ఉమ్రాన్ మాలిక్ వంటి పేసర్లతో దేశ్‌పాండే బంతిని పంచుకునే ఛాన్స్ ఉంది బీసీసీఐ వర్గాలు వెల్లడించాయి. ఇక జూలై 12 డొమెనికా వేదికగా జరగనున్న తొలి టెస్టుతో భారత పర్యటన ప్రారంభం కానుంది. అయితే టెస్టు, వన్డేలకు భారత జట్టులో పెద్దగా మార్పులు ఉండకపోవచ్చు.

# బౌలర్ పెట్టిన బిక్షతో మ్యాచ్‌ను గెలిపించాడు







జింబాబ్వే ఆతిథ్యమిస్తున్న ఐసీసీ క్రికెట్ వరల్డ్‌కప్ క్వాలిఫయర్ మ్యాచ్‌లు ఆసక్తికరంగా సాగుతున్నాయి. ప్రధానంగా వెస్టిండీస్, జింబాబ్వే,శ్రీలంకలు ఫెవరెట్‌గా కనిపిస్తున్నాయి.తాజాగా బుధవారం స్కాట్లాండ్, ఐర్లాండ్ మధ్య జరిగిన లీగ్ మ్యాచ్‌లో చిత్రమైన సన్నివేశం చోటుచేసుకుంది. నాన్‌స్ట్రైక్ ఎండ్‌లో ఉన్న బ్యాటర్‌ను రనౌట్(మన్కడింగ్) చేసే ప్రయత్నం చేయడం ఆసక్తి కలిగించింది.చేజింగ్‌లో భాగంగా స్కాట్లాండ్‌కు ఆఖరి ఓవర్‌లో 8 పరుగులు కావాల్సి ఉంది. ఆఖరి ఓవర్ మార్క్ అడైర్ వేశాడు. అడైర్ వేసిన తొలి రెండు బంతులకు ఫోర్ సహా సింగిల్ తీశాడు. మూడో బంతిని వేసే సమయంలో నాన్‌స్ట్రైక్ ఎండ్‌లో ఉన్న లీస్క్ క్రీజు బయటికి వచ్చాడు. ఇది గమనించిన మార్క్ అడైర్ బంతి వేయడం ఆపివేసి మన్కడింగ్ చేసే ప్రయత్నం చేశాడు.కానీ ఇంతలో అలర్ట్ అయిన లీస్క్ వెంటనే బ్యాట్‌ను క్రీజులో ఉంచాడు. అలా బతికిపోయిన లీస్క్ ఆఖరి బంతికి ఫోర్ కొట్టి స్కాట్లాండ్‌కు ఒక్క వికెట్ తేడాతో మరిచిపోలేని విజయాన్ని అందించాడు. దీనికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. వీడియో చూసిన అభిమానులు.. మ్యాచ్‌లో ఐర్లాండ్ గెలవాల్సింది.. తమ ఫీల్డింగ్ తప్పిదాలతో పాటు ఆ జట్టు బౌలర్ పెట్టిన బిక్షతో లీస్క్ తన జట్టును గెలిపించుకున్నాడు అంటూ కామెంట్ చేశారు. బౌలర్ పెట్టిన బిక్షతో మ్యాచ్‌ను గెలిపించాడుజింబాబ్వే ఆతిథ్యమిస్తున్న ఐసీసీ క్రికెట్ వరల్డ్‌కప్ క్వాలిఫయర్ మ్యాచ్‌లు ఆసక్తికరంగా సాగుతున్నాయి. ప్రధానంగా వెస్టిండీస్, జింబాబ్వే,శ్రీలంకలు ఫెవరెట్‌గా కనిపిస్తున్నాయి.తాజాగా బుధవారం స్కాట్లాండ్, ఐర్లాండ్ మధ్య జరిగిన లీగ్ మ్యాచ్‌లో చిత్రమైన సన్నివేశం చోటుచేసుకుంది. నాన్‌స్ట్రైక్ ఎండ్‌లో ఉన్న బ్యాటర్‌ను రనౌట్(మన్కడింగ్) చేసే ప్రయత్నం చేయడం ఆసక్తి కలిగించింది.చేజింగ్‌లో భాగంగా స్కాట్లాండ్‌కు ఆఖరి ఓవర్‌లో 8 పరుగులు కావాల్సి ఉంది. ఆఖరి ఓవర్ మార్క్ అడైర్ వేశాడు. అడైర్ వేసిన తొలి రెండు బంతులకు ఫోర్ సహా సింగిల్ తీశాడు. మూడో బంతిని వేసే సమయంలో నాన్‌స్ట్రైక్ ఎండ్‌లో ఉన్న లీస్క్ క్రీజు బయటికి వచ్చాడు. ఇది గమనించిన మార్క్ అడైర్ బంతి వేయడం ఆపివేసి మన్కడింగ్ చేసే ప్రయత్నం చేశాడు.కానీ ఇంతలో అలర్ట్ అయిన లీస్క్ వెంటనే బ్యాట్‌ను క్రీజులో ఉంచాడు. అలా బతికిపోయిన లీస్క్ ఆఖరి బంతికి ఫోర్ కొట్టి స్కాట్లాండ్‌కు ఒక్క వికెట్ తేడాతో మరిచిపోలేని విజయాన్ని అందించాడు. దీనికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. వీడియో చూసిన అభిమానులు.. మ్యాచ్‌లో ఐర్లాండ్ గెలవాల్సింది.. తమ ఫీల్డింగ్ తప్పిదాలతో పాటు ఆ జట్టు బౌలర్ పెట్టిన బిక్షతో లీస్క్ తన జట్టును గెలిపించుకున్నాడు అంటూ కామెంట్ చేశారు.

## నేను యోధుడిని.. అవసరమైతే మళ్లీ అదే చేస్తా: భారత ఫుట్‌బాల్ కోచ్

బెంగళూరు: భారత్-పాకిస్థాన్‌మధ్య ఏ మ్యాచ్ అయినా సరే.. ఇటు ఆటగాళ్లు, అభిమానులు సహా కోచింగ్ స్టాఫ్‌లోనూ తీవ్ర ఒత్తిడి, ఉత్సాహం ఉంటాయి.తాజాగా దక్షిణాసియా ఫుట్‌బాల్ సమాఖ్య ఛాంపియన్‌షిప్‌లో భాగంగా పాకిస్థాన్‌పై భారత్ 4-0 గోల్స్ తేడాతో ఘన విజయం సాధించింది. కెప్టెన్ సునీల్ ఛెత్రి హ్యాట్రిక్ సాధించాడు. అయితే, భారత కోచ్ ఇగార్ స్టిమాక్‌కు రెడ్ కార్డు ఇవ్వడంతో ఒక్కసారిగా వాతావరణం వేడెక్కింది.



పాక్ ఆటగాడు బంతిని విసరబోతుండగా.. సమీపంలో నిలబడ్డ భారత కోచ్ ఇగార్ స్టిమాక్ చేత్తో వెనుక నుంచి దాన్ని నెట్టేశాడు. దీంతో రెఫరీ అతడికి రెడ్ కార్డు చూపించాడు. ఆ తర్వాత భారత్, పాక్ ఆటగాళ్లు పరస్పరం వాదించుకుంటూ.. ఒకరినొకరు నెట్టుకుంటూ కనిపించారు. ఈ సంఘటనపై భారత కోచ్ స్పందించాడు.తానొక పోరాట యోధుడినని, అసలు వెనక్కి తగ్గనని ఇగార్ స్టిమాక్ స్పష్టం చేశాడు. అలాగే మళ్లీ ఇలాంటివి చేయడానికి ఏమాత్రం వెనుకడుగు వేయనని పేర్కొన్నాడు. సోషల్ మీడియా వేదికగా పోస్టు పెట్టాడు. "ఫుట్‌బాల్ అనేది ప్యాషన్‌కు సంబంధించిన అంశం. మీ దేశం కోసం ఆడేటప్పుడు ఎంతవరకైనా పోరాడాలి. పాక్‌తో మ్యాచ్ సందర్భంగా అలా చేయడంపై కొందరు ద్వేషిస్తారు. లేదా కొంతమంది ప్రేమిస్తారు. నేను పోరాట యోధుడిని. అన్యాయమైన నిర్ణయాలకు వ్యతిరేకంగా మా ఆటగాళ్లకు అండగా నిలబడేందుకు అవసరమైతే మరోసారి ఇలా చేయడానికైనా నేను సిద్ధమే" అని ఇగార్ తెలిపారు.




# కన్నడ సినీ ప్రేమికుల కోసం మహేష్ బాబు...!



సూపర్ స్టార్ మహేష్ బాబు ఇప్పటికే ఏషియన్ సినిమాస్ తో కలిసి ఎఎంబి సినిమాస్ ను హైదరాబాద్ లో ఏర్పాటు చేశాడు. గతంలో ఉన్న మల్టీప్లెక్స్ లు.. కొత్తగా వచ్చిన మల్టీప్లెక్స్ లు అన్నింటిలోకి కూడా ఎఎంబి సినిమాస్ ప్రత్యేకంగా నిలవడంతో పాటు... పెద్ద సినిమాలకు కేరాఫ్ అడ్రస్ అన్నట్లుగా నిలుస్తున్న విషయం తెల్సిందే. హైదరాబాద్ కి ప్రత్యేక ఆకర్షణగా ఉండే ఎఎంబి సినిమాస్ ఇప్పుడు బెంగళూరులో కూడా సినీ ప్రేమికులకు వినోదాన్ని పంచేందుకు సిద్ధం అవుతున్నట్లు సమాచారం అందుతోంది. బెంగళూరులోని గాంధీ నగర్ ప్రాంతంలో కపాలి థియేటర్ ను ఏషియన్స్ సినిమాస్ తో కలిసి కొనుగోలు చేసిన మహేష్ బాబు త్వరలోనే భారీ మల్టీప్లెక్స్ ను నిర్మించబోతున్నట్లుగా తెలుస్తోంది. కపాలి థియేటర్ స్థానికంగా మంచి గుర్తింపు ఉన్న థియేటర్. పురాతన థియేటర్ లను ఈ మధ్య కాలంలో రీ మోడల్ చేయడంతో పాటు కొన్ని థియేటర్లను మల్టీప్లెక్స్ లుగా మార్చుతున్నారు. అందులో భాగంగానే ఏషియన్ సినిమాస్ వారు బెంగళూరు గాంధీ నగర్ కు చెందిన కపాలి థియేటర్ ను మల్టీప్లెక్స్ గా రీ మోడల్ చేయబోతున్నారట. ఎఎంబి సినిమాస్ పేరుతోనే ఈ కొత్త మల్టీప్లెక్స్ ను ఏర్పాటు చేయబోతున్నారు. ఈ భారీ మల్టీప్లెక్స్ బెంగళూరులో ఉన్న మల్టీప్లెక్స్ అన్నింటిలోకి పెద్దగా.. అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించిన థియేటర్ గా నిలువబోతుంది. ప్రస్తుతం నిర్మాణ పనులు జరుగుతున్నట్లుగా కూడా సమాచారం అందుతోంది. పది స్క్రీన్ లు కలిగి ఉండే బెంగళూరు మల్టీప్లెక్స్ ను గాంధీ నగర్ లో నిర్మిస్తున్నట్లు ఏషియన్ సినిమాస్ కు చెందిన వారు పేర్కొన్నారు. అదే కాకుండా హైదరాబాద్ లోని ప్రముఖ థియేటర్ సుదర్శన్ ను కూడా ఏషియన్ సినిమాస్ వారు తీసుకుని మల్టీప్లెక్స్ గా రీ మోడల్ చేస్తున్నట్లుగా ఇటీవలే అధికారికంగా ప్రకటన చేశారు. ఈ మల్టీప్లెక్స్ లో కూడా మహేష్ బాబు పెట్టుబడి పెడుతున్నారనే వార్తలు వస్తున్నాయి. అయితే అది ఎఎంబి సినిమాస్ పేరుతో ప్రారంభిస్తారా లేదా అనేది క్లారిటీ రావాల్సి ఉంది.

## హీరోయిన్లు ఆ పనిచేసినా ఏడుపేనా?

ఇప్పుడు స్టార్ హీరోలంతా నిర్మాతలగానూ రాణిస్తోన్న సంగతి తెలిసిందే. సొంతంగా బ్యానర్లు స్థాపించి వాటిపై భారీ బడ్జెట్ సినిమాలు నిర్మిస్తున్నారు. ఈ విధానం అన్ని పరిశ్రమల్లోనూ ఉంది. ముఖ్యంగా బాలీవుడ్ లో ఎప్పటి నుంచి చూస్తున్నదే. సల్మాన్ ఖాన్..షారుక్ ఖాన్....అమీర్ ఖాన్ లాంటి స్టార్ హీరోలంతా నిర్మాతలుగానూ ఎప్పుడు బిజీనే. సొంత బ్యానర్లలో కోట్ల రూపాయలు ఖర్చు చేస్తుంటారు. ఈ మధ్య కాలంలో బాలీవుడ్ హీరోయిన్లు కూడా నిర్మాతలుగా అవతారం ఎత్తుతున్నారు. హీరోలకు ధీటుగా వాళ్లు భారీ బడ్జెట్ సినిమాలు నిర్మిస్తున్నారు. ఓటీటీ వంటి రంగాల్లో భారీ ఎత్తున పెట్టుబ డులు పెడుతున్నారు. అయితే ఈ విషయంలో హీరోలు-హీరోయిన్ల మధ్య వ్యత్యాసం భావిస్తున్నారని క్వీన్ కంగనా రనౌత్ అసంతృప్తిని వ్యక్తం చేసింది. హీరోలు నిర్మాతలుగా మారితే మామూలు విషయంలా భావిస్తారు. అదే పని హీరోయిన్లు చేస్తే వింతగా చూస్తారు. నాతో పనిచేసే దర్శకులు నిర్మాణంలో భాగం కావాలని అడుగుతుంటారు. నా అభిప్రాయాల్ని వాళ్లు బాగా అర్థం చేసుకుంటారు. అందుకే ఈ కొత్త పాత్రని ఎంచుకున్నా. అయినా హీరోలు-హీరోయిన్ల మధ్య ఇలాంటి వ్యత్యాసం ఎందుకో నాకిప్పటికీ అర్థం కాలేదు. హీరోలతో పాటు హీరోయిన్లు సమానం కాదా?' అంది. దీంతో మరోసారి కంగన వ్యాఖ్యలు నెట్టింట హాట్ టాపిక్ గా మారాయి. నిత్యం ఏదో విషయంపై కంగన ఆసక్తికర వ్యాఖ్యలతో వార్తల్లో నిలుస్తుంది. పరిశ్రమలో హీరోయిన్ల వివక్ష అనే అంశంపై ఎప్పటికప్పుడు గళం విప్పుతుంది. మిగతా హీరోయిన్లు అంతా సైలెంట్ గా ఉన్నా కంగన మాత్రం కామ్ గా ఉండదు. తనదైన శైలిలో స్పందించి ఉనికిని చాటుకునే ప్రయత్నం చేస్తుంటుంది. ఎలాంటి అంశంపైనైనా సూటిగా బాణాలు సంధించడం అమ్మడి స్టైల్. మేల్ డామినేటెడ్ ఇండస్ట్రీలో కంగన సత్తా చాటుతోంది అంటే? తనలో ఈ డేరింగ్ క్వాలిటీ కూడా కీ రోల్ పోషిస్తుంది అనడంలో ఎలాంటి సందేహం లేదు. ఎలాంటి బ్యాక్ గ్రౌండ్ లేకుండా వచ్చిన అమ్మడు బాలీవుడ్ నే శాషించే స్థాయికి ఎదిగింది.



# 2024-25 సీజన్ 20కోట్లు సంపాదిస్తున్న యంగ్ బ్యూటీ



నేటితరం యువకథానాయికల్లో స్పీడున్న భామగా శ్రీలీల పేరు మార్మోగుతోంది. అందానికి అందం డ్యాన్సింగ్ స్కిల్.. చొరవ ఒదిగి ఉండే తత్వంతో ఈ బ్యూటీ అందరి మనసుల్ని గెలుచుకుంటోంది. అందుకు తగ్గట్టే మన దర్శకనిర్మాతలు శ్రీలీల కాల్షీట్ల కోసం క్యూ కడుతున్నారు. తనకు అమాంతం పెరిగిన డిమాండ్ కి తగ్గట్టే శ్రీలీల ఒక్కో సినిమా కి 2కోట్ల మేర పారితోషికం అందుకుంటోందని తెలుస్తోంది. కేవలం తెలుగు లోనే ఏకంగా 10 సినిమాల కు సంతకాలు చేసిన ఈ బ్యూటీ ఎంత మినిమంగా చూసుకున్నా 15-16 కోట్లు ఆర్జించేందుకు స్కోప్ ఉంది. ఈ సినిమాలన్నీ రాబోవు రెండేళ్ల లోపే చిత్రీకరణలు ముగించుకుని రిలీజయ్యేందుకు ఛాన్సుంది. ముందే అంగీకరించిన గుంటూరు కారం సినిమాకి 70లక్షల రేంజులో పారితోషికం తీసుకుంటున్నా ఇతర సినిమాలు ఒక్కో సినిమా కు 2కోట్ల మేర పారితోషికాన్ని నిర్మాతలు ముట్టజెబుతున్నారని టాక్ ఉంది. ఇంతకీ శ్రీలీల చేస్తున్న సినిమాల జాబితా ఏదీ? అంటే....మహేష్ బాబు-గుంటూరు కారం ... పవన్ కళ్యాణ్-ఉస్తాద్ భగత్ సింగ్.....బాలకృష్ణ- అనిల్ రావిపూడిల చిత్రం.... రామ్ - బోయపాటి శ్రీనుల చిత్రం . నితిన్ - వక్కంతం వంశీ చిత్రం ... విజయ్ దేవరకొండ - గౌతమ్ తిన్ననూరి చిత్రం .. రవితేజ ? గోపీచంద్ మలినేని సినిమా.. .. పంజా వైష్ణవ్ తేజ్-ఆదికేశవ ... ఇన్ని సినిమాలు క్యూలో ఉన్నాయి. ఇవేగాక మెగాస్టార్ చిరంజీవి తదుపరి చిత్రంలో ఓ కీలక పాత్ర ను పోషించడానికి చర్చలు సాగిస్తోందని సమాచారం. మరోవైపు ఇదే అదనుగా శ్రీలీల దృష్టి అటు తమిళ పరిశ్రమపైనా ఉందని సమాచారం. అక్కడ ఇప్పటికే పీఆర్ కమ్యూనికేషన్ కొనసాగిస్తోంది. క్రేజీ హీరోల సరసన అవకాశా లొస్తే నటించేందుకు సిద్ధంగా ఉందని సమాచారం. కన్నడలో అగ్ర హీరోల సరసన నటించే అవకాశం వస్తే నటించేందుకు ప్లాన్ లో ఉందిట.



# ముంబైలో నవీన్ పొలిశెట్టి సినిమా కష్టాలు!

యంగ్ హీరో నవీన్ పొలిశెట్టి తెలియని తెలుగు ప్రేక్షకుడు లేడు. 'జాతిరత్నాలు' సక్సెస్ తో మరింత ఫేమస్ అయ్యాడు. ' లైఫ్ ఈజ్ బ్యూటిఫుల్ 'సినిమాతో ఆర్టిస్ట్ గా తెరంగేట్రం చేసిన నవీన్ అటుపై 'ఏజెంట్ సాయి శ్రీనివాస్ ఆత్రేయ'తో గుర్తింపు దక్కించుకున్నాడు. ఆ సినిమా నవీన్ కి మంచి ఐడెంటిటీని తీసుకొచ్చింది. ఆ సక్సెస్ ఊపులో 'జాతిరత్నాలు' తో మరో భారీ సక్సెస్ ఖాతాలో వేసుకున్నాడు. ఇప్పుడు ఏకంగా స్టార్ హీరోయిన్ అనుష్క శెట్టితో నే రొమాన్స్ చేస్తున్నాడు. 'మిస్ శెట్టి..మిస్టర్ పొలిశెట్టి'లో ఇద్దరు జంటగా నటిస్తున్నారు. మరి ఈ సక్సెస్ నవీన్ కి అంత ఈజీగా వచ్చిందా? అంటే దాని వెనుక చాలా కష్టాలే ఉన్నాయని తెలుస్తుంది. ఓసారి నవీన్ గతంలోకి వెళ్తే.. తండ్రి కోరిక మేరకు ఎన్ ఐటీ భోపాల్ లో చదివాడు. అటుపై లండన్ లో ఉద్యోగం చేసాడు. అయినా మనసు సినిమాలు కొరుకుంది. దీంతో నాన్నకి చెప్పకుండానే ముంబైలో వాలిపోయాడు. అక్కడ నుంచి నవీన్ కష్టాలు మొదలైనట్లు తెలుస్తోంది. ఆవేంటో ఆయన మాట్లోనే..'ముంబైలో సినిమా అవకాశాల కోసం ప్రయత్నిస్తున్నప్పుడు నా దగ్గర డబ్బులుండేవి కాదు. ఉదాయాన్నే నిద్రలేస్తే ఆకలేస్తుంది. టిఫిన్ చేయాల్సి వస్తుందని మధ్యాహ్నం లేచేవాడిని. అప్పుడు బ్రష్ చేసి అన్నం వండుకునేవాడిని. అదే నైట్ డిన్నర్ కూడా. ఆలస్యంగా లంచ్ చేస్తే నైట్కి డిన్నర్ అవసరం లేదన్నది నా లెక్క. అలాగే రోజువారి ఖర్చుల కోసం మాల్స్ కి వెళ్లి అక్కడ షాపుల వాళ్లు కొత్తగా లాంచ్ చేసిన పరికరాలకు ఆడుతూ పాడుతూ ప్రచారం చేసేవాడిని. మొబైల్లో గేమ్స్ కి వాయిస్ ఓవర్ ఇస్తుండేవాడిని. సినిమా ప్రయత్నాల్లో భాగంగా ముంబైలో ఓసారి స్టాండప్ కమెడియన్ పోటీల్లో పాల్గొన్నా. అందులో మొదటి బహుమతి నాకే వచ్చింది. ఆ పోటీలకు జడ్జ్ గా వచ్చిన యూ ట్యూబ్ వాళ్లు నా ట్యాలెంట్ నచ్చి రైటర్ గా అవకాశం ఇచ్చారు. అలా వైరల్ అయిన వీడియోలు చూసి నాన్నకి నామీద నమ్మకం కలిగింది. నేను హీరోని అయినా నాన్నకి సినిమాలంటే ఇష్టం ఉండదు. చిన్న తనంలో సినిమాల పేరెత్తితే అంతెత్తున లేచి పడేవారు. 10వ తరగతి వరకూ థియేటర్ కి వెళ్లింది లేదు నేను. అలాగే శిల్పకళా వేదిక వద్ద సినిమా ఈవెంట్ అంటే అక్కడ లోపలికి వెళ్లడానికి నానా కష్టాలు పడేవాడిని. ఆ పాత రోజులన్నీ నన్ను ఇంకా పైస్థాయికి వెళ్లాలని ప్రేరేపిస్తుంటాయి. నేను ఏ స్థాయిలో ఉన్నా ఆ కష్టాలు మాత్రం మర్చిపోను' అని తెలిపాడు.



# కోవిడ్ ని మించిన కల్లోలం వచ్చినా ఆ హీరోయిన్తో ఆగేదేలే



బాలీవుడ్ బ్యూటీ కత్రినా కైఫ్ ప్రధాన పాత్రలో అలీ అబ్బాస్ జాఫర్ దర్శకత్వంలో 'సూపర్ సోల్జర్' సినిమా తెరకెక్కుతున్న సంగతి తెలిసిందే. వాస్తవానికి ఈ సినిమా కరోనా ముందు ప్రారంభమైంది. ఆ తర్వాత కరోనా రాకతో షూటింగ్ ఆపేసారు. ఆ తర్వాత వైరస్ ప్రభావం తగ్గినా సినిమాని పట్టించుకోలేదు. ఈ క్రమంలో కత్రినా వేర్వేరు సినిమాలతో బిజీ అయింది. దీంతో సూపర్ సోల్జర్ టాపిక్ ఎక్కడా రాలేదు. దర్శకుడు ఎలాంటి అప్ డేట్ ఇవ్వలేదు. దీంతో సినిమా రద్దు అయిందని బాలీవుడ్ మీడియాలో ప్రచారం సాగింది. అయితే ఈ సినిమా ఆగిపోలేదు ఉందంటూ దర్శకుడు మళ్లీ తెరపైకి వచ్చారు. 'సినిమా షూటింగ్ మొదలు పెట్టే సమయంలో క్యాట్ 'టైగర్ -3' షూటింగ్లో బిజీగా ఉంది. దాని తర్వాత లాక్ డౌన్ ప్రకటించారు. ఎంత ఆలస్యమైనా సినిమాని తప్పకుండా ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తాం. సరైన సమయం కోసం ఎదురుచూస్తున్నాం. త్వరలోనే సినిమాని మళ్లీ సెట్స్ పైకి తీసుకెళ్తాం. ఈసారి మొదలైతే ఆపేది లేదు. ఎలాంటి పరిస్థితులు ఎదురైనా చిత్రీకరణ పూర్తిచేస్తాం' అని తెలిపారు. దీంతో సూపర్ సోల్జర్ మళ్లీ పున ప్రారంభం అవుతుందని తెలుస్తుంది. ఇదొక భారీ యాక్షన్ థ్రిల్లర్ చిత్రం. గతంలో వీళ్లిద్దరి కాంబినేషన్ లో 'మేరే బ్రదర్ కీ దుల్హాన్' ..'టైగర్ జిందా హై'.. 'భారత్' చిత్రాలు రిలీజ్ అయిన సంగతి తెలిసిందే. ఇవన్నీ మంచి విజయం సాధించాయి. దీంతో ఈ కాంబోలో కొత్త సినిమా ప్రకటించడంతో అంచనాలు భారీగా పెరిగాయి. కానీ కరోనా కల్లోలం వాటిని నాశనం చేసింది. అయినా తగ్గేదేలే అంటూ మళ్లీ బరిలోకి దిగుతున్నారు. ఇందులో షారుక్ ఖాన్ అతిది పాత్ర పోషిస్తు న్నారు. ఇంకా స్టోరీ డిమాండ్ చేస్తే మరింత మంది స్టార్లని రంగంలోకి దించినా ఆశ్చర్యపోవాల్సిన పనిలేదు. కత్రినా ఇప్పుడు సినిమాలతో పాటు ఫ్యామిలీ లైఫ్ కి సమయం కేటాయించాల్సిన పరిస్థితి. ఈ నేపథ్యంలో కొత్త సినిమాలకు తొందరపడి సైన్ చేయడం లేదు. ప్రస్తుతం 'టైగర్ -3' తో పాటు.. .'మేరి క్రిస్మస్' సినిమా చేస్తుంది. ఇప్పుడు 'సూపర్ సోల్జర్' షూటింగ్ హాజరు కానుంది.

# 100 కోట్ల నుంచి 10కోట్లకు ఆదిపురుష్ డౌన్ ఫాల్

ఆదిపురుష్ విషయంలో ఓంరౌత్ తప్పిదాల గురించి దేశవ్యాప్తంగా చర్చ సాగుతోంది. సాంప్రదాయవాదుల పండితపామరులు సామాన్య ప్రజలు కూడా ఈ సినిమాని విమర్శిస్తున్నారు. తాము ఊహించినది వేరు. పెద్ద తెరపై కనిపించింది వేరు! దీనిని చాలామంది డైజెస్ట్ చేసుకోలేక విమర్శలు ఎక్కుపెడుతున్నారు. ముఖ్యంగా దర్శకుడు ఓంరౌత్ కి పీడకలల్ని మిగిల్చేలా అతడిని వెంబడిస్తూ మీమ్ లతో చెలరేగుతున్నారు యువతరం. ఎన్ని విమర్శలు ఎదురైనా ఆదిపురుష్ ఇప్పటికే 370కోట్లు వసూలు చేసింది. కానీ సోమ-మంగళవారాలు కలెక్షన్లు దారుణంగా పడిపోయాయి. ఉత్తరాదిన పూర్తి డివైడ్ టాక్ పెద్ద దెబ్బ కొట్టింది. ఆదిపురుష్ బాక్సాఫీస్ డే 5 వసూళ్లు రూ.10.8 కోట్లు. భారతదేశంలోని అన్ని భాషల్లో కలెక్షన్లు దాదాపు రూ.10 కోట్ల నికర స్థాయికి తగ్గడంతో మంగళవారం డౌన్ ఫాలో కొనసాగింది. సినిమాకు వ్యతిరేకంగా వచ్చిన నెగిటివ్ మౌత్ టాక్ కారణంగానే జనం తక్కువ సంఖ్యలో థియేటర్లకు వచ్చినట్లు తెలుస్తోంది. ఆదిపురుష్ డైలాగ్స్ పై విమర్శలు కూడా నెగెటివ్ ఫలితానికి కారణమైంది. ఆరంభ రోజు 100కోట్లు వసూలు చేసన ఆదిపురుష్ కేవలం ఐదోరోజుకే 10 కోట్ల రేంజుకు డౌన్ ఫాల్ అవ్వడం ఊహించనిది. ఇది కేవలం నెగెటివ్ మౌత్ టాక్ విసిరిన పంచ్ అని విశ్లేషించాలి. నాజీఇనితిశ్రీని. ఇనీఎలోని ఒక నివేదిక ప్రకారం.. ఈ చిత్రం మంగళవారం భారతదేశంలోని అన్ని భాషలలో కేవలం రూ.10.80 కోట్లను నమోదు చేసింది. దేశీయ బాక్సాఫీస్ వద్ద వారాంతంలో రూ.220 కోట్ల తర్వాత ఈ చిత్రం సోమవారం కేవలం రూ.20 కోట్లు మాత్రమే వసూలు చేసింది. సోమవారం వరకు ు-సిరీస్ ప్రకారం.... ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా రూ.375 కోట్ల గ్రాస్ వసూలు చేసింది. ఇప్పుడు మంగళవారం సంఖ్యలు ఫ్రీఫాల్ ను సూచిస్తున్నాయి. ఆదిపురుష్ టికెట్ విండో 65 శాతం తగ్గుదలని సూచించిందని డిస్ట్రిబ్యూటర్-ఎగ్జిబిటర్ అక్షయ్ రాఠీ ఆదివారం ఖుఎ ఇంటర్వ్యూలో తెలిపారు. ప్రేక్షకుడికి సినిమా చూడాలని ఉన్నా మౌత్ టాక్ బాగోకపోవడం దౌర్భాగ్యం అని 65 నుంచి 70 శాతం డ్రాప్ అయ్యిందని అన్నారు. రామాయణం (టీవీ షో) నటులు అరుణ్ గోవిల్- సునీల్ లహ్రీ- దీపికా చిక్లియా నుండి మహాభారతం ముఖేష్ ఖన్నా వరకు అందరూ ఆదిపురుష్ చిత్రాన్ని విమర్శించారు. ఇదిలావుండగా ఆల్ ఇండియన్ సినీ వర్కర్స్ అసోసియేషన్ (ఏఐసీడబ్ల్యూఏ) అనే వాణిజ్య సంస్థ ప్రధాని నరేంద్ర మోదీకి లేఖ రాస్తూ ఆదిపురు నిషేధింష్ ని నిషేధించాలని డిమాండ్ చేసింది. ఈ చిత్రాన్ని శ్రీరాముడు రామాయణంపై మా విశ్వాసానికి పూర్తి వినాశనం.. అని అసోసియేషన్ పేర్కొంది.

ప్రభు శ్రీ రామ్ భారతదేశంలోని ప్రతి ఒక్కరికి దేవుడు. ఏ మత విశ్వాసం నుండి వచ్చినా ఈ చిత్రం లార్డ్ రామ్ - రావణుని కథను తెరపైకి తెచ్చింది. ఇది వీడియో గేమ్ పాత్రలా కనిపిస్తుంది. దేశంలోని ప్రతి భారతీయుడిని బాధించే డైలాగులు రాసారు అంటూ సదరు అసోసియేషన్ మండిపడింది.

# రక్త నమూనాల పై అవగాహన





ఆళ్లగడ్డ : మండలంలోని జి. జంబులదిన్నె గ్రామంలో కె.వి సుబ్బారెడ్డి డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో అధ్యాపకులు, విద్యార్థులు రక్త నమూన పరీక్ష పై గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. అలాగే మొక్కలు నాటి వాటిని సంరక్షించే కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా అధ్యాపకులు రాంబాబు మాట్లాడుతూ కెవి సుబ్బారెడ్డి డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో భవిష్యత్తులో ఇంకా ఎన్నో కార్యక్రమాలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో రాజశేఖర్,గౌస్ మరియు ఆళ్లగడ్డ వివేకానంద విశ్వమానవ సేవసమితి సభ్యులు శివప్రసాద్, విద్యార్థులు పాల్గొన్నారు.

## జిల్లా వ్యాప్తంగా ఉన్న కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాలలో సీట్లను పెంచాలి

బి ఏఐఎస్ఎఫ్ డిమాండ్





కర్నూలు, జూన్ 22విభారె న్యూస్ :జిల్లా వ్యాప్తంగా ఉన్న కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాలలో సీట్లను పెంచాలని అఖిల భారత విద్యార్థి సమైక్య ఏఐఎస్ఎఫ్ కర్నూల్ నగర సమితి ఆధ్వర్యంలో ఎస్.ఎస్.ఏ.పి.డి వేణుగోపాల్ వినతి పత్రం ఇవ్వడం జరిగినది ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు డి.సోమన్న మాట్లాడుతూ రాయలసీమ జిల్లాలో వెనుకబడిన జిల్లాలైనటువంటి కర్నూలు జిల్లాలో కూడా తీవ్రమైన కరువు కాటకాలతో ఉన్నటువంటి జిల్లా కర్నూలు జిల్లా అని ఈ కరువుని ఎదుర్కోలేకనే వందల మంది ప్రజలు ఇక్కడి నుంచి వేరే ప్రాంతాలకు వలసలు వెళుతున్నారు అని అలా వెళుతున్న సమయాల్లోన వారి పిల్లలకు రక్షణ కరువై పిల్లల చదువులను మధ్యలోనే ఆపివేసి వారితోపాటు వలసలకు తీసుకు వెళ్తూ ఉన్నారని దీంతో వందల మంది విద్యార్థులు విద్యకు దూరమవుతున్నారు మరి ముఖ్యంగా కే.జీ.బీ.వీ లలో రక్షణ తో పాటు అమ్మాయిల చదువులు కూడా బాగుంటాయి అన్న ఉద్దేశంతో చాలామంది విద్యార్థినిల తల్లిదండ్రులు కే.జీ.బీ.వీ లలో చేర్పించేందుకు ఎక్కువ ప్రాధాన్యత చూపుతూ ఉన్నారని ఒకవేళ అందులో సీటు రాకపోతే పిల్లల చదువులు మధ్యలోనే ఆపివేసి వారితో పాటు వలసలకు పిల్లలని కూడా తీసుకు వెళ్తా ఉన్నారని ఇటువంటి తరుణం ఉన్నటువంటి ఈ ప్రాంతంలో విద్యార్థులు చదువులను దృష్టిలో ఉంచుకొని విద్యార్థినిల అక్షరాస్యతను పెంచే విధంగా అప్లికేషన్ పెట్టుకున్న ప్రతి విద్యార్థికి సీట్లు వచ్చేలా జిల్లా అధికారులు చొరవ తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు ఒకవేళ కే.జీ.బీ.వీ లలో సీట్లు పెంచకపోతే జిల్లా వ్యాప్తంగా విద్యార్థులను విద్యార్థి తల్లిదండ్రులను కలుపుకొని కలెక్టరేట్ కార్యాలయం కూడా ముట్టడిస్తామని వారు హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నగర అధ్యక్ష కార్యదర్శులు జి.వెంకటేష్ జి మునిస్వామి నగర సహాయ కార్యదర్శి ఎస్.విజయ్ కుమార్ నగర నాయకులు ప్రసాద్ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## నవోదయ ఫలితాల్లో విక్టరి ప్రభంజనం.

- 44 నవోదయ సీట్లతో విక్టరీ సునామి.

ఎమ్మిగనూరు టౌన్ జూన్ 22 విభారె న్యూస్.పట్టణానికి చెందిన విక్టరీ నవోదయ కోచింగ్ సెంటర్ నవోదయ ఫలితాల్లో మరోసారి తన సత్తా చాటుకుంది.ఈఏడాది ఎప్రిల్ 29వ తేదిన జరిగిన 6వ తరగతి నవోదయ ప్రవేశ పరీక్ష ఫలితాలలో పట్టణానికి చెందిన విక్టరి నవోదయ శిక్షణా కేంద్రం నుండి 44 మంది ఎంపికయ్యారని శిక్షణా కేంద్రం డైరెక్టర్ చాంద్ బాష తెలిపారు.ఎంపికైన వారికి త్వరలో సర్టిఫికేట్ల పరీశీలన ఉంటుందని తెలిపారు. వరుసగా గత 20 సంవత్సరాలుగా కర్నూలు జిల్లా లోనే గాక అంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో కూడా ఎవరికి సాధ్యం కాని సీట్లను సాధించటం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. విద్యార్థుల కృషి,పట్టుదల, తల్లిదండ్రుల సహకారం మరియు ఉపాధ్యాయుల అంకితభావం వల్లనే ఈ ఫలితాలు సాధ్యమవుతున్నాయని పేర్కొన్నారు.ఈ ఫలితాలు మాలో మరింత బాధ్యతను పెంచుతున్నాయని అన్నారు.

# వలసల జిల్లాలో సీట్లు పెంచి బాలికల చదువును ప్రోత్సహించండి.

ఏఐఎస్ఎఫ్ జిల్లా వ్యాప్తంగా ధర్నాకు పిలుపునిచ్చిన ఏఐఎస్ఎఫ్





ఆదోని, జూన్ 22విభారె న్యూస్ :నిత్యం వలసలతో,కరువుతో కొట్టుమిట్టాడుతున్న కర్నూలు జిల్లాలో ఉన్న కస్తూరిభా పాఠశాలల్లో ఉన్న అడ్మిషన్ల తో పాటు అదనంగా సీట్లు పెంచాలని కోరుతూ ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా ఆందోళన చేపట్టారు. అందులో భాగంగా ఆదోని తహశీల్దార్ కార్యాలయం ముందు ఆందోళన నిర్వహించి తహశీల్దార్ కలిసి వినతిపత్రం అందించడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ డివిజన్ అధ్యక్షులు యు. దస్తగిరి మాట్లాడుతూ జిల్లాల విభజన తర్వాత రాష్ట్రంలోనే అత్యంత కరువు జిల్లా కర్నూలు జిల్లానే అని,జిల్లాలో సామాజికంగా, ఆర్థికంగా,విద్యాపరంగా పూర్తిగా వెనుకబడిన వారు అమ్మాయిలను చదివించడం కోసం గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న మహిళల చదువు మధ్యలోనే ఆపివేసి పెళ్లిళ్లు చేసేస్తున్నారని, బాలికల విద్యకోసం ఏర్పాటు చేసిన కస్తూరిభా పాఠశాలల్లో చదివేందుకు జిల్లాలో ఎక్కువ ఆసక్తి చూపుతున్నారని,వారికి అడ్మిషన్లు ఇవ్వకపోతే బెంగుళూరు,ముంబాయి, గోవా, కేరళ,హైదరాబాద్,గుంటూరు లకు వలసలకు వారి తల్లిదండ్రులతో పాటు మహిళలను తీసుకెళుతున్నారని, అటువంటి వారిని గుర్తించి వారికి కస్తూరిభా పాఠశాలల్లో అడ్మిషన్లు ఇప్పిస్తే చదువుకొని సమాజానికి ఉపయోగపడతారని, బాలికల విద్య మరింత మెరుగుపరచడానికి మంచి అవకాశం ఉందని,ఇతర జిల్లాల మాదిరిగా కాకుండా కర్నూలు జిల్లాను ప్రత్యేకంగా చూసి కేజీబీవీ పాఠశాలల్లో అదనంగా ఒక్కో పాఠశాలకు 20 సీట్లు ఇవ్వాలని, అప్పుడే మరికొందరి మహిళలు చదువుకునే అవకాశం దొరుకుతుందని సీట్లు పెంచితే ఇక్కడి మహిళ విద్యాభివృద్ధికి కృషి చేసిన వారు అవుతారని, జిల్లాలో ఆలూరు, ఆదోని,మంత్రాలయం, పత్తికొండ లాంటి ప్రాంతాల్లో అనేకమంది మహిళలు డ్రాపౌట్స్ ఉన్నారని, వారందరికి కేజీబీవీ లో చదువుకునే అవకాశం కల్పించాలని కోరారు. జిల్లాలో సీట్ల పెంపుదల కోసం ప్రజాప్రతినిధులు కూడా సీట్ల కోసం ఒత్తిడి తెస్తున్నారని వారు తెలిపారు.ఈ వినతిపత్రం అందచేసిన వారిలో ఏఐఎస్ఎఫ్ నాయకులు :శివరాజ్, గోవర్ధన్, రవి, వీరేష్, క్రిష్ణ,తదితరులు పాల్గొన్నారు.

# కేజీబీవీ లో ఏళ్లు తరబడి పనిచేసిన వారిని కొనసాగించమంటే అక్రమ అరెస్టుల









కర్నూలు, జూన్ 22విభారె న్యూస్ :కర్నూల్ నగరంలోని డిఈఓ ఆఫీస్ ముందు 6 లేదా 7 సంవత్సరాల నుండి గెస్ట్ ఫ్యాకల్టీలుగా పనిచేస్తున్న కేజీబీవీ ఉపాధ్యాయులను కొనసాగించాలని కోరుతూ డీఈఓ ఆఫీస్ ముందు బేటాయించారు. వారికి మద్దతుగా సిఐటియు జిల్లా కార్యదర్శి నాగేశ్వరరావు, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నగేష్ డివైఎఫ్ఐ నగర కార్యదర్శి హుస్సేన్ భాష ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి అబ్దుల్లా నగర అధ్యక్షులు అమర్ మాట్లాడుతూ కేజీబీవీలో గత ఏడు సంవత్సరాల నుంచి పని చేస్తున్న వారిని కొనసాగించాలని డిమాండ్ చేశారు. డీఈఓ బయటికి వచ్చి వీరిని తొలగించకుండా హామీ ఇవ్వాలని కోరితే మూడవ పట్టణ పోలీసులు నాయకులను అక్రమంగా అరెస్టు చేశారు. తక్షణమే కౌన్సిలింగును ఆపేసి కేజీబీవీ గెస్ట్ ఫ్యాకల్టీనీ కొనసాగించాలి లేని పక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో కేజీబీవీ గెస్ట్ ఫ్యాకల్టీలు పాల్గొన్నారు.

# గంజహళ్లి లో మైనర్ బాలిక అత్యాచారయత్నానికి కారణమైన వారిని కూడా వెంటనే అరెస్టు చేయాలి

.బాధ చెప్పుకోవడానికి కలెక్టరేట్ కు వస్తున్న బాధితులను అడ్డుకొని అమ్మాయి తల్లి ఆత్మహత్యని కారణమైన ఎస్పై ను సస్పెండ్ చేయాలి

కలెక్టరేట్ ముందు ధర్నాలో ప్రజాసంఘాల డిమాండ్



కర్నూలు, జూన్ 22విభారె న్యూస్ : దేశంలో ఎక్కడో ఒక మూలన జరిగే సెక్స్ మాఫియా కర్నూలు జిల్లాలో చెలరేగడం దుర్మార్గమని, దాన్ని నిర్మూలించడానికి ప్రయత్నించాల్సిన పోలీసులు, నిందితుల పక్షాన నిలవడం మరీ దారుణమని కెవిపియస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం డి ఆనంద్ బాబు విమర్శించారు.గోనెగండ్ల మండలం గంజహళ్లి గ్రామంలో గత నాలుగు రోజుల క్రితం మైనర్ బాలిక అత్యాచారానికి సహకరించిన సెక్స్ మాఫియాను అరెస్టు చేయాలని కోరుతూ గురువారం కర్నూలు కలెక్టరేట్ కార్యాలయం ముందు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు.డివైఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి వై నగేష్ అధ్యక్షతన జరిగిన ధర్నా కార్యక్రమాన్ని ఉద్దేశించి ఐద్వా జిల్లా అధ్యక్షులు కే అరుణ, కెవిపియస్, వ్య కా సం జిల్లా ప్రధాన కార్యదర్శులు యం డి ఆనంద్ బాబు, కెవి నారాయణ, అత్యాచార బాధితురాలి మేనత్త వెంకటేశ్వరమ్మ మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కామం కళ్ళకెక్కిన వెధవల అత్యాచారాలు ఇప్పటిదాకా చాలానే చూసారని, కానీ జిల్లాలో మొట్టమొదటిసారిగా గోనెగండ్ల మండలం, గంజహళ్లి గ్రామంలో మహిళతో కలిసి ఒక ముఠా చాలా ప్లాన్ గా మైనర్ బాలికను అత్యాచారం చేసి ఆ తర్వాత అపహరించాలనే ప్రయత్నం జరిగిందన్నారు. అమ్మాయి గట్టిగా కేకలు వేయడంతో ముఠా గుట్టు రట్టయిందన్నారు. విషయాన్ని పోలీసులకు వివరించినా అత్యాచార యత్నానికి సహకరించిన వాళ్లపై కేసు నమోదు చేయకపోగా, మాగోడు కలెక్టర్ తో మొరపెట్టుకుంటాం అని వస్తున్న బాధితులను పోలీసులు నిర్లక్ష్యంగా అడ్డుకున్నారన్నారు. దానితో మనస్థాపం చెందిన అత్యాచారానికి గురైన మైనర్ బాలిక, తల్లి, తండ్రి ముగ్గురు పెట్రోల్ తాగి, మిాదేసుకొని ఆత్మహత్య ప్రయత్నానికి పాల్పడ్డారన్నారు. ఇంతటి దారుణం జరిగినా జిల్లా యంత్రాంగం స్పందించకపోవడం సిగ్గుచేటన్నారు. ఎస్సైను సస్పెండ్ చేయడంతో పాటు, అత్యాచారానికి సహకరించిన వారందరినీ వెంటనే అరెస్టు చేయించి, బాధిత కుటుంబానికి మెరుగైన వైద్యం అందించి, రక్షణ కల్పించాలని, కుటుంబాన్ని ఆదుకోవాలని వారు డిమాండ్ చేశారు.ధర్నా కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు విజయ్, ఎన్ జి కృష్ణ, విజయ, గురుస్వామి, లక్ష్మి నారాయణ, పద్మ, శిరీష, జయమ్మ, చిట్టి, శేషాద్రి, ఉసేన్ భాష, దేవేంద్ర, అమ్మాయి తండ్రి ఉప్పర అర్జున్, గ్రామ ప్రజలు ధరగయ్య, ఖాజావలి, గోవిందు, లాలప్ప, వెంకటేష్, జయన్న, చిన్న మాబుసా, రామలక్ష్మి తో పాటు మరో వందమంది గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# డీ సెట్లో 33వ ర్యాంకు గ్రామానికి మండలానికి గుర్తింపు తెచ్చింది

--- సిపిఐ గోస్పాడు మండల నాయకులు



నంద్యాల మా ప్రతినిధి జూన్ 22 విభారె న్యూస్ :-గోస్పాడు మండలం ఒంటి వెలుగల గ్రామం నివాసులైన సయ్యద్ బాషా, రెహనాబీల కుమార్తె సయ్యద్ అక్బర్ బీ డీ సెట్లో రాష్ట్రస్థాయిలో 33వ ర్యాంకు సాధించి గోస్పాడు మండలానికి మరియు వారి గ్రామానికి గుర్తింపు తెచ్చిందని సిపిఐ మండల నాయకులు డి. గోకారి. ఎస్.జిలాని భాష. గిరిజన నాయకులు నాసరి నర్సింహులు. అన్నారు . వారు విద్యార్థినిని అభినందించారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇలాంటి మరెన్నో విజయాలు సాధించాలని మండలం మరియు గ్రామానికి రాష్ట్రస్థాయిలో గుర్తింపు వచ్చేలా మరిన్ని విజయాలు సాధించాలని వారు విద్యార్థినిని కోరారు. ప్రజలు గవర్నమెంట్ పాఠశాలలను చిన్నచూపు చూస్తున్న తరుణంలో సయ్యద్ అక్బర్ బి 33వ ర్యాంకు సాధించి ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలకు వన్నెతెచ్చిందని సిపిఐ మండల నాయకులు అన్నారు.

## రోడ్డు కోసం కలెక్టర్ కు పోస్ట్ కార్డుల తో ఉత్తరాలు



నంద్యాల మా ప్రతినిధి జూన్ 22 విభారె న్యూస్ :-.పాణ్యం మండలం లో ఏపీ మోడల్ స్కూల్ కు రహదారి ఏర్పాటు చేయాలని ఎన్నోసార్లు అధికారులు చుట్టూ ప్రదక్షణలు చేసిన ఫలితం లేకుండా పోయిందని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేశారు. వేము సంవత్సరాలనుండి అర కిలో మీటర్ల దూరం గులక రాళ్ల మధ్యలో నడచుకుంటూ గ్రామస్తులు మధ్యలో ఉన్నటువంటి రోడ్డు మీద వెళ్లడం జరుగుతుందన్నారు . కేవలం మాకు ఓటు హక్కు లేదని మమ్మల్ని ఏ రాజకీయ నాయకులు పట్టించుకోవడం లేదన్నారు. ప్రతి రోజు రైతులకు మాకు గొడవలు జరుగుతున్నాయి. . మా స్కూల్ కు చుట్టూ కాంపౌండ్ వాల్ లేదు ఆడపిల్లలకి భద్రత లేక రాత్రి సమయంలో భయంతో చదువుకుంటున్నాం.కానీ రోడ్డు, కాంపౌండ్ వాల్,విషయం పట్టించుకోవడం లేదన్నారు. అందుకని మాకు అండగా నిలబడి మనం అందరం కలిసి రోడ్డు వేపించుకోవాలని భారతవిద్యార్థి ఫెడరేషన్ ఆధ్వర్యంలో లో చేరి గురువారం నాడు నంద్యాల జిల్లా కలెక్టర్ గారికి ఉత్తరం ల ద్వారా తెలపడం జరిగిందని తెలిపారు .కలెక్టర్ సార్ మా మీద దయవుంచి మాకు రోడ్డు వేయాలని కోరారు. ఈ కార్యక్రమం లో ఎస్ ఎఫ్ ఐ . జిల్లా సహాయక కార్యదర్శి బత్తిని ప్రతాప్, సిధార్థ, విద్యార్థులు పాల్గొన్నారు.

## నేను స్కంద పంచమి సందర్భంగా శ్రీ సుబ్రమణ్య స్వామికి విశేష పూజలు.

కర్నూలు జూన్ 22 విభారె న్యూస్.నేడు స్కంద పంచమి సందర్భంగా శ్రీ సూర్యనారాయణ దేవాలయంలో శ్రీ సుబ్రహ్మణ్య స్వామి వారి ని పూజిస్తే,శ్రీ స్వామి వారు మీ యొక్క సంతాన సమస్యలు,వివాహ సమస్యలు, సర్వ దుఃఖములు తొలగించి, సర్వ సుఖములు కలుగ చేస్తారు, స్వామివారి కృపకు పాత్రులౌతారు.అభిషేకం-200కావడి సేవ-250సుబ్రహ్మణ్య హోమం-3,500సంప్రదించవలసిన నెంబర్: 8896123777.ఫోన్ పే గూగుల్ పే: 8896123777.



EDITED, PRINTED,PUBLISHED AND OWNED BY **AVULA VIJAYA BHASKARA REDDY** PRINTED AT **SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2,OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL- 518 001. ANDHRA PRADESH. PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY,7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190**